4-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 304 పేజీలు : 8+16 వెల : 6.50

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

PUBLISHED FROM KHAMMAM,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

ఖమ్మం

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha





తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లకు 'అధికార మార్పిడి' జరిగింది. కాంగ్రెస్ సింహాసనం అధిష్ఠించింది. మొత్తం 119 అసెంబ్లీ సెగ్మెంట్లలో 64 కాంగ్రెస్ వశం కాగా, కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితమై ప్రతిపక్షంలోకి వెళ్లింది. తప్పక అధికారంలోకి వస్తామనుకొన్న బిజెపికి 8 సీట్లు మాత్రమే రావడం గమనించవలసిన అంశం. బిజెపితో పొత్తుపెట్టుకొని పోటీచేసిన పవన్ కల్యాణ్ జనసేన పార్టీ ఎనిమిది సీట్లలో పోటీ చేసి అన్నింటిలో డిపాజిట్లు కోల్పోవడం ఒక విశేషమైతే, ఒక్క సీటుకే పోటీ చేసి సిపిఐ విజయం సాధించడం మరో విశేషం. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే ఆ పార్టీకి విజయాన్ని ఇచ్చాయని భావిస్తున్నారు.

# చెయ్యెత్తి జైకొట్టిన తెలంగాణ

**64 సీట్లతో అధికారం 'హస్త'గతం**

బిఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితం

బిజెపి 8, ఎంఐఎం 7, సిపిఐ 1

## అసెంబ్లీలోకి అడుగుపెట్టనున్న ఐదు పార్టీలు

## పిసిసి చీఫ్ రేవంత్ కొడంగల్‌లో భారీ ఆధిక్యంతో విజయం

### భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డి సోదరులు, సీతక్క, మరికొందరు సీనియర్ నేతలు గెలుపు

## ఉత్తర, దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో గెలిచినా, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో బిఆర్ఎస్ ఆధిక్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పతాకం తొలిసారి రెపరెపలాడింది. ఉద్యమ పార్టీ బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మెరుపు వ్యూహంతో ఇక్కడ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 119 స్థానాల్లో (సర్కార్ ఏర్పాటుకు 60 సీట్లు అవసరం) 64 సీట్లు సాధించి మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 39 స్థానాలను సాధించింది. బిజెపి 8 స్థానాలను సాధించి సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఎంఐఎం ఎప్పటిలానే 7 స్థానాలు సాధించింది. చాలా రోజుల తర్వాత కమ్యూనిస్టు పార్టీ అసెంబ్లీలో అడుగు పెట్టనుంది. ఈసారి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఒక్క స్థానంలో సిపిఐ గెలుపు సాధించింది. మొత్తంగా గతం కంటే ఈసారి కాంగ్రెస్ మెరుపు వేగంతో పనిచేసింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532 మెజారిటీతో గెలిచారు. ఆత్మగౌరవ జెండాను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన కొడంగల్ గడ్డకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, కొన ఊపిరి వరకూ కొడంగలే శ్వాసగా జీవిస్తానని తెలిపారు. దేశానికి కొడంగల్‌ను ఒక మోడల్‌గా నిలబెడతానని పేర్కొన్నారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35వేల 452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54 వేల 332 మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు 31వేల 380 మెజారిటీతో గెలిచారు. సీతక్క 33వేల 700 మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతా మెజారిటీ సాధించడంతో పాటు ప్రముఖలందరనీ గెలుపించుకుంది. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలే... హస్తం పార్టీలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రే... అసమ్మతికి పెట్టింది పేరు అనే పరిస్థితి మారింది. ఏడాది క్రితం జరిగిన మునుగోడు ≫2

## నేడు రాజ్‌భవన్‌లో కొత్త సిఎం ప్రమాణం

### 9న మిగిలిన కేబినెట్ ఏర్పాటు

**ఎల్బీస్టేడియం కార్యక్రమానికి రానున్న సోనియా, రాహుల్**

**హైదరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర నూతన సిఎం ప్రమాణోత్సవం సోమవారం రాజ్‌భవన్‌లో జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు రాజ్‌భవన్‌లో చురుకుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా రాజ్‌భవన్‌లో పోలీసు శాఖ భారీగా భద్రత చేబట్టింది. రాజ్‌భవన్‌లో కేవలం సిఎంమాత్రమే పదవీ స్వీకారం ≫2



డిజిపి అంజనీ కుమార్‌పై

## సస్పెన్షన్ వేటు

అదనపు డిజిలు సంజయ్ కుమార్ జైన్, మహేష్ భగవత్‌లకు నోటీసులు

6లో

ఇంఛార్జి డిజిపిగా రవి గుప్తా



## గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన కెసిఆర్

ఆపద్ధర్మ సిఎంగా కొనసాగాలని సూచన 2లో

### ఇక విపక్షంగా

# వ్యవహరిస్తాం

### కార్యకర్తలు అధైర్యపడొద్దు.. ఎదురుదెబ్బలతో గుణపాఠం

### కృషిచేసినా ఫలితం దక్కలేదు: మీడియాతో కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్3:** ప్రతిపక్ష పార్టీగా ప్రజలు ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా తీర్పును శిరసావహిస్తూ కెసిఆర్ సిఎం పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. 119 స్థానాలకు గాను ప్రజలు 39 స్థానాలు ఇచ్చి, ప్రతిపక్ష పాత్ర పోషించమని ఆదేశించారు. ప్రజలు ఇచ్చిన ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాం' అని తెలిపారు. ప్రభుత్వాన్ని అప్పగించినప్పుడు ఎంత విశ్వాసంగా, విశ్వసనీయతతో సేవలందించామో అదే విధంగా పనిచేస్తాం.

ఎదురు దెబ్బకు ఒక గుణపాఠంగా తీసుకొని... పాఠా లు నేర్చుకుంటాం అని తెలిపారు. ఈ 23 ఏళ్లలో ఎన్నో ఎదురు దెబ్బలు తగి లాయి. ఎన్నో సందర్భాలలో ఎత్తులు,పల్లాలు చూశాం. అనుకున్న లక్ష్యం తెలంగాణ సాధించాం. ప్రజల దయతో రెండు పర్యాయాలు అధికారం చేపట్టాం. చేసిన అభివృద్ధిపట్ల సంతృప్తి ఉంది. ఈ రోజు ఫలితాలు కొంత నిరాశపర్చినా.. బాధలేదు. రాజకీయాల్లో ఇవన్నీ సహజం. నాయకులు,కార్యకర్తల కృషి పోరాట ఫలితంగానే బిఆర్ఎస్‌కు 39 సీట్లు వచ్చాయి. ప్రతిపక్ష పాత్రలో కూడా అలవోకగా ఇమిడిపోతాం. వందశాతం ప్రజల పక్షాన,ప్రజల గొంతుకగా పనిచేస్తాం. మా పార్టీ శ్రేణులతో పాటు అడుగడుగునా అండగా నిలబడిన, సహకరించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత చాలాఅవసరం. గెలుపు అయినా, ఓటమి అయినా ఒకేరకంగా తీసుకోవాలని కెసిఆర్‌కుమాకు నేర్పించారు.గతంలో కంటే రెట్టింపు కష్టపడతాం. కార్యకర్తలు ఎవరూ నిరాశచెందొద్దు. కాంగ్రెస్ పార్టీకిప్రజలు అవకాశమిచ్చారు. వారికికూడాఅభినందనలు. ప్రజల ఆకాంక్షలను గుణంగా ప్రభుత్వాన్ని నడపాలని కోరుకుంటున్నా.. ప్రతిపక్ష పార్టీగా మేం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు' అని కెటిఆర్ తెలిపారు.

### 'ప్రగతి' కాదు ఇక

# ప్రజాభవన్

### సచివాలయంలో సామాన్యులకు ప్రవేశం

### తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరిస్తాం

### శ్రీకాంతాచారికి నిజమైన నివాళి

### రాహుల్‌గాంధీ జోడోయాత్ర తెలంగాణలో స్ఫూర్తి నింపింది: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో పిసిసి చీఫ్ రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్ 3,ప్రభాతవార్త:** ప్రగతిభవన్ కాదు, ఇక నుంచి దాని పేరు అంబేద్కర్ ప్రజాభవన్‌గా పేరు మారనుందని ప్రజాభవన్‌లోకి ప్రజలను అనుమతించి వారి కష్ట సుఖాలను చెప్పుకునే అవకాశం కల్పిస్తాం అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు.కాంగ్రెస్ గెలుపుకు తీర్పునిచ్చిన తెలంగాణ ప్రజలకు ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్‌రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో డిసెంబర్ 3న శ్రీకాంతచారి బలిదానం చేశారని తెలంగాణలో ప్రజాస్వామిక పాలన పునరుద్ధరణ చేసి అమరుడైన శ్రీకాంతచారికి ఘననివాళి ఇస్తామని రేవంత్ అన్నారు.ప్రజల ఆకాంక్షలు ఆలోచనలు అమలు చేయాలనే బాధ్యతను ఈ తీర్పు ఎప్పుడు మాకు గుర్తు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞత తెలిపేందుకు మమ్మల్ని ప్రజలు గెలిపించారని ప్రజాస్వామిక పద్ధతిలో పాలించి ప్రజల ఆశయాలను నిలబెడుతామని రేవంత్‌అన్నారు.ప్రజాస్వామిక విలువలు పెంపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. సచివాలయ గేట్లు సామాన్యుడి కోసం తెరుచుకుంటాయి. అంబేద్కర్ ప్రజాభవన్‌లో సామాన్యులకు కూడ ప్రవేశం వుంటుంది. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర దేశంలో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 150రోజులు పాదయాత్ర చేశారని తెలంగాణలో 21రోజులు పాదయాత్ర చేసి స్ఫూర్తిని నింపి తెలంగాణ యువతలో ప్రజలలో విశ్వాసం నింపారు. తెలంగాణతో రాజకీయ అనుబంధంకాదని కుటుంబ అనుబంధం అన్న రాహుల్‌ను తెలంగాణ ప్రజలు పూర్తిగా విశ్వసించి ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారని ఆయన గుర్తుచేసుకున్నారు.సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్, వి.హన్మంతరావు, జానారెడ్డిలకు ≫2

## కాంగ్రెస్ కోల్పోయిన మరో రాష్ట్రం

| | మధ్యప్రదేశ్ | | రాజస్థాన్ | | ఛత్తీస్‌గఢ్ | |
|---|---|---|---|---|---|---|
| | 2023 | 2018 | 2023 | 2018 | 2023 | 2018 |
| కాంగ్రెస్ | 66 | 114 | 70 | 100 | 35 | 68 |
| బిజెపి | 163 | 109 | 115 | 73 | 54 | 15 |
| బిఎస్‌పి | 00 | 2 | 2 | 06 | 1 | 02 |
| ఇతరులు | 1 | 5 | 12 | 20 | 00 | 05 |

# 3 రాష్ట్రాల్లో బిజెపి హవా



ఆదివారం భోపాల్‌లో సిఎం శివరాజ్ సింగ్‌కు మిఠాయి తినిపిస్తున్న కేంద్రమంత్రి సింధియా

### ఎంపిలో పట్టునిలుపుకున్న బిజెపి

### రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ కాషాయ పూరితం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మిజోరామ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఓట్లలెక్కింపులో కాషాయ పార్టీ తన పట్టును పెంచుకుంది. కాంగ్రెస్ పట్టులో ఉన్న రాజస్థాన్‌ను తిరిగి గెలుచుకోగలిగింది. అదేవిధంగా మధ్యభారత్‌లోని మధ్యప్రదేశ్‌లో ఐదో సారి ముఖ్యమంత్రిగా శివరాజ్‌సింగ్ చౌహాన్ పగ్గాలు చేపట్టనున్నారు. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో ఒక్క తెలంగాణ ≫2




ఆదివారం రాజ్‌భవన్ వద్ద మీడియాతో డికె, రేవంత్, ఠాక్రే తదితరులు

# నేడు రాజ్‌భవన్‌లో కొత్త సిఎం ప్రమాణం

≫ చేయనుండ డంతో అందుకు తగినట్లుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన దరిమిలా కొత్తగా కొలువు తీర నున్న కాంగ్రెస్ నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారోత్సవం కోసం నగరంలోని లాల్‌బహదూర్ స్టేడియం వేదిక కానుంది. ఈ నెల 9న మంత్రుల ప్రమాణా స్వీకారో త్సవం జరగనున్నందున ఇందుకోసం భద్రతా ఏర్పాట్లను చేబట్టేందుకు సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమిస్తూ డిజిపి అంజనీ కుమార్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్‌లు కూడా వున్నారు. కాగా ఎల్‌బి స్టేడియంలో కొత్త సర్కారు ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే సహా దేశ వ్యాప్తంగా పా ర్టీకి చెందిన ప్రముఖులు హాజరు కానుండడంతో భద్రత విషయంలో ఎక్కడా ఎలాంటి తేడా రాకుండా చూసేందుకు ఉన్నతస్థాయి కమిటీ అప్పుడే రంగంలో దిగింది. ఎ ల్‌బి స్టేడియంలో గతంలో జరిగిన ముఖ్యమైన వేడుకలకు చేబట్టిన భద్రతకు సంబం ధించిన నివేదికలను ఈ కమిటీ పరిశీలించసాగింది. స్టేడియంలో 25 వేల మంది వ రకు కూర్చునే సదుపాయం వుంది. ఇదే సమ యంలో వివిఐపిలు, విఐపిల కోసం స్టేడియం గ్రౌండ్స్‌లో ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏర్పాట్లు స వ్యంగా సాగేందుకు డిజిపి అంజనీ కుమార్ ఆదివారం మధ్యాహ్నం సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా, శాంతి భద్రతల అదనపు పోలీసు క మిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబులతో పాటు క మిటీలోని ఇతర సభ్యులతో అత్యవసర ంగా తన ఛాంబర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌బి స్టేడియంలో కొత్త సర్కారు కొలువు తీరేందుకు చేబట్టాల్సిన ఏ ర్పాట్లు, భద్రతా ఏర్పాట్ల గురించి చర్చించి కీలక సూచనలు చేశారు. కాగా అంతకు ముందు ఆదివారం మధ్యాహ్నం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యత లభిస్తున్న సమయంలో డి జిపి అంజనీ కుమార్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి మర్యాద పూర్వకంగా వెళ్లి కలిసి పుష్పగుచ్ఛం అందించారు. డి జిపి వెంట శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్ కూడా వున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రతను పె ంచేందుకు తీసుకునే చర్యల గురించి డిజిపి వివరించారు. కాగా ఓవైపు ఎల్‌బి స్టేడియంలో కొత్త సర్కారు ఏర్పాటు కోసం భద్రతను డిజిపి హోదాలో అంజనీ కుమార్ పర్యవేక్షిస్తున్న సమయంలోనే ఎన్నికల సం ఘం ఆయనను ఉన్నపళంగా సస్పెండ్ చేసింది. దీంతో ఎల్‌బి స్టేడియంలో భద్రతా ఏర్పాట్ల కమి టీ నుంచి ఆయన వైదొల గారు. ఆయన స్థానంలో మరో ఉన్నతాధి కారి నియమితులయ్యారు. కాగా ఎల్‌బి స్టేడియంలో కొత్త సర్కారు కొలువుతీరే సమయంపై ఉత్కంఠ నెలకొంది. ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం ఈ నెల ఈ కార్యక్రమం జరగాల్సి వుండగా చివరి నిమిషంలో వాయిదా పడినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఈ కార్యక్రమం పరేడ్ గ్రౌండ్స్‌కు మారినట్లుగా కూడా తెలిసింది. దీనిపై సోమవారం స్పష్టత వచ్చే వీలుంది.

**కొత్త ఎంఎల్‌ఎలకు 2 ప్లస్ 2 గన్‌మెన్ల ఏర్పాటు**

ఇదిలావుండగా అసెంబ్లీఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు భద్రతకోసం 2ప్లస్2 గన్‌మెన్లను కేటాయించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ మేరకు డిజిపి అంజనీ కుమార్ ఆదివారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. కొత్తఎంఎల్‌ఎలకు గన్‌మెన్లను కేటాయించిన పోలీసుశాఖ ఎంఎల్‌ఎలుగా వుంటూ ఓడిపోయిన వారికి గతంలో కేటాయించిన గన్‌మెన్లను ఉపసంహరించింది. ఉగ్రవాదుల నుంచి ముప్పు వున్న కొందరికి భద్రతపై సమీక్షించిన తరువాత ఎంత మంది గన్‌మెన్లను కేటాయించాలనే దానిపై నిర్ణయించే వీలుంది.

## వారం - వర్జ్యం

తేది : 04-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.9.59, మఖ రా.12.35
వ.రా.11.05-12.53,
దు.మ.12.19-1.04, 2) మ.2.33-3.16
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** క్రమశిక్షణ లేని అత్యంత సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి. రహస్య ఋణం చేస్తారు.

**వృషభం :** మనో నిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు.

**మిథునం :** మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం :** ఆధ్యాత్మికంగాను, వ్యాపార పరంగాను మనసుకు తోచినట్లు చేస్తారు. ధనలాభం,

**సింహం :** ప్రతి విషయానికీ ఆందోళన పడడం, భయపడడం మానుకుంటారు. వస్తులాభం,

**కన్య :** అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు ముడి పడతాయి. దైవదర్శనం.

**తుల :** విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** సంతాన పురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాలనిస్తుంది. వాహన యోగం.

**ధనుస్సు :** ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభాలు గడించడానికి మంచి అవకాశం వస్తుంది. ధనలాభం.

**మకరం :** రాజకీయ రంగంలో మీ ద్వారా సహాయం పొందిన వారు, కీలక సమయంలో తప్పుకుంటారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**మీనం :** జీవితంలో నెరవేరవనుకున్న కొన్ని ముఖ్యకార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్




ఆదివారం హైదరాబాద్‌లోని ఓ కౌంటింగ్ కేంద్రం వద్ద దృశ్యం

# చెయ్యెత్తి జైకొట్టిన తెలంగాణ

≫ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు. కానీ ఇప్పుడు డిపాజిట్ల గల్లంతు కాదు ఏకంగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ 'హస్త' గతమైంది. తెలంగాణలో ప్రజల నాడిని తెలుసుకోవడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాల భూమి వంటి కీలక హామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలో విజయవంతమైన ఫార్ములానే తెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలను మెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500... రూ.500కే వంట గ్యాస్... ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు... కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతు బంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈ వర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది.దీనికి తోడు ఏకకాలంలో రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలక హామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు వంటివి యువత నుంచి సాధారణ ప్రజల వరకూ పలువురిని ఆకట్టుకొన్నాయి. తెలంగాణ ఉద్యమానికి మూలం నీళ్లు, నిధులు, నియామకాలు, ఎంతో ప్రాముఖ్యం ఉన్న నియామకాల అంశంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం భారీ విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తాయి. టిఎస్‌పిఎస్సీ పరీక్షల్లో డజనుకు పైగా లీకులు చోటు చేసుకోవడంతో దాదాపు 30లక్షల మందికి పైగా అభ్యర్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థంగా భుజానికెత్తుకొంది. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రెండు లక్షల పోస్టులు భర్తీ చేస్తామని... గ్రూప్ 1,2,3,4 నియామక ప్రక్రియల వివరాలను తేదీలతో సహా ప్రకటించింది. ఈ అంశంపై యువతను బాగా ప్రభావితం చేసింది. కాంగ్రెసన విజయానికి అత్యంత బలంగా పనిచేసిన కారణాల్లో ఇది ప్రధానంగా నిలిచింది. అభ్యర్థుల ఎంపికలోనే సగం విజయం దాగి ఉంటుంది. ఈ విషయాన్ని బిఆర్‌ఎస్ మరిస్తే... కాంగ్రెస్ మాత్రం తూ.చ. తప్పకుండా పాటించింది. తెలంగాణలో పలువురు బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. కానీ, వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తే అంతర్గత కుమ్ములాటలకు బీజం పడుతుందని ఆ పార్టీ అధినాయకత్వం భావించింది. ఈ వ్యతిరేకతను కెసిఆర్ చరిష్మా అధిగమిస్తుందనుకొంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే దాదాపు 115 మంది సిట్టింగ్‌లకు టికెట్లను ఖరారు చేశారు. మరోవైపు కాంగ్రెసన మాత్రం అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకొంది. అన్ని రకాల సర్వేలు పరిగణలోకి తీసుకొని... పలు దశల్లో అభ్యర్థుల పేర్లను వడగొట్టి ఢిల్లీలో తుది జాబితాను ఖరారు చేయడం ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చింది. సొంత గూటికి వచ్చిన వారిని, బిజెపి,బిఆర్‌ఎస్‌ల్లోని అసంతృప్తులైన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు వంటి గెలుపు గుర్రాలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి టిక్కెట్లు ఇచ్చింది. పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ ఇమేజ్‌తో బిఆర్‌ఎస్‌కు పదేళ్ల పాటు ప్రజలు పట్టం కట్టారు. దీంతో సహజంగానే ప్రజలు మార్పు కోరుకున్నారు. ప్రజానాడిని గమనించిన కాంగ్రెస్ అధినాయకత్వం పార్టీలోని అంతర్గత విభేదాలను సద్దుమణిగేలా చేసింది. రేవంత్‌రెడ్డి సహా ఎవరూ తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పి వివాదాలకు కారణం కాలేదు. పద్ధతి ప్రకారమే నాయకుడి ఎంపిక ఉంటుందని సీనియర్లతో కూడా చెప్పించగలిగారు. ఈ పరిణామం పార్టీ ఐకమత్యాన్ని బలంగా తెలియజేసింది. ఈ క్రమంలోనే బిఆర్‌ఎస్‌కు బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించారనే చెప్పాలి. ఇది తాడే పేడో తేల్చుకోవాల్సిన సమయమని.. సర్వశక్తులు ఒడ్డి పోరాడాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాయత్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అడిగి... ఒప్పించగలిగారు. మొత్తంగా ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్,బిఆర్‌ఎస్,బిజెపి,ఎంఐఎం, సిపిఐ (ఐదు)పార్టీలు అడుగు పెట్టనున్నాయి.

# గవర్నర్‌ను కలిసి జాబితా సమర్పించిన నేతలు

### ప్రభుత్వాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని రాహుల్ ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్3:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ప్రభుత్వంను వెంటనే ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ బృందం గవర్నర్‌ను కలిసి గెలిచిన ఎమ్మెల్యేల జాబితాను అందించింది. సోమవారం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సాదాసీదాగా రాజ్‌భవన్‌లో నిర్వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలు జారీచేశారు. డిసెంబర్ 9న భారీబహిరంగసభతో పాటు మిగితా మంత్రిమండలి ప్రమాణా స్వీకారం పరేడ్‌గ్రౌండ్‌లో లేదా ఎల్‌బిస్టేడియంలో చేపట్టాలని నిర్ణయించారు. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌కు ఎమ్మెల్యేలను రావాలని కాంగ్రెస్ అదిష్ఠానం కోరింది. తెలంగాణలో 119 నియోజకవర్గాల స్థానాలు వుండగా అందులో సిపిఐతో కలుపుకుని 65 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాదించింది. ప్రభుత్వం ఏర్పాటుకు 60 స్థానాలు అవసరం అవుతాయి. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఎల్లా హోటల్ నుంచి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే,టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, కర్నాటక ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్, ఉత్తమ్‌కుమార్‌లతో కూడిన బృందం గవర్నర్‌ను కలిసింది.ప్రభుత్వం ఏర్పాటుకు సిద్దంగా వున్నామని గవర్నర్ తమిళిసైకి లేఖను అందిచారు. అనంతరం రాజ్‌భవన్ వద్ద కర్నాటక ఉపముఖ్యమంత్రి ఎన్నికల పరిశీలకుడు డికెశివకుమార్ మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 9.30కు కాంగ్రెస్, మిత్రపక్షాల ఎమ్మెల్యేల సమావేశం వుంటుందని తెలిపారు. సిఎల్‌పి నాయకుడి ఎంపిక జరుగుతుందని తెలిపారు. కాగా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రిగా భటి విక్రమార్క ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ వర్గాలలో ప్రచారం జరుగుతోంది. ఒకవేళ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంను అదిష్ఠానం అంగీకరించని పక్షంలో గిరిజన మహిళ సీతక్కను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే అవకాశం కూడా వుందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చతీవ్రంగా జరుగుతోంది. టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి మినహా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి ఆశించే సీనియర్ నాయకులు వారి వారి నియోజకవర్గాలకు మాత్రమే పరిమితమైనారు. రేవంత్‌రెడ్డి సుమారు 70 నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. అంతా తానై ఎన్నికల ప్రచార ప్రస్థానం ఆయననడిపించారు. ఆయన చమటోడ్చడం కళ్ళారా చూసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్,ప్రియాంక చూడటంతో ఆయనను సిఎంగా ఎంపిక చేస్తారని అంతా భావిస్తున్నారు. ఇది ఇలా వుంటే కాంగ్రెస్ కురువృద్ధుడు జానారెడ్డి, ఉత్తరతెలంగాణ నేతవిద్యావంతుడు డి.శ్రీధర్‌బాబు పేరుకూడా పరిశీలనలో ఉందని ప్రచారం జరుగుతోంది. అఃల భారత కాంగ్రెస్ నాయకత్వం ఇంకా ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయించలేదని మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లు సిఎం ఎవరనేది ఇంకా ఫైనల్ కాలేదు అని ఆయన అన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు సమావేశం జరుగుతుంది. ఎమ్మెల్యే అభిప్రాయం తెలుసుకున్న తరువాత సిఎం అభ్యర్థిని అదిష్ఠానం ప్రకటిస్తుంది.

# 3 రాష్ట్రాల్లో బిజెపి హవా

≫ మినహా మిగిలిన మూడు రాష్ట్రాల్లోను భారతీయ జనతాపార్టీ అభ్యర్థులేగెలుపొందారు. ఛత్తీస్ఘర్, రాజస్థాన్‌లలో పార్టీఓటమికి అంతర్గత కలహాలేనని స్పష్టంగా తెలుస్తోంది.రాజస్థాన్‌లోముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌కు సొంతపార్టీలోనే నిరసన సెగలు పెరిగాయి. డిప్యూటిగాపనిచేసిన సచిన్‌పైలట్‌తో ఉన్న విభేదాలు ముదిరి పాకానపడటంతో అవికాస్తా ఎన్నికలపై ప్రభావంచూపించాయి. అదేవిధంగా ఛత్తీస్ఘర్‌లో సిఎం భూపేష్ భాగెల్ తనదైనశైలిలోనెట్టుకొచ్చారు. అక్కడ కూడా తన డిప్యూటి సిఎం సింగ్‌దేవ్‌తో ఉన్న అంతర్గత విభేదాలు ఈ ఎన్నికల్లో బయటపడినట్లు తెలుస్తోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లోను వచ్చిన ఎన్నికల ఫలితాలనుచూస్తే తెలంగాణలో కాంగ్రెస్ తన జోరును చూపిస్తే బిజెపి మాత్రం తన పట్టుకోసం విఫలయత్నంచేసింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 163 స్థానాలు బిజెపికి రాగా కాంగ్రెస్ పార్టీకి 66 వచ్చాయి. బిఎస్‌పికి అసలు లేనేలేవు. ఇతరులు ఒకస్థానంలో నిలిచారు. అలాగే రాజస్థాన్‌లో మొత్తం 199 స్థానాలకుగాను బిజెపికి 115 స్థానాలు లభించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీకి 70స్థానాలు రాగా బిఎస్‌పికి రెండుస్థానాలు వచానచయి. ఇతరులు 12స్థానాల్లో గెలిచారు. ఇక ఛత్తీస్ఘర్‌లో మొత్తం 90స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి 54స్థానాలు దక్కాయి. కాంగ్రెస్‌పార్టీకి 35స్థానాలురాగా బిఎస్‌పి అభ్యర్థికూడా ఒకరు గెలిచారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకత కంటే ఎక్కువగా అంతర్గత కుమ్ములాటలే పార్టీకి చేటుతెచ్చాయి. మూడు రాష్ట్రాల్లోను స్టార్ క్యాంపెనర్‌గా ఒక్క ప్రధానిమోడీ మినహా మరెవ్వరూ లేరు. మూడురాష్ట్రాల్లోకూడా ప్రధాని సుడిగాలిపర్యటనలు నిర్వహించి కమలదళం విజయానికి బాటలు వేసారు. రాష్ట్రాల వారీగా చూస్తే అభనయర్థులు ఇలా ఉన్నారు.

### తెలంగాణలో ఏ పార్టీకి

# ఎన్ని సీట్లు? ఎన్ని ఓట్లు?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్3:** తెలంగాణలో పూర్తి స్థాయి ఫలితాలు అధికారికంగా వెలువడ్డాయి. మొత్తం 119 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 సీట్లలో గెలిచి అధికారం కైవసం చేసుకోగా.. బిఆర్‌ఎసన 39, బిజెపి 8, ఎంఐఎం 7, సిపిఐ ఒక చోట విజయం సాధించాయి. కాంగ్రెస్‌కు 92,35,792 ఓట్లు(39.40శాతం) రాగా, బిఆర్‌ఎస్‌కు 87,53,924 ఓట్లు(37.35శాతం),బిజెపి 32,57,511 ఓట్లు (13.90శాతం), ఎంఐఎం 5,19,379 ఓట్లు(2.22 శాతం),నోటాకు 1,71,940(0.73శాతం) ఓట్లు వచ్చాయని కేంద్ర ఎన్నికల సంఘం తన అధికారిక వెబ్‌సైట్‌లో గణాంకాలను వెల్లడించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-0.62శాతం, బిఎస్‌పీ-1.37శాతం, సిపిపి-0.34శాతం, సిపిఎం-0.22 శాతం, సిపిఐఎంఎల్ పోటీ చేసినప్పటికీ ఏమాత్రం ఓట్లు సాధించలేదు. నోటాకు 0.73శాతం ఓట్లు వచ్చాయి. ఇతరులు 3.84శాతం ఓట్లు సాధించారు.

**గవర్నర్‌ను కలువనున్న సీఈవో వికాస్‌రాజ్**

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ సోమవారం ఉదయం గవర్నర్ తమిళిసైను కలవనున్నారు. అసెంబ్లీ ఎన్నికలపై గవర్నర్‌కు నివేదిక అందజేయనున్నారు. కొత్త శాసన సభ ఏర్పాటు చేస్తూ సోమవారం నోటిఫికేషన్ జారీ కానుంది. ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి,ఎంఐఎం,సిపిఐ (ఐదు)పార్టీలు అడుగు పెట్టనున్నాయి.

# ఇక ప్రజాభవన్

≫ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ్‌కుమారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీధర్‌బాబు,మధుయాష్కీ తో పాటు రాష్టానికి చెందిన పలువురు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.బిఆర్‌ఎస్ ప్రతిపక్షపాత్ర సమర్థవంతంగా నెరవేర్చే అవకాశం ఇస్తాం. ప్రభుత్వపరంగా పాలసీలు చేస్తే సలహాలు సూచనలు ఇవ్వడానికి వీలుగా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తాం.
బిఆర్‌ఎస్ కూడా చిల్లరరాజ కీయాలు చేయడం మానుకొని ప్రతిపక్షబా ధ్యతను నిర్వహించాలని కోరుతున్నాం. తెలంగాణలో రాష్ట్రంలో ప్రజలహక్కులను పౌరహక్కులను నిలబెట్టడానికి సంపూర్ణ సహకరిస్తాం. రాహుల్‌గాంధీ ఆదేశాలకు అనుగుణంగా ఆరు గ్యారెంటీలను చట్టబద్ధం చేస్తామని అన్నారు.సహజ మిత్రులు సిపిఐ చాడవెంకటరెడ్డి,అజీజ్‌పాషా సిపిఎం తెలంగాణ జనసమితి కోదండరామ్ సలహాలు సూచనలు పాటిస్తూ వారి ప్రభుత్వంను వారి ఆలోచనకు అనుగుణంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలు పాలకపక్షంలో ఎవరు వుండాలి ఎవరు ప్రతిపక్షంలో వుండాలని నిర్ణయించారు అది మేం శిరసావహిస్తాం. తెలంగాణలో నూతన సాంప్రదాయం నెలకొల్పుతాం విపక్షనేతలు కెసిఆర్, కిషన్‌రెడ్డి, అసదొద్దిన్ సలహాలకు విలువ ఇస్తాం అని ఆయన తెలిపారు.

**ఖార్గే,రాహుల్,రేవంత్ నాయకత్వంలో సమష్టికృషితో విజయం సాధించాం: మాణిక్‌రావుఠాక్రే**

సోనియాగాంధీ మార్గనిర్దేశనంలో ఏఐసిసి ఖర్గే, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సమష్టికృషితో పార్టీ రాష్ట్రనేతలు కార్యకర్తలు పనిచేయడంతో ఈ విజయం సాధించామని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే అన్నారు. ఇది ప్రజల విజయం అని ఆయన చెప్పారు. 2014కు ముందు తెలంగాణలో వుండే ప్రజాస్వామిక విలువలు పునరుద్దరించడానికి కాంగ్రెస్ రాష్ట్రపాలకుడు బాధ్యత తీసుకుంటారని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. తెలంగాణలో ఆదర్శవంతమైన పాలన అందిచబోతున్నామని ఆయన ప్రకటించారు.

# గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన కెసిఆర్

### కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపద్ధర్మ సిఎంగా కొనసాగాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్3:** తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌కు అవసరమైన మేజిక్ ఫిగర్‌ను సాధించడంతో మూడోసారి అధికారంలోకి రావాలన్న బిఆర్‌ఎస్ ఆశలు ఆవిరైపోయాయి. మంత్రులు కూడా బిఆర్‌ఎస్ ఓటమిని అంగీకరించారు. మరోవైపు ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. దీనికి సంబంధించి తన రాజీనామా లేఖను తన ఓస్డీతో లేఖను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపినట్లు సమాచారం. ఆ తర్వాత తన సొంత వాహనంలో ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కెసిఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె సూచించినట్లు సమాచారం.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/12/23

| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 592264 | 1st Prize Rs.100000/- 247150 |
| 2nd Prize Rs.7000/- 61372 | 2nd Prize Rs.7000/- 83730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11013 12534 15194 16991 38488 | 01574 15300 18775 21121 47480 |
| 48032 64810 65059 67230 86585 | 48583 64280 65940 74474 92113 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0218 2838 4345 4369 6709 7512 7703 | 0683 4084 4092 5262 6080 7648 8081 |
| 8039 9160 9237 | 8244 9079 9749 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1008 3487 4363 4822 4973 5186 5402 | 1438 2093 3016 3043 3288 4397 5385 |
| 6046 6519 8806 | 7662 7929 9329 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1266 2936 4696 6008 6988 8928 | 0139 1535 3004 4807 6271 7365 8947 |
| 0302 1697 3320 4733 6019 7036 9155 | 0140 1664 3214 4868 6298 7421 8971 |
| 0484 1866 3432 4781 6067 7395 9361 | 0392 1692 3316 4942 6313 7457 9094 |
| 0576 1918 3536 4905 6101 7481 9546 | 0394 1787 3382 4984 6395 7760 9135 |
| 0620 1959 3564 5049 6108 7719 9547 | 0616 1808 3427 5053 6478 7779 9380 |
| 0640 1992 3582 5110 6146 7773 9656 | 0619 1836 3504 5250 6573 7842 9478 |
| 0687 2081 3606 5115 6355 7782 9769 | 0791 1970 3581 5449 6693 7900 9623 |
| 0690 2170 3833 5480 6451 8037 9842 | 0970 1991 3651 5460 6731 7935 9631 |
| 0854 2274 4065 5646 6550 8091 9858 | 1007 2344 3740 5789 6736 8069 9644 |
| 0859 2317 4079 5676 6626 8156 9900 | 1056 2484 3911 5961 6954 8074 9863 |
| 0880 2551 4213 5716 6631 8212 | 1147 2574 3930 5998 7017 8130 |
| 1000 2563 4321 5759 6657 8234 | 1262 2604 4077 6011 7033 8435 |
| 1040 2623 4324 5868 6721 8331 | 1319 2819 4133 6102 7108 8465 |
| 1095 2695 4355 5903 6908 8373 | 1346 2885 4432 6204 7277 8603 |
| 1243 2890 4489 5938 6964 8852 | 1431 2952 4602 6268 7350 8766 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/12/23

| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 982521 | 1st Prize Rs.100000/- 757208 |
| 2nd Prize Rs.7000/- 90084 | 2nd Prize Rs.7000/- 60534 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18653 29215 44862 68150 68964 | 10218 27364 30733 35315 46541 |
| 73595 80160 85217 92677 98595 | 57461 57844 72232 77076 81515 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0211 0868 1713 2165 3890 3961 6235 | 0242 3037 3160 3360 5159 5858 6487 |
| 6556 6623 7326 | 8199 8363 9411 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0479 0841 1167 2574 3679 6671 7179 | 0810 0835 1991 2640 3171 5104 6920 |
| 8233 8236 9478 | 7958 8228 9096 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0163 1910 3582 4802 6358 7782 9393 | 0001 1406 2869 4620 6188 7460 8684 |
| 0284 1919 3677 4841 6551 7875 9450 | 0022 1428 2904 4705 6225 7598 8719 |
| 1003 1968 3706 4900 6582 7901 9632 | 0043 1613 2968 4711 6266 7765 8755 |
| 1149 1974 3708 5007 6709 7910 9634 | 0060 1736 2988 4745 6323 7802 9329 |
| 1175 2197 3741 5046 6724 7955 9680 | 0118 1828 3042 4867 6324 8018 9420 |
| 1559 2524 3807 5074 6959 8015 9697 | 0388 1972 3183 4919 6350 8066 9610 |
| 1666 2530 3812 5098 6962 8133 9761 | 0693 2015 3196 5127 6391 8143 9735 |
| 1689 2550 3833 5171 7135 8388 9834 | 0726 2060 3241 5139 6449 8221 9771 |
| 1709 2576 3883 5296 7219 8405 9842 | 0765 2129 3297 5149 6535 8247 9781 |
| 1819 2626 4001 5459 7243 8940 9990 | 0800 2136 3557 5267 6553 8344 9844 |
| 1829 2896 4107 5607 7457 8942 | 1067 2609 3842 5439 6837 8382 |
| 1830 2916 4166 5959 7555 8994 | 1101 2615 4022 5539 7034 8465 |
| 1854 3062 4321 5998 7558 9216 | 1172 2618 4325 5892 7118 8617 |
| 1906 3246 4399 6253 7723 9258 | 1266 2744 4407 6152 7290 8644 |
| 1907 3296 4701 6254 7772 9282 | 1303 2780 4411 6173 7380 8654 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/12/23

| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162785 | 1st Prize Rs.50000/- 719892 |
| 2nd Prize Rs.7000/- 57077 | 2nd Prize Rs.7000/- 42197 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21802 23200 40217 41945 50376 | 02462 29722 33275 37121 49615 |
| 58197 58437 58792 62353 95175 | 53003 70516 80797 90591 93085 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1123 2834 3487 4370 5864 7444 8040 | 0807 1820 2764 5167 5229 5761 6402 |
| 8164 9341 9800 | 6969 7441 7716 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0001 0159 0191 1514 3056 5531 6664 | 1849 1986 3877 5088 5097 5403 6608 |
| 7941 9546 9869 | 7667 8698 8905 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1161 3185 5018 6522 7435 8862 | 0287 1776 3203 4497 6352 8490 9354 |
| 0174 1218 3277 5120 6542 7526 8924 | 0373 1874 3294 4533 6363 8645 9431 |
| 0180 1517 3282 5228 6590 7567 8994 | 0494 2035 3344 4668 6466 8820 9483 |
| 0279 1915 3297 5388 6598 7733 9000 | 0499 2161 3456 4855 7333 8890 9533 |
| 0505 1993 3369 5461 6718 7773 9156 | 0746 2221 3658 5193 7347 8937 9653 |
| 0539 2048 3422 5517 6760 7857 9366 | 1180 2406 3669 5289 7567 8969 9744 |
| 0547 2070 3443 5841 6778 8367 9450 | 1322 2427 3809 5392 7603 8973 9755 |
| 0583 2156 3614 5926 6803 8426 9796 | 1333 2458 4046 5409 7757 8976 9897 |
| 0826 2261 4049 5927 6882 8480 9873 | 1398 2521 4069 5498 7772 9019 9906 |
| 1008 2629 4072 5966 6943 8499 9989 | 1406 2531 4073 5508 7803 9037 9938 |
| 1020 2812 4208 6189 7133 8535 | 1425 2546 4183 5539 7924 9100 |
| 1033 2869 4273 6221 7184 8601 | 1474 2684 4243 5645 7932 9115 |
| 1112 2907 4365 6234 7209 8665 | 1486 3095 4356 5978 8174 9155 |
| 1118 3004 4572 6245 7338 8812 | 1488 3119 4445 6109 8415 9239 |
| 1125 3061 4942 6393 7368 8844 | 1613 3145 4462 6168 8445 9243 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 428677 | 1st Prize Rs.50000/- 657935 |
| 2nd Prize Rs.7000/- 38058 | 2nd Prize Rs.7000/- 31354 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01438 32364 55985 66463 76037 | 03954 10470 13244 24842 42902 |
| 76488 77165 80459 91149 95266 | 53677 73905 84709 85194 98936 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0242 0263 1139 1710 2873 4755 4906 | 0888 3878 5288 7204 7647 8012 8075 |
| 6442 6858 8907 | 8571 9135 9911 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2720 3487 3997 5188 6594 7511 7670 | 0929 1931 4133 5634 6113 7573 7698 |
| 7933 8849 9476 | 8747 9001 9085 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1976 3620 5485 6730 7829 9258 | 0039 1464 3075 5160 6372 7710 8890 |
| 0060 2242 3664 5627 6842 7830 9263 | 0048 1491 3232 5175 6456 7716 8914 |
| 0110 2581 3716 5670 6854 8074 9317 | 0069 1528 3272 5180 6460 7752 9073 |
| 0320 2627 4181 5732 6952 8155 9530 | 0073 1718 3630 5223 6838 7775 9196 |
| 0811 2722 4610 5850 6959 8490 9592 | 0138 1822 3672 5426 6880 7846 9553 |
| 0922 2771 4686 5872 7000 8517 9654 | 0266 1830 3675 5452 6883 7905 9568 |
| 0959 2820 4697 6035 7144 8671 9730 | 0432 1893 3741 5466 6987 7997 9606 |
| 1148 2848 4727 6102 7158 8683 9785 | 0479 2058 3910 5604 7045 8047 9625 |
| 1152 2872 4928 6172 7446 8687 9897 | 0512 2115 3937 5964 7131 8185 9836 |
| 1316 2925 4954 6180 7535 8711 9988 | 0586 2299 3992 5971 7133 8233 9962 |
| 1416 3237 5128 6306 7563 8767 | 0605 2730 4385 6153 7356 8293 |
| 1602 3258 5155 6356 7596 8825 | 0819 2749 4545 6207 7385 8335 |
| 1615 3338 5191 6401 7739 9054 | 1155 2919 4552 6219 7437 8407 |
| 1764 3394 5354 6422 7794 9110 | 1176 2967 4855 6253 7674 8533 |
| 1814 3444 5408 6541 7820 9174 | 1245 3026 5067 6344 7706 8634 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/12/23

| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.50000/- 364703 | 1st Prize Rs.50000/- 878449 |
| 2nd Prize Rs.7000/- 55950 | 2nd Prize Rs.7000/- 85709 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02587 30411 67968 71418 71959 | 10586 13811 18029 24632 61820 |
| 76517 77273 90259 92776 94973 | 63565 73278 80583 87326 97915 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1742 1945 3006 4052 6533 6550 7792 | 0622 1381 2957 4091 4107 4125 4966 |
| 8835 8888 9361 | 7113 8180 9235 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0242 1365 2352 3418 4133 6357 6433 | 0018 0371 1207 1526 1544 3158 3529 |
| 6470 8354 9996 | 5704 5707 7980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1741 3610 5459 6729 7960 9302 | 0240 1262 2699 4288 5749 7064 8272 |
| 0205 1892 3622 5480 6868 8021 9488 | 0370 1338 2827 4380 5832 7128 8367 |
| 0394 1906 3632 5517 6984 8054 9553 | 0401 1339 2886 4426 5848 7206 8371 |
| 0401 2126 3732 5521 7087 8335 9581 | 0500 1562 2959 4439 5940 7286 8443 |
| 0493 2147 3785 5570 7134 8506 9624 | 0595 1577 3045 4602 6105 7287 8972 |
| 0707 2149 4537 5576 7151 8536 9682 | 0690 1657 3324 4607 6261 7295 9503 |
| 0842 2359 4652 5590 7462 8570 9924 | 0779 1663 3362 4681 6303 7381 9822 |
| 1064 2475 4663 5806 7513 8654 9952 | 0862 1880 3404 4941 6432 7400 9826 |
| 1079 2535 4682 5934 7661 8844 9973 | 0938 1947 3643 5096 6600 7598 9959 |
| 1219 2545 4716 6199 7669 8865 9990 | 0972 2276 3680 5488 6707 7680 9980 |
| 1287 2605 4788 6299 7701 8894 | 1014 2355 3729 5489 6732 7701 |
| 1458 2936 4867 6363 7730 9063 | 1170 2387 3755 5529 6797 7794 |
| 1523 3101 4964 6424 7762 9085 | 1187 2444 4033 5537 6928 7821 |
| 1575 3212 5010 6572 7766 9233 | 1206 2506 4034 5632 6947 7931 |
| 1694 3216 5215 6618 7934 9237 | 1254 2689 4280 5681 7017 8164 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/12/23

| SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735317 | 1st Prize Rs.50000/- 178246 |
| 2nd Prize Rs.7000/- 68686 | 2nd Prize Rs.7000/- 91243 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13942 24606 35879 46644 57426 | 12243 23566 34336 45413 45882 |
| 68114 79676 81266 92245 93418 | 56480 67652 78677 89885 91904 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1086 1233 1903 2024 3931 6809 7430 | 0500 0586 2981 3572 3842 4023 4937 |
| 8136 9084 9259 | 8039 9612 9652 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0065 0700 2240 5933 5973 6166 7046 | 0309 2019 2650 2697 3765 5679 6179 |
| 7387 8491 9950 | 7308 8001 8812 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 1590 2989 4261 5532 7009 8700 | 0019 2772 4562 5785 6900 7648 9025 |
| 0154 1846 2993 4285 5556 7131 8843 | 0060 2898 4612 5967 6935 7767 9036 |
| 0179 2038 2997 4367 5595 7235 9109 | 0296 2949 4641 5977 6981 7969 9100 |
| 0252 2047 3087 4410 5732 7301 9187 | 0396 3001 4671 6007 7034 7990 9346 |
| 0317 2050 3128 4447 5811 7361 9303 | 0405 3056 4719 6068 7078 8238 9511 |
| 0349 2065 3207 4523 5900 7446 9435 | 0474 3235 4921 6114 7123 8250 9582 |
| 0401 2155 3221 4684 5909 7482 9511 | 0492 3439 5007 6126 7170 8271 9621 |
| 0570 2282 3249 4815 6097 7558 9542 | 0604 3531 5238 6162 7231 8348 9803 |
| 0592 2394 3435 4833 6253 7745 9750 | 0605 3661 5292 6168 7313 8553 9833 |
| 0656 2481 3541 4870 6256 7908 9755 | 0837 4316 5294 6209 7415 8634 9900 |
| 0677 2557 3672 4949 6316 7916 | 1471 4343 5313 6261 7481 8667 |
| 0871 2743 3830 5047 6756 7967 | 1739 4365 5487 6323 7505 8712 |
| 1115 2810 3871 5098 6876 8314 | 1897 4377 5488 6451 7531 8811 |
| 1221 2887 4043 5118 6987 8668 | 2078 4443 5540 6688 7610 8856 |
| 1510 2958 4129 5390 6991 8695 | 2103 4557 5546 6710 7636 8934 |



# గాంధీభవన్ వద్ద అంబరాన్నంటిన సంబురాలు

## టిపిసిసి చీఫ్ ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణుల జోష్

## రేవంత్‌రెడ్డికి స్వీట్లు తినిపించిన డికె శివకుమార్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తున్నది. కాంగ్రెస్‌కు ఓటరుల తీర్పు అనుకూలంగా రావడంతో గాంధీభవన్‌కు భారీగా కార్యకర్తలు చేరుకొని సంబురాల్లో మునిగి తేలుతున్నారు. మొదటి రౌండ్ నుంచి కార్యకర్తలు గాంధీభవన్ వద్ద బాజాభజంత్రిలతో టపాకాయలు పేల్చుతూ హడావిడి చేశారు. రౌండ్‌రౌండ్‌కు 62కి పైగా స్థానాలలో స్పష్టమైన ఆధిక్యత కనబరు స్తుండటంతో గాంధీభవన్‌కు కాంగ్రెస్ నాయకులు కూడా ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. గాంధీభవన్‌లో కార్యకర్తల సందడి అంబరాన్ని అంటడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణుల నుంచి ఉత్సాహం పెల్లుబికింది. భారీ సంఖ్యలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇంటికి భారీగా కార్య కర్తలు అభిమానులు చేరుకున్నారు. రౌండ్ రౌండ్‌కు బాణసంచా పేల్చి అక్కడ సందడి నెలకొల్పినారు.

**రేవంత్‌కు స్వీట్లు**

**తినిపించిన డికె శివకుమార్**

తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో రేవంత్‌రెడ్డికి కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి డికె శివకుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. ఆదివారం ఉదయం ఫలితం వెల్లడిమొదలైన తరువాత రేవంత్‌ను కలిశారు. కెసిఆర్ కెటిఆర్‌లకు ప్రజలు ఇప్పటికే సమాధానం చెప్పారని డికె శివకుమార్ అన్నారు. తమ తదుపరి కార్యాచరణపై పార్టీ అధినాయకత్వం నిర్ణయంతీసుకుంటుందని శివకుమార్ అన్నారు.

# 8 సెగ్మెంట్లలో బిజెపి గెలుపు

## ఓటమి పాలైన ముగ్గురు ఎంపిలు

## జనసేన, బిజెపి పొత్తు చిత్తు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈసారి అనూహ్యంగా పుంజుకుంది. ఫలితాలు సింగిల్ డిజిట్‌కే పరిమితమైనప్పటికీ గతంలో కంటే ఈ సారి ఎక్కువ సీట్లను గెలుచుకోవడంతో పాటు ఓటు బ్యాంకు పెంచుకోగలిగింది. 2014లో ఐదు సీట్లు, 2018లో ఒక్కసీటుకే పరిమితమైన బిజెపి ఈ సారి ఏకంగా ఎనిమిది సీట్లను గెలుచుకుంది. పలు ప్రాంతాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టిపోటీ ఇచ్చింది. కీలకమైన నేతలను ఓడించడంలో బిజెపి అభ్యర్థులు కీలక పాత్ర పోషించారు. కామారెడ్డి అభ్యర్థి వెంకట రమణారెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి సిఎం కెసిఆర్‌తో పాటు, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీలో ఉన్నారు. వీరిద్దరిని ఓడించి గెలుపొందారు. ప్రజలు స్థానికత ఖధారంగానే వెంకటరమణారెడ్డి గెలిపించి, కీలక నేతలకు షాక్ ఇచ్చారు. అయితే రాష్ట్ర నాయకత్వం ఖశించిన స్థాయిలో సీట్లు రాలేఉ. కాకపోతే కొంత మేర మెరుగైన ఫలితాలను సాధించారని చెప్పొచ్చు. బిజెపిలో కీలక నేతలు ఓటమి పాలయ్యారు. బిజెపి ఎంపిలుగా ఉన్న ముగ్గురు నేతలు ఓటమి చెందారు. కోరుట్ల, కీరంగనర్, బోథ్‌లలో పోటీ చేసిన ఎంపిలు ఓటమని పాలు అయ్యారు. నిజామాబాద్ ఎంపిగా దర్మపురి అరవింద్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్, ఖదిలాబాద్ ఎంపి సోయంబాపురావు ఎమ్మెల్యేలుగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. వీరితో పాటు పార్టీలో కీలకంగా మరో ఇద్దరు నేతలు ఓడిపోవడం పార్టీ జీర్ణియించుకోలేక పోతుంది. పార్టీ ఎంతో నమ్మి బాధ్యతలు అప్పగించిన ఈటల రాజేందర్ ఓటమిపాలు అయ్యారు. ఖయనతో పాటు రఘునందన్‌రావు సైతం ఓటమి పాలయ్యారు.

| గెలిచిన బిజెపి అభ్యర్థులు | |
| --- | --- |
| నియోజవకర్గం | అభ్యర్థి పేరు |
| సిర్పూర్ | పాల్వయి హారీష్‌బాబు |
| కామారెడ్డి | వెంకటరమణారెడ్డి |
| ముథోల్ | రామారావు పటేల్ |
| ఆదిలాబాద్ | పాయల్‌శంకర్ |
| ఆర్మూర్ | పైడి రాకేశ్‌రెడ్డి |
| నిజామాబాద్ అర్బన్ | ధన్‌పాల్ |
| గోషామహల్ | రాజాసింగ్ |
| నిర్మల్ | మహేశ్వర్‌రెడ్డి |

**పొత్తు చిత్తు**

కాగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, జనసేన పొత్తుపెట్టుకుని బరిలోకి దిగారు. అయితే ఖశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేదు. మొత్తం 119 స్థానాలలో బిజెపి 111 మంది అభ్యర్థులను బరిలోకి దించగా, 8 అసెంబ్లీ సెగ్మెంట్‌లలో జనసేన తన అభ్యర్థులను బరిలోకి దించింది. కానీ ఖశించిన ఫలితం రాలేదు. ఎనిమిది సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది.

**13 శాతానికి పెరిగిన ఓటు బ్యాంక్**

కాగా ఖశించిన స్థాయిలో గెలుపు రానప్పటికీ ఓటు బ్యాంకింగ్‌కు బిజెపి పెంచుకోగలిగింది. 2018 అసెంబ్లీ ఎన్నికలలో 119 స్థానాలలో 118 చోట్ల పోటీ చేసింది. 105 చోట్ల డిపాజిట్లును కోల్పోవాల్సి వచ్చింది. కేవల ఒకే ఒక్క ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రమే గెలిచారు. కేవలం ఏడు శాతం ఓట్లను బిజెపి తెచ్చుకోలిగింది. కానీ ఈ సారి తన ఓటు బ్యాంక్‌ను బిజెపి పెంచుకోగలిగింది. ప్రస్తుత ఎన్నికల్లో ఏడు శాతం ఓట్ల నుంచి 13శాతం ఓటింగ్ శాతం పెంచుకుని, తన ఓటు బ్యాంకింగ్‌ను పెంచుకోవడంలో బిజెపి విజయం సాధించిందని చెప్పొచ్చు. అయితే బిజెపి అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డి నియమించిన తరువాత అనూహ్యంగా పరిస్థితులు తారుమారు అయ్యాయి. కానీ ఖలోటు ఎక్కడా కనిపించకుండా బిజెపి జాతీయ నాయకత్వం తగు చర్యలు తీసుకుంది. ఈ సారి ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలోని పలు అంశాలతో పాటు ప్రధాన మంత్రి నరేంద్రమోడి, హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు తెలంగాణలో విస్తృతంగా పర్యటించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఏకంగా మూడు రోజులు పాటు ఖరు బహిరంగ సభలలో పాల్గొన్నారు. బిసి ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత, పలు కేంద్ర పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈక్రమంలో 13శాతానికి ఓటింగ్ పెరిగింది.



2014లో ఐదు నియోజకవర్గాలు, (ఉప్పల్, ముషీరాబాద్, అంబర్‌పేట, ఖైరతాబాద్, గోషా మహల్) 2018లో ఒక్క నియోజకవర్గం (గోషా మహల్), 2023లో ఎనిమిది స్థానాల్లో గెలు పొందారు. ఆదిలాబాద్-పాయల్‌శంకర్, నిజామాబాద్-ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్-పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి కాటపల్లి వెంకట రమణారెడ్డి, సిర్పూర్-పాల్వాయి హారీశ్‌బాబు, ముథోల్-రామారావు పటేల్, నిర్మల్ మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ రాజాసింగ్‌లు గెలుపొందారు.

**బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో ఓటమి**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన సొంత నియోజకవర్గ ప్రజలు షాక్ ఇచ్చారు. అంబర్‌పేట బిజెపి అభ్యర్థి కృష్ణయాదవ్ ఓటమి పాలయ్యారు. సొంత నియోజకవర్గంలో కృష్ణయాదవ్‌ను గెలిపించుకోవడంలో కిషన్‌రెడ్డి విఫలం కావడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రభావం వచ్చే పార్లమెంటు ఎన్నికలపై పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.

# కాంగ్రెస్‌ను గెలుపునకు కారణాలనేకం

## ఆరు గ్యారెంటీలు, బిఆర్ఎస్ అభ్యర్థులపై వ్యతిరేకత ముఖ్యం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ 65 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్పష్టమైన మెజార్టీతో అధికారం సంపాదించింది. ప్రభు త్వం అభివృద్ధి సంక్షేమపథకాలు అమలు చేసినా బిఆర్ఎస్ అభ్యర్థుల పట్ల ప్రజలకు ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీలు గెలుపు తీరంకు నెట్టినాయి. ఎన్నికలు ముందు తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామి బాగా పనిచేసింది. కాంగ్రెస్ ఆరు నెలల నుంచి క్షేత్రస్థాయిలో ఎన్నికలకు సమాయత్తం అవడానికి ప్రణాళికలు రచించింది. వరంగల్ వేదికగా రైతుడిక్లరేషన్‌తో మొదలు పెట్ట, బిసి,ముస్లింసహా తెలంగాణ సమాజంలోని పలు వర్గాల సంక్షేమం కోసం డిక్లరేషన్లు ఆవిష్కరిస్తూ అందరికి దగ్గరైనారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవటంలో కాంగ్రెస్ సఫలం అయింది. గ్రామీణ,మునిసిపల్ పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కాంగ్రెస్ తనవైపు తిప్పుకొంది. మైనార్టీ డిక్లరేషన్ చేయడంతో పాటు బిఆర్ఎస్, ఎంఐఎం,బిజెపి ఒకే తాను ముక్కలని బలంగా ముస్లిం సమాజంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ నమ్మించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పు చేయకపోవడం కూడా కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. మరోవైపు బిజెపి పార్టీ తమ రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్ తొలగించడం కూడా కాంగ్రెస్‌కు కలిసివచ్చింది. బండిసంజయ్ బిజెపి నాయకత్వం వహించిన కాలంలో తెలంగాణలో జరిగిన ఎన్నికలలో బిజెపి ఇద్దరు ఎమ్మెల్యేలను గెలి పించుకోగా మూడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంత య్యాయి.ఇలాంటి సమయంలో బిజెపి అధ్యక్షుడిగా బండిసంజయ్‌ను పక్కకు జరిపి కిషన్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. కెసిఆర్ కారణంగానే బండిని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడుగా చేశారనే ప్రచారం ను బిఆర్ఎస్ ఎక్కడ కూడా ఆపలేదు. బిఆర్ఎస్ ఐదేళ్ళుగా ఒక కొత్తరేషన్ కార్డులు కొత్త పించన్లు మంజూరు చేయలేక పోయింది. కాంగ్రెస్ ఇలాంటి అంశాలను బాగా ప్రజలవద్దకు తీసుకెళ్ళింది. ధరణి వెబ్‌సైట్‌పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత కూడా బిఆర్ఎస్ ఓటమికి కారణమైంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కట్టి కొన్ని చోట్ల పేదలకు పంపిణీ చేయలేదు.బోధన్‌లో షకీల్ వంటి వారు ఓటమికి పంపిణీ చేయని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఒక కారణం అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని వూరు లేదని కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లులేని ఊళ్ళు వేలాదిగా వున్నాయనే విషయం కాంగ్రెస్ ప్రధానంగా చర్చకు పెట్టింది. దళితబంధు, బిసి బంధు వంటి పథకాల్లో అధికార పార్టీ నేతలు ముడుపులు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అంతర్గత సమావేశంలో సిఎం స్వయంగా వ్యాఖ్యానించడం అది బయటకు పొక్కడం జరిగింది కనీసం ఏ ఒక్క ఎమ్మెల్యే చర్యలుతీసుకోకపోవడం కూడా కాంగ్రెస్‌కు కలిసివచ్చింది. తెలంగాణ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజి, ఉద్యోగ నియాకాల్లో ఉదాసీనత కూడా కాంగ్రెస్ గెలుపుకు కారణమైంది. ఒక ఎమెల్యే ఐఎఎస్ అధికారిణిపై చేయివేసినా, మరో ఎమ్మెల్యే ఓ యువతిని వేధించినా వారికే టికెట్టు ఇవ్వడంతో మహిళలు పెద్ద ఎత్తున మనసుమీదికి తీసుకోవడంతో కాంగ్రెస్‌కు ఓటింగ్ పెరిగింది.

# నేటి నుండి బ్యాంకుల సమ్మె

## బ్యాంకులవారీగా 9 తేదీ వరకూ స్ట్రైక్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు సమ్మె తలపెట్టాయి. ఇందుకుగాను ఈ నెలలో 6 రోజుల పాటు సమ్మె చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో నెల 4వ తేదీన దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. అలాగే ఇదే నెల 5వ తేదీన దేశ వ్యాప్తంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 6వ తేదీన కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 7వ తేదీన యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ ఉద్యోగులు, డిసెంబరు 8వ తేదీన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 9వ తేదీన దేశంలోని అన్ని ప్రైవేటు రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, ఆల్ ఇండియా స్థాయిలో బ్యాంక్‌ల్లో సమ్మె చేయనున్నారు. బ్యాంకుల్లో అవసరాలకు అనుగుణంగా తగినంత మందిని ఉద్యోగులను నియమించాలని, అలాగే రెగ్యులర్ ఉద్యోగులకు బదులుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ సమ్మె నిర్ణయాన్ని తలపెట్టాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఆల్ ఇండియా బ్యాంకర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) నాయకులు ఒక ప్రకటన చేశారు. 2019 నుండి 2023 మధ్య కాలంలో బ్యాకింగ్ రిక్రూట్ మెంట్ చాలా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బ్యాంకింగ్ అవసరాలకు అనుగుణంగా, ఖాతా దారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉద్యోగుల నియమాకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అవుట్ సోర్సింగ్ విధానంలో తాత్కాలికంగా నియామకాలను చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణతో మా బంధం విడదీయరానిది

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు పలికిన ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి దన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని ట్వీట్ చేశారు. నా ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులారా, మీరు బిజెపికి ఇచ్చిన మద్దతుకు దన్యవాదాలు. గత కొన్ని సంవత్సరాలుగా మీ మద్దతు పెరుగుతూనే ఉంది. ఈ సరళి రాబోయే కాలంలో కొనసాగుతోంది. తెలంగాణతో మా బంధం విడదీయరానిదని, ప్రజల కోసం మేము పనిచేస్తూనే ఉంటాం. ప్రతి బిజెపి కార్యకర్త చేసిన అపారకృషిని నేను అభినందిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

# ఏడు స్థానాలను కైవసం చేసుకున్న ఎంఐఎం

## ఆరోసారి శాసనసభ్యుడుగా ఎన్నికైన అక్బరుద్దీన్ ఒవైసి



ఎన్నికల్లో విజయం సాధించిన ఎంఐఎం ఎమ్మెల్యేలు పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసిని కలిసిన దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఏడు స్థానాలను కైసవం చేసుకుంది.తొమ్మిది స్థానాలలో పోటీ చేసిన ఎంఐఎం ఏడు స్థానాలలో విజయం సాధించింది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి,మలక్‌పేట్ నియోజకవర్గం నుంచి అహ్మద్ బిన్ బలాల నాలుగువ సారి, కార్వాన్ నియోజకవర్గం నుంచి కౌసర్ మొహియుద్దీన్ మూడవ సారి ఎన్నికల్లో గెలుపొందారు. మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ చార్మినార్ నియోజకవర్గం నుంచి మొదటి సారి,శాస్త్రిపురం డివిజన్ కార్పొరేటర్ ముబీన్ బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మొదటి సారి అదేవిధంగా మరో మాజీ మేయర్ మాజిద్ హుస్సేన్ నాంపల్లి నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.

రెండుసార్లు నాంపల్లి నుంచి విజయం సాధించిన మెహరాజ్ హుస్సేన్ ఈ సారి జరిగిన ఎన్నికల్లో ఎంబిటి అభ్యర్థిపై యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి కేవలం 810 ఓట్ల మెజార్ట్‌తో గెలుపొందారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఆరవ సారి ఎన్నికల్లో అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిపై 81467 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.చార్మినార్ నుంచి మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్థి మెఘూరాణిపై 22458 ఓట్ల తేడాతో గెలు పొందారు.అదే విధంగా బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మహ్మద్ ముబీన్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీ బాక్రీపై 67025 ఓట్లతో ఘన విజయం సాధించారు.2018 ఎన్నికల్లో ఎంఐఎం ఏడు స్థానాలను గెలుసుకున్న విషయం విదితమే.

కాగా పాతబస్తీలోని యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం, ఎంబిటిల మధ్య ఓట్ల లెక్కింపు సమయంలో హోరాహోరీగా కొనసాగింది.

చివరకు ఎంబిటి అభ్యర్థిపై 810 ఓట్ల మెజార్టీతో ఎంఐఎం అభ్యర్థి మెహరాజ్ హుస్సేన్ విజయం సాధించారు.నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడ కాంగ్రెస్,ఎంఐఎం మధ్య హోరాహోరీ జరిగినప్పటికి ఎంఐఎం అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌పై 2540 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం మీద ఎంఐఎం తిరిగి ఏడు స్థానాలలో విజయం సాధించటంతో పాతబస్తీలోని ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాతబస్తీలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు.

## తెలంగాణ ప్రజలకు ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించిన మూడుకోట్లకు పైగా ఉన్న ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే తెలిపారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్‌చేశారు. తెలంగాణ మినహా మిగితా మూడు రాష్ట్రల్లో తమపార్టీకి వచ్చిన ఫలితాలు నిస్సందేహంగా నిరుత్సాహనికి గురిచేశాయన్నారు. మరింత ధృడ నిశ్చ యంతో ఈ మూడు రాష్ట్రాలలో పునర్నిర్మించుకొనేందుకు పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఖర్గే గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంతో ఉత్సాహంగా పోరాడిందని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం లక్షలాది మంది కార్యకర్తలు చేసిన కృషిని ప్రశంసించారు. తాత్కాలికంగా ఎదురైన ఈ ఒడిదొడుకులను అధిగమించి ఇండియా కూటమి పార్టీలతో కలిసి వచ్చే వారితో లోక్‌సభ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్దమవుతాయని పేర్కొన్నారు.

## 19 చోట్ల 2వ స్థానంలో నిలిచిన బిజెపి నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈ సారి అనూహ్యంగా ఎనిమిది స్థానాలను గెలుపొందింది. గతంతో పోలిస్తే మెరుగైన పలితాలు సాధించారు. 2018లో ఏడు శాతం ఓట్లు రాగా, ప్రస్తుత ఎన్నికలలో 13శాతం ఓటింగ్ శాతం పెరిగింది. పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు బిజెపి మంచి పోటీ ఇచ్చింది. 19 నియోజకవర్గాలలో రెండో స్థానంలో బిజెపి నిలిచింది. అంబర్‌పేట, బోథ్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, దుబ్బాక, గజ్వేల్, హుజురాబాద్, కల్వకుర్తి, కరీంనగర్, కార్వాన్, కోరుట్ల, మహేశ్వరం, మంచిర్యాల, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, వరంగల్ ఈస్ట్, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాలలో బిజెపి రెండో స్థానంలో నిలిచింది.

# తెలంగాణలో జనసేనకు ఘోర పరాజయం

## ఒక్కచోట కూడా దక్కని డిపాజిట్లు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో తొలిసారి పోటీ చేసిన పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేనకు ఘోర పరాజయం పాలైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పత్తా లేకుండా పోయింది. రాష్ట్ర ఎన్నికల్లో బిజెపితో జతకట్టిన జనసేన పార్టీ ఓటర్లపై పెద్దగా ప్రభావం చూప లేదు. రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గ్లాస్ పార్టీ డిపాజిట్లు కోల్పోయింది. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై జనసేన పార్టీ దృష్టి సారించి, ఆదిశగా బిజెపితో ఎన్నికల సీట్ల పొత్తును కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కూకట్‌పల్లి తాండూరు, కొత్తగూడెం నియోజక వర్గాల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్వయంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా బిజెపి, జనసేన కూటమి తరపున రెండుపార్టీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. వరంగల్, సూర్యపేట్, కొత్తగూడెంలోలో నిర్వహించిన సభలతో పాటు, హైదరాబాద్ కూకట్‌పల్లిలో రోడ్‌షో నిర్వహించారు. అయినప్పటికీ ఆ పార్టీ కనీసం పోటీలో నిల్వలేకపోయింది. బిజెపితో పొట్టు పెట్టుకున్న జనసేన 8 స్థానాల్లో పోటీ చేసింది. ఈ అన్ని స్థానాల్లో పార్టీ అభ్య ర్థులు కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేక పోయారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లితోపాటు, రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట్, కోదాడ, తాంటూరు, నాగర్ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీలోకి దిగింది. ముఖ్యంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమాఠ్ గెలుస్తారని జనసైనికులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే తాండూరులో శంకర్‌గౌడ్, నాగర్‌కర్నూల్‌లో లక్ష్మణ్‌గైడ్, కోదాడలో మేకల సతీష్‌రెడ్డి, ఖమ్మంలో రామకృష్ణ, వైరాలో సంపత్‌నాయక్, కొత్తగూడెంలో సురేందరరావు, అశ్వారావుపేట్‌లో ఉమాదేవి డిపాజిట్లు కోల్పోయారు.

# ఎంపిలపై తెలంగాణ ఓటర్ల విలక్షణ తీర్పు

## కాంగ్రెస్ ఎంపిలకు జై.. బిజెపి ఎంపిలకు నై

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసిన ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు విజయం సాధించగా, బీజేపీ నుంచి పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు ఓటమి పాలవడం విశేషం . కాంగ్రెస్ హవా నడచిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నుంచి, ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నుంచి ఘన విజయం సాధించారు. అలాగే, కరీంనగర్ నుంచి బీజేపీ ఎంపీ బండి సంజయ్, కోరుట్లలో ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి సోయం బాబూరావు ఓటమి చవి చూశారు, కాగా దుబ్బాక నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన మెదక్ ఎంపి కొత్త ప్రభాకరరెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు పై విజయం సాధించారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

**Finkurve Financial Services Ltd.** through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd. వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ: **07.12.2023** వ సమయం **10** గంటలకు **Augmont Gold For All H No 11-2-30, 1st floor, Near congress Bhavan, Wyra Road, Khammam-507001.** వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**SREE MAHEERA KHAMMAM :**

**SREE-89312, SREE-51054, SREE-64294, SREE-97163, SREE-61615, SREE-02190, SREE-38639, SREE-49918, SREE-13386.**

**For More Details, Call : Kakkerla Sukumar : Mob. 9704858037**

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

వార్త

మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-జార్జి హెర్బర్ట్

# హెచ్చరిస్తున్న వైట్‌లంగ్ సిండ్రోమ్

వైద్యశాస్త్రపరంగా పరిశోధనలు ఎంతో పెరిగాయి. మరెన్నో విస్తృత స్థాయిలో పరిశీలనలు సర్వేలుచేసి ప్రపంచ వ్యాప్తంగా అరుదైన వ్యాధులకు సైతం పరిష్కారాలు చూపిందాయి. వాటితో జీవితకాలంలో ప్రపంచాన్ని భయపెట్టిన కరోనా మహమ్మారి ఒకటి. ఛాతీరుగ్మతలకు సంబంధించి ఇన్‌ఫ్లుయెంజా వైరస్ దీనికే స్వైన్‌ఫ్లూ అని కూడా నామకరణంచేసారు. ఆనాడు ఈవైరస్ ప్రపంచదేశాలను భయపెట్టింది. ముఖ్యంగా భారత్‌లోను ఈ వైరస్ కారణంగా అనేకమంది చనిపోయారు. ఇందుకొను ఒసెల్టామివిర్ అనే వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చారు.వీటికి జనరిక్ వెర్షన్లు కూడా వచ్చాయి. ఈ వైరస్ అదుపులోకి వచ్చిందనుకుంటున్న తరుణంలోనే చైనా పుణ్యమా అని మనకు కరోనాసోకింది..వూహాన్ ల్యాబ్‌నుండే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని, బయోవార్ సృష్టించేందుకే చైనా ఈ వైరస్‌ను తెచ్చిందని ప్రపంచ దేశాల ఆరోపణల నడుమ చైనా పాలకులు ఒకదశలో వణికిన సంగతి కూడా మనందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లమందికి పైగా ఈ వైరస్‌సోకి అందరినీ ఆసుపత్రి పాలుచేసింది. ప్రతి పదిలక్షల జనాభాలో 100 నుంచి వెయ్యికి తగ్గని కేసులు నమోదయ్యాయి.ఆసుపత్రుల్లో ఖాళీలు లేక బయటనే రోగులకు చికిత్సలుచేసిన సందర్భాలున్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే ఆసుపత్రులకు రావద్దని పడకలు లేవని ఆసుపత్రులుచేసిన ప్రకటనలు ఇప్పటికీ మనం మరిచిపోలేం. కరోనానుంచి బయటపడుతున్నామనుకుంటున్న తరుణంలోనే ఆఫ్రికాదేశాలనుంచి జికావైరస్‌ను మోసుకొచ్చాం. ఇపుడు తాజాగా వైట్‌లంగ్ వైరస్ సిండ్రోమ్ వచ్చిపడింది. ఎక్కువగా యూరోప్ దేశాల్లోనే ఈ వైరస్ బయటపడింది. నెదర్లాండ్స్, ఆస్ట్రియా వంటి యూరోప్ దేశాలతోపాటు అమెరికాలోని ఓహియోకి. దేశాల్లో కూడా ఈ వైరస్ ఎక్కువ కనిపిస్తోంది. యాంటీ బయాటిక్‌లకు సైతం లొంగని విధంగా ఈ వైరస్ సోకుతున్నదని, ముఖ్యంగా మూడునుంచి ఎనిమిదేళ్లలోపు చిన్నారులకే ఈవైరస్ ముప్పు ఎక్కువని అమెరికా అంటువ్యాధుల విభాగం ఇప్పటికే హెచ్చరికలుచేసింది. స్కానింగ్ తీసిన సమయంలో తెల్లటి మచ్చలు కనిపిస్తుండటంతో ఈ బ్యాక్టీరియా నిమోనియాకు వైట్‌లంగ్ సిండ్రోమ్ అన్న పేరుపెట్టారు. చైనాలో తొంగిచూసిన ఈ వైరస్ ఇపుడు అమెరికాతోపాటు శీతల దేశాలు అధికంగా ఉన్న ఐరోపా ఖండానికి సైతం విస్తరించింది.జలుబు, తుమ్ములు, నోటి నుంచి వచ్చే తుంపర్లు,జ్వరం,మనిషిలో ఆయాసం పెరిగిపోవడం వంటివి ఇక్కడ కనిపిస్తాయి. ఇవన్నీ సహజసిద్ధమైన రుగ్మతలేనని పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ,ఎన్సీడీసీ వంటిసంస్థలు బుజ్జగిస్తున్నా ప్రజల్లో నమ్మకం కలగడంలేదు. అందుకు తగినట్లుగానే అమెరికాలోని ఓహియో, నెదర్లాండ్స్ ఇతర చిన్న దేశాల్లో ఈ వైరస్ కేసులు చిన్నపిల్లల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి.ఒక్క ఓహియోలోనే 150 కేసులవరకూ నమోదు అయ్యాయి. కరోనా తరహాలోనే జాగ్రత్తలుకూడా సూచిస్తున్నారు. ఈ శాస్త్రవేత్తలు సంబంధించిన ఈ కొత్త వైరస్‌కు కారణం కరోనా ఆంక్షలు సడలించడమేనని చెపుతున్నారు.ఆంక్షలు సడలించిన వెంటనేమాస్క్‌లు తీసివేయడం, జనసమూహాల్లో సంచారం, తరచూ చేతులు శుభ్రంచేసుకోకపోవడం వంటివే ఈ వైరస్‌కు మూలం అని చెపుతున్నారు.మైకోప్లాస్మా న్యుమోనియా అనే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ముందు చిన్న పిల్లల్లోనే ఎక్కువ వ్యాప్తిచెందుతుంది. ఈ ఏడాది మే నెలనుంచి ఈ వైరస్ అత్యంత ఉధృతంగా విస్తరిస్తున్నప్పటికీ ప్రజల్లో అంతగా అవగాహన పెరగలేదు. వీటన్నింటికీ చైనా కేంద్రంగానే అనే వినిపిస్తోంది. ఇటీవల కాలంలోప్రపంచానికి కొత్త కొత్త వైరస్‌లు చైనా నుంచే పరిచయం అవుతున్నాయనడంలో కూడా ఎలాంటి అనుమానం లేదు. ఊపిరితిత్తులను నిర్వీర్యంచేసి తెల్లటి మచ్చలతో నిత్యం సతమతం అయ్యే విధంగా మనిషిని క్షీణింపజేస్తుంది. మందులకు సైతం అంత సత్వరమే స్పందించదని చెపుతున్న ఈవైరస్‌ను ముట్టడించకపోతే మానవాళికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందనిచెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. పరిశోధనల్లో ఈ వైరస్ కొత్తరకం కానేకాదు. బహుళ వైరస్‌లు ముట్టముట్టిన నేపథ్యంలో వస్తున్న కొత్త బ్యాక్టీరియల్ నిమోనియా అని చెప్పుకొస్తున్నారు. చాలవరకూ ఈ కేసులు హాంకాంగ్‌లోనైన ద్వారానే తగ్గిపోయాయని చెపుతున్నారు. మైకోప్లాస్మా నిమోనియా, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, అడెనోవైరస్ వంటివి వ్యాపింపచేసిన కేసుల్లో ఈ కొత్త తరహా మ్యూకస్‌ను కూడా గుర్తించినట్లు అమెరికా సిడిసి వంటి కేంద్రాలు పేర్కొంటున్నాయి. కొత్తవైరస్ కాదని, ఉపకారం కూడా కానేకాదని చెపుతున్నా కొవిడ్ తెచ్చిన ఆరోగ్యప్రభావంతో ప్రపంచ దేశాల ప్రజలు భయపడిపోతున్నారు. గతంలో వ్యాప్తిచెందిన వివిధ వైరస్‌ల కలయిక మాత్రమేనని చైనా కొట్టిపారేస్తోంది. కొవిడ్‌ఆంక్షలు తొలగింపు, ఇన్‌ఫ్లుయెంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, సార్స్ కోవ్-2 వంటి వైరస్‌ల కలయిక వల్లనే వస్తోందని, ప్రత్యేకించి తీవ్రమైన చలికాలం కావడం వల్లకూడా ఈవైరస్ పెరుగుతుందని, ఆందోళన వద్దని చెపుతున్నా ప్రత్యేకించి యూరోప్ దేశాల్లో ఈ వైరస్ విలయం ఎటువైపు మళ్లుతుందో, ఎంతటి ప్రళయం సృష్టిస్తుందోనని భీతిల్లిపోతున్నారు.ఇలాంటి ప్రాణాంతక సిండ్రోమ్‌లను కట్టడిచేయాలంటే ఏ ఒక్క సంస్థ, వ్యక్తి వల్ల సాధ్యం కాదు. సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణ అవసరం. కరోనాకాలంలో అనుభవాల్ని ఏకమైనచోట కృషి చేసాయో అదే తరహా కృషిఅవసరం. ప్రభుత్వాలు ముందే మేలుకొంటే మానవాళికి భవిష్యత్తులో మరో ముప్పు తప్పదని ఈ వైట్‌లంగ్ సిండ్రోమ్ హెచ్చరిస్తోంది.

> ఆ ఉత్తర ధృవం, వీడి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రాణమనే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

> మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండుకళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయినపల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంత పెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు ప్రతిరోజూ వస్తుంటాయి. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వంద మంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు.కొందరు వ్యాపారస్తులు గద్దెలనుఎత్తుగా నిర్మించుకొన్నారు. మరికొందరు గద్దెలను తక్కువఎత్తులో నిర్మించుకొని కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు.ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడం వలన కొనుగోలుదారులకు అమ్మకం దారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఇంతేకాక ప్రతిరోజు ఉదయం పక్కనే ఉన్న పెద్ద మార్కెట్ నుండి ఈ షెడ్లకు ట్రాలీల సైకిల్ రిక్షాల ద్వారా కూరగాయాలు సరఫరా చేస్తుంటారు. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షలమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురు చూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీలు చెల్లించవలసి వస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ప్రతినెలజీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని అందరూ ఎదురుచూస్తున్నారు.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది. నిరుద్యోగ సమస్య సామాజిక సమస్యగా పరిణమించింది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతకు ఉపాధి కల్పించే మార్గాలు అన్వేషించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తం కావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలో పంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కంటికి గత రెండు నెలలో 10-15శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని కొందరు దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ సరఫరా తగ్గినప్పుడు ధరలు పెంచే యోచనలో ఉన్నారు. ఇటీవల బియ్యం, గోధుమలు, టమోటా, ఉల్లి పంటల విషయంలో ఇదే జరిగింది. కాబట్టి ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి పంచదార ధరలకు రెక్కలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇప్పటి నుండే పంచదార ఎగుమతులను నిషేధిస్తే దేశీయంగా కొరత ఏర్పడదు. అంతేకాకుండా కల్తీ పంచదార తయారీదారులపై కూడా ప్రభుత్వం కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు.ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకంఖాదీ ధరించడాన్ని ఒకహుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీబట్టలకు ఉన్నప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారి ఉనికే ప్రశ్నార్థకంగా మారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది.

-బి. మధు,నంద్యాలజిల్లా

# విద్యారంగంలో కృత్రిమ మేధ పాత్ర

**ఇప్పటికే కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తమ సంస్థలలో బోధనలో అడ్మినిస్ట్రేషన్‌లో కృత్రిమ మేధస్సును విజయవంతంగా అమలు చేస్తున్నాయి. కరోనా తర్వాత భారత ప్రభుత్వం సైతం డిజిటల్ విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నది. అందులో భాగంగా స్వయం ప్రభ, నేషనల్ డిజిటల్ లైబ్రరీ సాంకేతిక ఆధారిత అభ్యసన, ఇతర డిజిటల్ బోధన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. యూజిసి కూడా కృత్రిమ మేధస్సును ఉన్నత విద్యతో అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టింది.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

దేశాభివృద్ధికి దోహదపడే ప్రకృతి సిద్ధమైన భౌతిక వనరులతోపాటు మానవ వనరుల లభ్యత కూడా కీలకమైనది. ప్రస్తుతం ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో అరుదైన యువశక్తి విలువైన వనరుగా మనకు లభించింది. ఆ యువతను అన్నివిధాల సమర్థవంతంగా తీర్చిదిద్దే శక్తి నాణ్యమైన విద్యారంగానికి మాత్రమే ఉంది. గడిచిన దశాబ్దకాలం లో మనదేశ యువతను కూడా ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న పరిణామాలకు తగినట్టు తీర్చిదిద్దే అవశ్యకత ఏర్పడింది. దీనికోసం నూతన విద్యావిధానం 2020పెద్దపీట వేసింది.ఇటీవల కాలంలో శాస్త్రసాంకేతిక విజ్ఞాన రంగంలోకి 'కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అనేది వేగంగా దూసుకొస్తుంది. గడిచిన రెండేళ్లలో దీన్ని ఇతర రంగాలతోపాటు విద్యారంగంలోకూడా ఉపయోగిస్తున్నారు. సాధారణభాషలో సామాన్యులకు అర్థం అయ్యేలా చెప్పాలంటే కృత్రిమ మేధస్సు అనేది ఒక రకమైన కంప్యూటర్ బ్రెయిన్ కలిగిన మర మనిషిగా చెప్పుకోవాలి.ఎలాగైతే వ్యక్తులు బయట ప్రపంచాన్ని చూసి అనేక విషయాలను స్వయంగా నేర్చుకుంటారో అదే తరహాలో కంప్యూటర్ కూడా తనకుతానుగా అనేక భాషలను విషయాలను వేగంగా నేర్చుకొని, స్వయంగా ఆలోచించి పని చేయగలగడాన్నే కృత్రిమ మేధ అంటున్నారు. ఇప్పటివరకు మనకు తెలిసింది ఏమిటంటే కంప్యూటర్‌కు ప్రోగ్రామర్ ప్రోగ్రామ్‌ను క్రియేట్ చేసి ఇస్తే దాన్ని మాత్రమే అది సమర్థవంతంగా ఎగ్జిక్యూట్ చేస్తుంది.కానీ ఇప్పుడు కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)అనేది అలాంటిది మాత్రమే కాదు.ఒక పనిని రిపీటెడ్‌గా చేయడం ద్వారా ఆన్ని ఇంకా మెరుగైన విధంగా, మంచిగా చేసేందుకు అది స్వయంగా ఆలోచిస్తుంది. తన తప్పులను తానే సరిచేసుకుంటూ ఆపనిని మరింత సమర్థవంతంగా ఎలా పని చేయాలో అదేస్వయంగా నిర్ణయాలను తీసుకుని అమలు చేసింది. వ్యక్తి మెదడు మాదిరిగానే కృత్రిమ మేధస్సు కూడా స్వయంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని పనిచేసే యంత్రం.వ్యక్తి మెదడులో కొన్ని లక్షల న్యూ రాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అది కూడా ప్రపంచ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలి అంటే అది 'మనిషిలాగా ఆలోచించి పనిచేయగలిగిన ఒక యంత్రం.దీన్ని మొదట 1956వ సంవత్సరంలో జాయిన్ మెకార్తి అనే అమె రికన్ శాస్త్రవేత్త రూపొందించాడు.ఇటీవల అమెరికా, చైనా, జపాన్,ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో బాగా విస్తరిస్తుంది. ఈ రంగంలో గూగుల్, మైక్రోసాఫ్ట్, యక్స్ మొదలైన సంస్థలు అనేక పరిశోధనలు చేస్తూలోపాలు సవరించుకుంటూ ఒక దానితో మరొకటి పోటీపడుతూ ముందంజలో దూసుకుపోతున్నాయి. గ్లోబల్ ఎ.ఐ నివేదిక 2023 ప్రకారం ప్రపంచ దేశాలలో కృత్రిమ మేథ సాంకేతికత నైపుణ్యఅభివృద్ధిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా అమెరికా, జర్మనీలు తర్వాతస్థానాల్లో ఉన్నాయి. 2025 నాటికి మన దేశంలో మేధస్సు మార్కెట్ విలువ సుమారు 7.8 బిలియన్ డాలర్లకు చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. కృత్రిమ మేధస్సును మనదేశంలో ఆరోగ్యం, వ్యవసాయం, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ఆటోమొబైల్స్, ఈ కామర్స్, బ్యాంకింగ్ భారీ పారిశ్రామిక రంగాలవంటి రంగాల్లో ఎక్కువగా వాడుతున్నారు. ఇటీవల విద్యారంగంలో బోధన, అభ్యాసన రంగంలో ఎ.ఐ సాంకేతికతను జోడించడం



కీలకమైన పరిణామం.విద్యారంగంలో విషయం (సబ్జెక్ట్), ఉపాధ్యాయుడు, విద్యార్థిమధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. కనుక విద్యారంగం లో (ఎ.ఐ)కితావులేదు అని ఇటీవల కొందరు సంప్రదాయ వాదుల నుండి భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఆ వాదనలో ఎంతమాత్రం పసలేదు.హేతుబద్ధత లేదు.'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేం' అలాగే ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగా లలో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేథ అనే సాంకేతిక విజ్ఞానవిప్లవాన్ని అడ్డుకోవడం ఎవరితరంకూడా కాదు.పైగా వాంఛనీయం అంతకన్నా కాదు. దీనిద్వారా విద్యార్థికి అనేక ప్రయోజనాలున్నాయి. చిన్నతనం నుంచి సాంకేతికతను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నటువంటి నేటి తరానికి కృత్రిమ మేధస్సు ద్వారా అభ్యసించడం మరింత సులువు అవుతుంది. విద్యార్థికి ఈ పరిజ్ఞానం ద్వారా పర్సనల్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్, అడాప్టీవ్ లర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ పొందుతాడు.విద్యార్థులలో లెర్నింగ్ క్యూరియాసిటీని పెంచుతుంది. 'ఎ.ఐ' ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తుంది. ఈ అర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఒకే సమయంలో అనేకమంది విద్యార్థుల ఆలోచన శైలిని, అభ్యాసనా రీతులను, ప్రతిభావిశేషాలను అంచనా వేయడానికి టీచర్‌కు తోడ్పడుతుంది. విద్యార్థుల అభ్యాసనా ప్రక్రియలను గ్రాఫ్లు, చార్టులు మల్టీ డైమెన్ష్‌లలో రూపొందించడానికి అధ్యాపకుడికి ఉపకరిస్తుంది. రియల్ టైం ఫీడ్‌బ్యాక్ పరిజ్ఞానం ద్వారా ఇది సాధ్యపడుతుంది. అంతేకాకుండా వివిధరకాల విద్యాసంబంధ సమస్యలపై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి అధ్యాపకుడికి,స్కూల్ మేనేజ్‌మెంట్‌కు కూడా తోడ్పడుతుంది.తక్కువ సమయంలో తక్కువఖర్చుతో, తక్కువ శ్రమతో అనేక విషయాలపై అవగాహన పెరుగుతుంది. పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు బాగా ఉపయోగపడుతుంది. విషయసేకరణ, సమస్యల విశ్లేషణ దోహదం చేస్తుంది. పరిశోధనా సమయం కలిసివస్తుంది. కృత్రిమ మేధస్సుతో కూడుకున్న కొన్ని సాంకేతికతలను ఇప్పటికే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విరివిగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి చాట్‌బాట్, వర్చువల్‌రియాల్టీ మొదలైనవి కృత్రిమ మేధస్సు అధ్యాపకునికి,విద్యార్థికి, పరిశోధకులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాసనా సమస్యలను, రీతులను మూల్యాంకనం చేయడం, గ్రేడింగ్‌చేయడంలో,విద్యార్థుల ఫీడ్‌బ్యాక్‌ను అంచనా వేయడం వంటి విషయాలను సులభతరం చేస్తుంది. విద్యార్థి అభ్యసనా తీరును గమనించి తన బోధనను మెరుగుపరచుకోవడానికి అధ్యా పకునికి ఈ పరిజ్ఞానం చాలా కీలకమైనది. లెర్నింగ్ మేనేజ్‌మెంట్‌సిస్టం ద్వారా పాఠశాల నిర్వాహణలో అన్ని విభాగాలనూ ఆన్‌లైన్‌కార్యకలాపాల ద్వారా తక్కువ సమయంలో సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. తల్లిదండ్రులకు వేలమంది విద్యార్థుల పురోగతిని తెలియచేయడం, వివిధ విద్యా సంబంధిత నివేదికలను రూపొందించడం వంటివి వేగంగా కచ్చిత ఫలితాలతో రూపొందించవచ్చు. విద్యార్థులలో అధ్యాపకులలో గల కవులు, కళాకారులు, చిత్రలేఖకులకు మొదలైనవారి క్రియేటివిటీకి ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బాగా తోడ్పడుతుంది. బిగ్ డేటా లోతైన విశ్లేషణకు, గణిత సమస్య పరిష్కారానికి,గణాంకాల సంక్లిష్టతల పరిష్కారాలకు,అంతరిక్ష, పరిశోధనలకు, రక్షణరంగాలకు వివిధ పరిశ్రమలలో లోపరహిత నాణ్యమైన వస్తుఉత్పత్తికి ఎ.ఐ.విరివిగా ఉపయో గపడుతుంది. ముఖ్యంగా విద్యారంగంలో కీలకమైన బోధన,అభ్యాసన,మూల్యాంకన, పరిశోధనా రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్‌సాంకేతికత ప్రస్తుత తరానికి అనివార్యం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇద్దరికి నేర్చుకునేందుకు రోబోలు అద్భుతమైన వనరులుగా ఉపయోగపడతాయి. ●

# శబ్దకాలుష్యం జీవమనుగడకు ప్రమాదం

దుంగ జయరాం

ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దాన్నయినా శబ్దకాలుష్యం అంటారని, 65 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దం తీవ్రతను డెసిబెల్స్ అనే ప్రమాణాలతో కొలుస్తారు. డబ్ల్యుహెచ్ఓ ఈ శబ్దతీవ్రత నివాస ప్రాంతాలలో 55 డిబి వరకు ట్రాఫిక్లలో 70 డిబి వరకుఉండొచ్చని తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కాలుష్యం పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పును కలిగించడమే కాక వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలు కలుగచేస్తాయని తెలిపింది. దీనివలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఎక్కువ శబ్దాలు కలిగించే కారకాల చుట్టుపక్కల పరిసరాలలో వివిధ రకాల పనులు చేసేవారు ఏకాగ్రతను కోల్పోవడం వలన చేసేపనిలో నాణ్యత తగ్గుతుందని, పాఠశాలలో విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టలేరని, రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగునని, పెద్ద శబ్దానికి గురికావడం వల్ల అధికరక్తపోటు, గుండెజబ్బులు, నిద్ర భంగం, ఒత్తిడి వంటివి కలుగుతాయని,ఈ కాలుష్యం ప్రజలలో ఎనిమిది శాతం మందికి గుండెపోటు, రెండు శాతం మందికి రక్తపోటు కలిగిస్తాయని, శబ్ద తీవ్రత ఒక డెసిబెల్ పెరిగితే గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంచుతుందని అంతర్జాతీయ అధ్యయనాలు తెలుపుతున్నాయి. జంతువులు ఆహార అన్వేషణ కొరకు, తోటి జాతులను ఆకర్షించడం కోసం, ప్రమాదం ఎదురైనప్పుడు జంతువులు రకరకాల శబ్దాలు చేస్తాయి. శబ్ద కాలుష్యం ఇటువంటి పనులకు అంతరాయం కలిగిస్తుంది. ఇది వాటి మనుగడ మీద ప్రభావితం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుంది.సముద్రాలలో నావికా సోనార్ పరికరాలు 235 డిబి వరకు ఉండడం వలన తిమింగలాలకు హాని కలిగిస్తుంది. భూకంప సర్వేలు,చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, సముద్ర జంతువుల చెవులను దెబ్బతీస్తున్నాయి. రవాణా వాహనాలైన బైకులు, కార్లు, బస్సులు,లారీలు, ట్రాక్టర్లు మన పరిసరాల్లో ఉండే గాడ్జెట్‌లు, గృహోపకరణాలు, సంగీత వాయిద్యాలు, లౌడ్‌స్పీకర్ పారిశ్రామిక ప్రాంతాలలో యంత్రాల వలన కలిగే అధిక తీవ్రత శబ్దాలు, డి.జె స్పీకర్లు నుండి తీవ్రమైన శబ్దం, బుల్లెట్ బైక్‌ల నుండి వచ్చే శబ్దం,జనరేటర్లు, మైనింగ్, భవననిర్మాణాలు, బాణాసంచాలు, రైళ్లు, విమానాల నుండి వచ్చే శబ్దాలు ఈ కాలుష్యానికి కారకాలుగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యు.ఎన్.ఈ.పి విడుదల చేసిన ఫ్రాంటియర్ 2022 నివేదిక దక్షిణాసియాలో 13శబ్దకాలుష్య నగరాలను గుర్తించింది. ఇందులో ఐదు నగరాలు మనదేశంలోనే ఉన్నాయి. మనదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మోరదాబాద్ అత్యధికంగా 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ముందుగా డి.జె బాక్సు వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హార్మోన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించాలి. బోధనాసంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో హారన్ మోగించడాన్ని నిషేధించాలి. వాణిజ్య,ఆస్పత్రి, పారిశ్రామిక భవనాలలో,తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనిని కావాల్సిన పరిమితులకు నియంత్రించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి.కావున వీటినిరోడ్లు, పరిశ్రమల ఆవరణంలో పెంచాలి.అటవీ,పర్వత,మైనింగ్ ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను ఉపయోగించరాదు. చట్టాలను అతిక్రమించినవారిపై కఠినచర్యలుతీసుకోవాలి.ప్రజలు సామాజిక బాధ్యతతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేపట్టాలి. ●

# పాలమూరు ప్రాజెక్టులో లక్ష్మీదేవిపల్లికి అన్యాయం చేయొద్దు!

మన్నారం నాగరాజు

కాలం మనకు గొప్పఅవకాశాన్ని ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సీమాంధ్ర పెట్టుబడిదారుల పాలనలో మగ్గిపోతున్న మన తెలంగాణ నేల విముక్తి కోసం పోరాడే అవకాశం పొందాం.ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న 811 టిఎంసిల జలాల్లో తెలంగాణకు 69శాతం దక్కాలి. కానీ అనాలోచితంగా చేసిన సంతకంతో 37శాతం అంటే 299 టిఎంసిలు మాత్రమే పొందగలిగాం.ఎపి 63 శాతం అంటే 512 టిఎంసిలు దక్కించుకుంది. మరోవైపు 299 టిఎంసిలను కూడా ఈ తొమ్మిదేళ్లలో ఏ సంవత్సరం పూర్తిగా వినియోగించుకోలేకపోయాం. అదే ఎపిలో నీటి వినియోగం కేటాయింపు మించి 647 టిఎంసిలుగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోలిస్తే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టు నీటి లిఫ్టింగ్ సామర్థ్యాన్ని కూడా రెండు టిఎంసిల నుంచి ఒక టిఎంసికి తగ్గించారు. ప్రాజెక్టులో 1,2 పంపులను మాత్రమే పూర్తి చేశారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ నివారణకు చేపట్టిన డిండి ప్రాజెక్టుది సైతం ఇదే పరిస్థితి. తుమ్మిళ్ల, గట్టు, తదితర ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడంపై కూడా శ్రద్ధ చూపలేదు. ఆర్డీఎస్‌ను పూర్తిగా వినియోగానికి తేలేదు. కల్వకుర్తి ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లు ఇవ్వకుండా చెరువులు, కుంటలు, ఇతర రిజర్వాయర్లకు నీటిని వదిలి నీళ్లు చూపిస్తూ జనాన్ని భ్రమల్లో ముంచుతున్నారు.ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు ఎక్కడివక్కడే ఉన్నాయి. తెలంగాణ రాకముందు చేపట్టిన కల్వకుర్తి (40 టిఎంసిలు), ఎస్ఎల్‌బిసి (40 టిఎంసిలు), నెట్టెంపాడు (25 టిఎంసిలు) ప్రాజెక్టులు పూర్తిచేయడంలో వినియోగించుకోలేకపోయింది. పాలమూరు-రంగారెడ్డి (90 టిఎంసిలు) డిండి (30 టిఎంసిలు) ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనులు చేయకపోయింది.పోతిరెడ్డిపాడు, ఇతర ప్రాజెక్టుల ద్వారా కేటాయించిన నీటిని మించి బేసిన్ ఆవల ఉన్న రాయలసీమకు అక్రమంగా తరలించుకునే ప్రయత్నంలో ఉందిఎపి. రాయలసీమలో 364 టిఎంసిల స్టోరేజీతో పలు రిజర్వాయర్లను నిర్మించుకుంది. పోతిరెడ్డిపాడు విస్తరణ (14 గేట్ల నుంచి 24 గేట్లుకు 40వేల నుండి 80వేల క్యూసెక్కు) రాయలసీమ లిఫ్ట్ (రోజుకు 3.0 టిఎంసిలు) ద్వారా రోజుకు 1100 టిఇఎంసిల కృష్ణాజలాలను తరలించే ప్రణాళికలు వేగంగా అమలవుతున్నాయి. ఈ తొమ్మిదేళ్లలో మన రాష్ట్రంలో కృష్ణానది ఒడ్డునున్న అన్ని ప్రాజెక్టులు కలిపి కూడా రోజుకు ఒక్క టిఎంసి మించి నీటిని తరలించే ఏర్పాట్లు చేసుకోలేదు. నీటి వినియోగంలో తెలంగాణ ఎంత వెనుకబడి ఉందో దీన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే దక్షిణ తెలంగాణ త్వరలోనే ఎడారిగా మారే ప్రమాదం ఉంది. హైదరాబాద్ తాగునీటికి కూడా నీటి కొరత ఏర్పడే ముప్పు ఉంది.

షాద్‌నగర్ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది.ఈ ప్రాజెక్టు 2015 జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో శంకుస్థాపన జరిగింది. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీ-డిజైన్‌చేసిన సంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథకప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయమూ విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్ ద్వారా కొయిల్‌సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈలిఫ్ట్ మూలంగా ఏడులక్షల నుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా.మహబూబ్‌నగర్‌లో 4,13,167ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375,నాగర్‌కర్నూల్‌లో 1,00,014,రంగారెడ్డిలో 3,63,900,నల్గొండలో 30వేలు,వనపర్తిలో 44వేలఎకరాలు ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టాభూమి 21375 ఎకరాలకు గాను 15,571 ఎకరాలు, ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్ప టివరకు 40వేల కోట్లు ఖర్చుపెట్టారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకారం రూ. 49,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోట్లు ఖర్చయింది. 2020-21లో రూ.800 కోట్లు వ్యయంచేశారు. మొత్తం ఇప్పటి దాకా రూ.5,672కోట్లు వ్యయంచేశారు. 2021-22లో రూ.960 కోట్లుఇచ్చారు.కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యంకాదని అంటున్నవారు లేకపోలేదు.కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేల కోట్లఅంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగులఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయ కట్టుకాలువ 103కిలోమీటర్ల దూరం పెరిగింది. పైగా శ్రీశైలంలో 840 అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు.యేడాదిలోరెండు, మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటిలభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం. అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నా యి. ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరు వస్తుంది. పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతర ప్రాజెక్టులనూ నింపు కోవచ్చు. అంచనావ్యయం కూడారూ. 40వేల కోట్లల్లో రూ. 10వేల కోట్లు తగ్గుతుంది కూడా. గతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను రీ-డిజైన్ చేయడం మూలనా రాష్ట్ర ప్రజలపై వేలకోట్లు అదనపు భారంపడే అవకాశముందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏ విధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగా నష్టం జరుగుతున్నది.వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదికే ఇందుకు సాక్ష్యం. ఆ రిపోర్టుల్లో శాస్త్రీయత లేదని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ దీనిపై సాగునీటిరంగ నిపుణులతో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం చేపట్టలేదు. బడ్జెట్‌లో కేటాయింపులే గాక ఆయా సంస్థల ద్వారా ప్రాజెక్టుల కోసంతెచ్చిన అప్పును లెక్కవేస్తే రూ.80వేలకోట్లు.మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి.నిర్మాణంలోనున్న ప్రాజెక్టుల కాలాన్ని పొడిగించకుండా నిర్దిష్ట సమయంలోగా పూర్తిచేసి రైతులు, ప్రభుత్వానికి ఆదాయం రాబట్టాల్సి ఉంది. 2003లో కృష్ణామిగులు జలాల పంపిణీ కోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ నియమించిన సంగతి తెలిసిందే. 2010లో ఆ ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పును వెలువరించింది. ఇది న్యాయసమ్మతంగా లేదని అప్పుడే తెలంగాణ ప్రభుత్వం చెప్పింది.2010లో ఎపి సుప్రీంకోర్టుకు వెళ్లింది. 2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది.సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకుంటే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కేంద్రం, ఆ సంగతిని విస్మరిస్తున్నది. కృష్ణాజలాల పంపిణీ కోసం కొత్త ట్రిబ్యునల్ నూ ఏర్పాటు చేయలేదు. ఇది పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 12.50 లక్షల ఎకరాలకు ఆయకట్టుగా స్థిరీకరించడం అనివార్యం. నిజాం నియంతృత్వ కబంధ హస్తాల నుంచి బయటపడ్డ తర్వాత హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు షాద్‌నగర్ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటువంటి నియోజక వర్గానికి అన్యాయం జరుగుతుంటే అందరూ మౌనంగా తిలకించడం కడుశోచనీయం. ఈ నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీల నుంచివెలువడే కాలుష్యంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.దానికితోడు ఈనీటి విషయంలోనూ అన్యాయం జరిగితే వారి ఇబ్బందులు అరణ్యరోదన అవ్వాల్సిందేనా? గత ప్రభుత్వాలు రూపొందించిన ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తయితే షాద్‌నగర్ నియోజకవర్గం సస్యశ్యామలంగా మారేది. ఇప్పటికైనా వచ్చే ప్రభుత్వాలు షాద్‌నగర్ ప్రజలు, రైతాంగం కోసం ఈ ప్రాజెక్టు పనులు అక్కడ కూడా చేపట్టాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్



## బలం పెంచుకుంటున్న కాషాయదళం

## అంతఃకలహాలతో కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో మూడింట బిజెపి జెండా ఎగురవేసింది. దీనితో పార్టీ ఇపుడు దేశంలోని 12 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నట్లు తేలింది. అలాగే కాంగ్రెస్ రెండో అతిపెద్ద జాతీయ పార్టీ ఇపుడు కేవలం మూడురాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నట్లయింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ ఓటమి తర్వాత పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య మూడుకు పడిపోయింది ఇక ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. జాతీయ పార్టీల్లో ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ మూడో పార్టీ అనే చెప్పాలి. బిజెపి కేంద్రంతోపాటు ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, గోవా, అస్సాం, త్రిపుర, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇపుడు మధ్య ప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా అధికారానికి వస్తోంది. దీనితో మొత్తం 12 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నట్లయింది. బిజెపి సొంతంగా 12 రాష్ట్రాల్లో ఉంటే కొన్ని ప్రభుత్వాల్లో మిత్రపక్షంగా కూడా ఉంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాల్లో అధికారంలో మిత్రపక్షంగా వ్యవహరిస్తోంది.

ఇపుడు కాంగ్రెస్ పార్టీపరంగా చూస్తే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణల్లో అధికార పగ్గాలు చేపట్టింది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అలాగే బీహార్, జార్ఖండ్, తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వాల్లో అధికార మిత్రపక్షంగాకూడా వనయవహరిస్తోంది. అయితే ప్రభుత్వంలో చేరలేదు. ఆమ్ ఆదీనమపార్టీపరంగాచూస్తే రెండు రానరష్ట్రాల్లో అధికారంలో ఉండటంతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ వాటా క్షీణించింది. ఉత్తర భారతంలో అతిపెద్దప్రతిపక్ష పార్టీగా వస్తోందని ఆప్ నేత జాస్మిన్‌షా ప్రకటించారు. భారత్‌లో ప్రస్తుతం ఆరుజాతీయ పార్టీలున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఐఎం, ఎనపిపి, ఆప్ పార్టీలుమాత్రమే ఉన్నాయి. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు ఎన్నికలకు వస్తాయి.

జమ్ముకాశ్మీర్‌కు సైతం ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లో అనేక మంది లోక్‌సభ ఎంపిలు కూడా పోటీచేయడంతో ఇపుడు లోక్‌సభా పరంగా వారి స్థానాలుకూడా ఖాళీ అవుతాయి. అయితే వచ్చే ఏడాదే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.



## హిందీబెల్ట్‌లో ఓటమి
## ఇండియా కూటమిపై ప్రభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని హిందీబెల్ట్‌లో కాంగ్రెస్‌పార్టీ ఓటమి ఇండియాకూటమిపై ప్రభావం చూపిస్తుందని పరిశీలకుల అంచనా. దీనితో కూటమిలో పార్టీ స్థితిగతులను పార్టీహోదాను మరోసారి ప్రభావితంచేస్తుంది. చివరినిమిషం వరకూ ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లు చేజిక్కించుకోగలమని భావించింది. మధ్యప్రదేశ్‌లో కూడా ఈసారి ఎలాగైనా గెలుస్తామని భావించింది. అయితే బిజెపిని వెన్నంటినడిచింది. ఫలితాల్లో మూడింట్లోను బిజెపి దూసుకుపోయింది. కేవలం తెలంగాణలో మాత్రమే పార్టీ విజయం సాధించి కొంత పేరునిలబెట్టింది. కూటమిలోని బెంగాల్ టిఎంసి అప్పుడే కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది.

టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ మాట్లాడుతూ ఇది బిజెపి విజయం అనడానికి వీలులేదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జమీందారి మనస్తత్వంనుంచి బయటకు రావాలని ఇతర సీనియర్ నాయకులు మమతా బెనర్జీ వంటి వారి అభిప్రాయాలు గౌరవించాల్సి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఓటమి, ఇండియా కూటమి ఓటమి కానేకాదని జనతాదళ్ సీనియర్ నాయకుడు కెసి త్యాగిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపికి పోటీ కాదన్నారు. పార్టీ తనకున్న సమస్యలనుంచి ముందు బైటపడాలన్నారు. ఈనెల 6వ తేదీ నిర్వహించనున్న సమావేశంలోనే పార్టీ వైఫల్యాలపై చర్చించాల్సి ఉంటుందన్నారు. పంటలన్నీ ఎండిపోయిన తర్వాత వర్షాలు వచ్చి ఉపయోగం ఏముంటుందని త్యాగిఅన్నారు.

ఎన్సీపి నేత శరద్ పవార్ మాట్లాడుతూ ఈ తీర్పు ఇండియా కూట మిపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలుసుకుంటున్నామని, క్షేత్ర స్థాయి వాస్తవాలపై చర్చిస్తామని అన్నారు. సమావేశం తర్వాతనే మాట్లాడతామన్నారు. రాహుల్ నిర్వహించిన భారత్‌జోడో యాత్రకు తెలంగాణలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

హిందీ బెల్ట్‌లో ఓటమిపైపార్టీ పునరాలోచన చేసుకోవాల్సి ఉంటుంది. కులగణన నిర్వహించాలన్న కూటమి డిమాండ్ కొంతమేర దెబ్బతీసిందనే చెప్పాలి. దీనివల్ల ఈపార్టీలు దళిత, గిరిజన వ్యతిరేకులన్న భావనను తీసుకువచ్చేందుకు బిజెపి కృషిచేసిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలోని ఫలితాలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లో బిజెపి తన స్థానాన్ని మెరుగుపరుచుకుందని కాంగ్రెస్ సీనియర్లు చెపుతున్నారు.

## ఓటమి తాత్కాలికమే!
### అన్నీ పరిష్కరిస్తాం.. మళ్లీ పగ్గాలుచేపడతాం: ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రంలో అధికార పగ్గాలుచేపడుతుంటే ఇప్పటికే అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలను చేజార్చుకుంది. రాజస్థాన్ పరంగా సిఎం అశోక్‌గెహ్లోత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్‌పార్టీ ఓటమికి అంతర్గత కుమ్ములాటలేనని చెప్పాలి. అదేవిధంగా ఛత్తీస్‌ఘర్ కూడ అదేపరిస్థితి రాష్ట్రంలో భూపేష్ భాగెల్‌కు డిప్యూటిసిఎం సింగ్‌దేవ్‌నుంచి ఎప్పుడూ తలనొప్పులే ఎదురయ్యాయి. ఇక మధ్యప్రదేశ్ పరంగా చూస్తే బిజెపి ఐదోసారి పాలనపగ్గాలు చేపడుతోంది. కాంగ్రెస్‌నుంచే అధికారాన్ని కైవసం చేసుకున్న మధ్యప్రదేశ్‌లో ఈసారి కష్టపడినా హస్తం పార్టీకి అవకాశం రాలేదు. ఇక తెలంగాణలో అయితే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ పునరాగమనం చేసింది. పార్టీ ఓటమి ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈమూడు రాష్ట్రాల్లో మా పార్టీ పనితీరు నిరాశకలిగించిందని, అయితే అన్ని సమస్యలను పరిష్కరించుకుని పార్టీని మరోసారి పటిష్టంచేసుకుంటూ ఈమూడు రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రాగలమని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్‌చేసారు.

## ఇప్పటికైనా మారండి.. లేదంటే
# ప్రజలే బుద్ధిచెబుతారు

**బిజెపి కేడర్‌తో జరిగిన సమావేశంలోప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** ఇప్పటికయినా మీ పద్ధతులు మార్చుకోండి లేదంటే ప్రజలు మీకు బుద్ధిచెపుతారు అని మోడీ విపక్షాలకు వార్నింగ్ ఇచ్చారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి గణనీయమైన విజయం సాధించిన అనంతరం బిజెపి కేంద్రకార్యాలయంలో పార్టీకేడర్‌ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అంతేకాకుండా ఇదే వేదికపైనుంచి విపక్షాలను హెచ్చరించారు. నేటి విజయం ఒక చరిత్రాత్మకమైనదని, అనూహ్యమైనదని సబ్‌కా సాథ్, సబ్‌కావికాస్ భావన అందరిలోను వచ్చిందని అన్నారు. భారత్ అభివృద్ధి నినాదం ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. నేటి మూడు రాష్ట్రాల విజయం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయానికి పునాదులు వేసిందని మోడీ అన్నారు. అణగారిన వర్గాల వాణి ఇపుడు స్వేచ్ఛగా వినిపిస్తుందని, నిజాయితీ, సుపరిపాలన గెలిచిందని మోడీ అన్నారు. నేటి విజయంతోనే ప్రజలు అవినీతి, బుజ్జగింపు, వంశపారంపర్య రాజకీయాలపట్ల ఏహ్యాభావంతో ఉన్నట్లు రుజువుచేసా యన్నారు. ఆదివారంనాటిఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, కూటమికి ఒక గుణపాఠం వంటివని అవినీతి వ్యతిరేక ప్రచారానికి భారీ మద్దతు లభించిందని, అవినీతి నేతలతో జతకట్టి ఎవరైతే వెళుతున్నారో వారందరికీ ఓటర్లు స్పష్టమైన హెచ్చరికలు జారీచేసారని ఎద్దేవాచేసారు. అలాగే దేశవ్యాప్త కులగణనపైనా మోడీ మండిపడ్డారు. 2024 ఎన్నికలకోసం మాత్రమే ఈ నినాదంతెచ్చారని, కులం ప్రాతిపదికన దేశాన్ని చీల్చేకుట్రలు చేసారన్నారు. నాకు కేవలం నాలుగే కులాలున్నాయని, మహిళ, యువత, రైతులు, నిరుపేదలు ఇవే తనముందున్న కులాలని చెపుతూ వచ్చానని ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్; ఛత్తీసఘర్ ప్రజలు బిజెపిపట్ల అభిమానం చూపించారని, తెలంగాణలో కూడా ప్రజలు బిజెపికి మరింతగా మద్దతు పలికారని అన్నారు. అలాగే తెలంగాణతో పార్టీకి తనకు ఉన్న అనుబంధం పటిష్టమైనదని, ఎవ్వరూ విడదీయరానిదని అన్నారు. బిజెపి ఈ రాష్ట్రంలో ప్రజలకోసం మరింతగా పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులు బిజెపికి గడచిన కొంతకాలంగా మద్దతునిస్తున్నారని,ఈ ఎన్నికల్లో ఆ మద్దతు మరింత పెరిగిందని ఇలాగే కొనసాగుతుందని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకోసం మరింతగా కృషిచేస్తామని ఆయన సోషల్‌మీడియాలో సందేశం ఇచ్చారు.

## 6న ఇండియా కూటమి
# కీలక భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌సహా మూడు రాష్ట్రాల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6న ఇండియా కూటమి భాగస్వాములతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ద్రవిడ మున్నేట్ర కజగం, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించనున్నట్లు సమాచారం. దేశంలో బిజెపిని ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి పేరుతో ప్రతి పక్షాలన్నీ ఏకమైన విషయం విదితమే. బీహార్ సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో మొదట భేటీ అయ్యారు. తర్వాత బెంగళూరులో జరిగిన సమావేశంలో ఇండియా కూటమిగా నామకరణం చేశారు.

# ఆ శాపమే కాంగ్రెస్‌ను ముంచేసింది

## కాంగ్రెస్ ఎంపి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్ ప్రకారం బిజెపి ఆధిక్యం కొనసాగుతోంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ వెనుకంజలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ ఎంపి, ప్రియాంకగాంధీ వాద్రా రాజకీయ సలహాదారు ఆచార్య ప్రమోద్ కృష్ణం కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన్‌ను వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీని ముంచేసిందన్నారు. గతంలో మహాత్మాగాంధీ బోధనలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని కార్ల్ మార్క్స్ సిద్ధాంతానికి మద్దతివ్వడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే శాపమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమి కాదు. కూల్చివేస్తామని ప్రకటించిన వారికి కాంగ్రెస్ మద్దతిస్తోంది. సెక్యులరిస్ట్ మహాత్మా గాంధీని అనుకరించే కాంగ్రెస్ పార్టీ, సనాతన్‌ని వ్యతిరేకించడం శాపం అని పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక మనస్తత్వం ఫలితమే ఇదని ప్రమోద్ కృష్ణం పేర్కొన్నారు. కాంగ్రెస్ మతాన్ని అగౌరవ పరిచింది. సనాతన్ శాపం కారణంగా తాము ఓడిపోయాం అంటూ ట్వీట్‌లో ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. భావాన్ని తెలియజేశాడు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మెజారిటీ మార్క్ దాటేసిన బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమంటూ బిజెపి సంబరాలు చేసుకుంటోంది.

దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రెండ్ ఈసారి కూడా రిపీట్ అయింది. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కాదని బిజెపికి ప్రజలు పట్టం కట్టినట్లు కనిపిస్తోంది. 2018లో రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించి వసంధరా రాజే ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోకి నెట్టింది. అశోక్ గెహ్లోత్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించి, అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని బిజెపి చూస్తోంది. బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థికంటే 53,193 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించారు. దీంతో తమ నేత మళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె విధేయులు కోరుకుంటున్నారు. బిజెపి ఎంపి దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుంబానికి చెందిన కుమారి కూడా సిఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోడీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు.

## సిఎం పదవికి గెహ్లాట్ రాజీనామా



**జైపూర్, డిసెంబరు 3:** రాజస్థాన్‌లో ఫలితాలు తారుమారుకావడం, అధికారపగ్గాలుచేపట్టే మెజార్టీ స్థానాలు బిజెపి పరం కావడంతో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ తనపదవికి రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలిసి అందచేసారు. మూడొంతులమెజార్టీతో బిజెపి అధికారపగ్గాలు చేపట్టేందుకు సిద్ధం అవుతోంది. పార్టీ ఘోరపరాజయానికి రాజస్థాన్ పార్టీలో ఉన్న అంతఃకలహాలేనని చెప్పకతప్పదు. ఇప్పటివరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగిన అశోక్ గెహ్లోత్ తన రాజీనామాలేఖను గవర్నర్ మిశ్రాకు అందచేసారు. మొత్తం 199 స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో బిజెపి 114 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ 70 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఇతరులు ఏకంగా 14 స్థానాల్లో గెలిచి తమ సత్తా చూపించారు.

## నా ఎత్తుపై వ్యాఖ్యలుచేసిన వారికి
# ప్రజలే జవాబు చెప్పారు
### ప్రియాంక వ్యాఖ్యలపై జ్యోతిరాదిత్య సింధియా



**భోపాల్, డిసెంబరు 3:** మధ్యప్రదేశ్‌లో బిజెపి ఐదోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంపై పార్టీ శ్రేణులు సంబరాలుచేసుకుంటున్నాయి. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి బిజెపిలోకి వచ్చికేంద్రమంత్రి అయిన గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య సింధియాపై ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలకు సింధియా గట్టి కౌంటర్ ఇచ్చారు. సింధియాపై ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ పొట్టివాడయిన సింధియాతో ఉత్తరప్రదేశ్‌లోకలిసి పనిచేసానని, పొట్టివాడే కానీ మరింతఅహంకారమని వాభాయ్ వాఅని వ్యాఖ్యలు చేసారు. కార్యకర్తలు ఎవరయినా ఆయనవద్దకువెళ్లాలంటే ముందు మహరాజ్ అని సంభోదించాలని లేదంటే వారి సమస్యలను అసలు పట్టించుకోరని, పరిష్కారం కానేకావన్నారు.

రాజరిక సాంప్రదాయాలనే సింధియా కొనసాగిస్తున్నారని, బ్రిటిష్ పాలనలో 1857 తిరుగుబాటులో ఇదే కుటుంబం బ్రిటిష్ వారి పంచన చేరిందని ఆమె విమర్శలుచేసారు. తిరిగి అదేవిధంగా సింధియా 2020లో కమల్‌నాథ్ ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని కూల్చారని, పార్టీకి ద్రోహంచేసారని ఆమె అన్నారు. అందుకుగాను ఆయనకు ఆపార్టీ కేంద్ర మంత్రిపదవి, రాజ్యసభ సభ్యత్వం ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సింధియా స్పందించారు. ముందునుంచి కూడా తాను బిజెపి గెలుస్తుందని చెపుతూనే ఉన్నానని, గ్వాలియర్ మాల్వాప్రాంతంలో ప్రజలు బిజెపికే పట్టం కట్టారని, కొందరు నా ఎత్తుపై వ్యాఖ్యలు చేసారని, ఇపుడు తమ ప్రాంతప్రజలు ఇచ్చిన తీర్పుతో గ్వాలియర్ మాల్వాప్రజలు ఎంత ఎత్తయిన వారో తెలుస్తుందని ఎద్దేవాచేసారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలువల్లనే రాష్ట్రంలో ఐదోసారి ప్రజలు శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పట్టం కట్టారని గుర్తుచేసారు. గడచిన మూడేళ్లుగా తనను వెంటాడుతున్న అడ్డంకులన్నింటినీ అధిగమించానని ఇక రాష్ట్రంలో బిజెపి జనరంజక పాలన అందించగలదని అన్నారు.

# లోక్‌సభ ఎన్నికలపై బిజెపి ఫోకస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** హిందీ బెల్ట్‌లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకోవడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ మరింత బలోపేతం అవుతున్నదన్న సంకేతాలు బిజెపి కేడర్‌లోకి బలంగా పోయాయి. నాలుగు రాష్ట్రాల్లో మూడింటిని బిజెపి గెలుచుకోగా తెలంగాణ మాత్రం కాంగ్రెస్ కైవసంచేసుకుంది. బిజెపి విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాపులారిటీ, ఆయన చరిష్మాయే కీలకం అని చెప్పాలి. హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రాల్లో పార్టీకి బలమైన స్థానిక నాయకులు లేదా సిఎం అభ్యర్థులు లేరు. అయినా బిజెపి గెలిచింది. అది కేవలం మోడీ వల్లనే అని చెప్పాల్సిందే. 2019లో 225 లోక్‌సభ స్థానాలకు గాను 177 స్థానాలను బిజెపి గెలిచిన హిందీ బెల్ట్‌లో బిజెపి ఆధిపత్యం సవాలుచేయడంలో కాంగ్రెస్ విఫలం అయింది. ఈ రాష్ట్రాల్లో అధికార వ్యతిరేక సెంటిమెంట్ లేదా రైతుల నిరసనలను కాంగ్రెస్ వినియోగించుకోలేకపోయింది. ఓటర్లను సమీకరించడంలోను, అంతర్గత సమస్యలను అధిగమించడంలో బిజెపి సంస్థాగత బలం కేడర్‌బేస్ స్పష్టంగా ఉంది. ఎంపిలో జాతీయ స్థాయి నేతలను నిలపడం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో సీఎంలను మారనచడం వంటి వ్యూహాత్మక ఎత్తుగడలను కూడా పార్టీ చేపట్టింది. రెండు దశాబ్దాలుగా పార్టీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ బిజెపికి కంచుకోటగా మారింది. 2022లో కర్ణాటక ఓటమి తర్వాత మధ్యప్రదేశ్‌లో బిజెపిపనితీరు మరింతగా మెరుగుపడి విజయం వైపు పరుగులు తీసింది. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోనికి తీసుకుంటే రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన పిలుపు ఇవ్వడం వల్ల ఒరిగిందేమీలేదు. ఆయన పిలుపు ఓటర్లను బిజెపి పార్టీనుంచి ప్రజలను దూరం చేయలేకపోయింది. బిజెపి తన ఒబిసిస్థావరం కాపాడుకోగలిగింది. ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్‌లలో ఒబిసి ఆధిక్యత ఉన్న చాలా స్థానాలను గెలుచుకుంది. బిజెపి గిరిజన ప్రజల ఓట్లను కూడా పొందింది. ఈ రాష్ట్రాల్లో రిజర్వు అయిన ఎస్టీ స్థానాలను గెలుచుకుంది. రెండుదశాబ్దాల అధికారవ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగిపొందలేకపోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒకకీలకముఖ్యమంత్రిని కోల్పోయింది..కర్ణాటక, తెలంగాణల్లో గెలవడంద్వారా కాంగ్రెస్ దక్షిణాదిలో పుంజుకుంది. దక్షిణభారతదేశంలో కాంగ్రెస్‌కు బలమైన పునాది ఉంది. అయితే ఉత్తర భారతావనిలో బిజెపి తన సత్తా చాటుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే పునర్విభజనవంటి అంశాలపై జాతీయ చర్చలనుప్రభావితం చేయవచ్చు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పురుషులకంటే 18.3 లక్షల ఓట్లతో మహిళా ఓటర్లు కీలకపాత్ర పోషించారు. ప్రత్యక్ష నగదు బదలీని అందించే లాడ్లీ బెహనా వంటి పథకాలకు వారు ఆకర్షితులయ్యారు. ఉత్తరభారతంలో 2014నుంచి మహిళా ఓటర్లు బిజెపికి విధేయత చూపించారు. దీనితో సాంప్రదాయ రాజకీయాల దిశను మార్చింది. కొత్త తరగతి లబ్దిదారులను సృష్టించింది. కొన్ని రాష్ట్రాల్లో ఓడినప్పటికీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన పార్టీగా మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విజయంతో సంబరాలు చేసుకుంటున్నా సవాళ్లు ఎదుర్కొనక తప్పదు.

## యుద్ధం అనంతరం సరిహద్దుల్లో భద్రతా చర్యలకు ఇజ్రాయెల్ ప్రతిపాదనలు



**జెరూసలేం, డిసెంబరు 3:** భవిష్యత్తులో ఉగ్రవాదుల నుంచి తమ ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఉండాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఇందుకోసం సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు ఇజ్రాయెల్ తెలియజేసింది. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. యుద్ధం ముగిసిన తర్వాత ఉగ్రవాదుల నుంచి మళ్లీ తమ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా దాడులను నిరోధించేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకోసం గాజా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు తెలియజేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సీనియర్ సలహాదారుడు మార్క్ రెగెవ్ మీడియాకు వెల్లడించారు.

అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు సరిహద్దును దాటుకుని ఇజ్రాయెల్‌లో ప్రవేశించి ప్రజలపై మారణహోమం జరిపిన విషయం తెలిసిందే. 'సరిహద్దులను దాటుకుని హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి ప్రజలను చంపారు. యుద్ధం ముగిసిన తర్వాత భవిష్యత్తులో ఉగ్రవాదులనుంచి మా ప్రజలకు ఎలాంటి ముప్పు కలగకుండా ఉండాలని కోరుకుంటున్నాం. అందుకోసం యుద్ధం ముగియగానే గాజా సరిహద్దుల నుంచి హమాస్‌ను తొలగించి.. దాడులను నిరోధించేలా ఆ ప్రాంతంలో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలి. గాజా సరిహద్దులో పాలస్తీనా వైపుగా కట్టుదిట్టమైన భద్రతా బఫర్‌జోన్లను ఏర్పాటు చేయాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఈ విషయంలో అరబ్ దేశాలతో భాగస్వామ్య పంచుకుంటాం' అని మార్క్ రెగెవ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది.





హరీశ్‌రావు - బిఆర్‌ఎస్


ప్రభాకర్‌రెడ్డి - బిఆర్‌ఎస్


పొన్నం ప్రభాకర్ - కాంగ్రెస్

# సిద్దిపేట జిల్లాలో కారుదే జోరు

## 3 స్థానాలను కైవసం చేసుకున్న బిఆర్‌ఎస్ అభ్యర్థులు

## హుస్నాబాద్‌ను కైవసం చేసుకున్న కాంగ్రెస్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో కారు హవానే జోరుగా సాగింది. హుస్నాబాద్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది.

సిద్దిపేట పట్టణ శివారు ఇందూరు ఇంజినీరింగ్ కాలేజీలో ఆదివారం నిర్వహించిన కౌంటింగ్‌లో ప్రతి రౌండ్‌లో హుస్నాబాద్ మిన హాయించి బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఆధిక్యతను చాటుకుంటూ వచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్ అభ్య ర్థులు ప్రత్యర్థులను మట్టికరిపించి విజయకేతనం ఎగురవేశారు. హు స్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 18,472 మెజార్టీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి హరీశ్‌రావు 81,620 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దుబ్బాకలో బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి 53,707 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. గజ్వేల్ కెసిఆర్ 45, 283 మెజార్టీతో గెలుపొందారు. సిద్దిపేటలో హరీశ్‌రావు 1,04,109 ఓట్లు సాధించి సమీప కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణపై 81,620 మెజార్టీతో గెలుపొందారు. అలాగే హుస్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 99,769 ఓట్లు సాధించి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్‌కుమార్‌పై 18,472 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దుబ్బాకలో బిఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి 97,451 ఓట్లు సాధించి సమీప బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుపై 53,707 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ లక్షా 11 వేల 244 ఓట్లు సాధించి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 45,283 ఓట్ల మెజార్టీతో మూడోసారి ఘనవిజయం సాధించారు. మొత్తం మీద జిల్లాలో మూడుస్థానాల్లో కారు హవా జోరుగా సాగడంతో ప్రత్యర్థులు మట్టికరిచారు.

# డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ వేటు

## అదనపు డిజిలు సంజయ్‌కుమార్‌జైన్, మహేష్ భగవత్‌కు నోటీసులు

## ఇన్‌ఛార్జి డిజిపిగా రవిగుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ ఆదివారం నాడు పోలీసు శాఖకు ఎన్నికల కమిషన్ పెద్ద ఝులక్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలిసినందుకు డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. డిజిపిపై సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలువడిన ఈ ఆదేశాలు పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటుకు సంబంధించి భద్రతాపరమైన ఏర్పాట్లలో డిజిపి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు నిమగ్న మై వున్న తరుణంలో ఎన్నికల కమిషన్ డిజిపిని సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఆదేశాలు ఉన్నతాధికారులను షాక్‌కు గురిచేశాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సంఘం పోలీ సు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా డిజిపిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఇదే సమయంలో డిజిపితో పాటు రేవంత్ రెడ్డిని కలిసిన శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌లకు తాఖీదులు జారీ చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పలువురు పోలీసు అధికారులను ఎన్నికల సంఘం బదలీ చేయడం, కొందరి ని సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక ఉన్న పళంగా విధుల నుంచి తప్పించినవారిలో నాటి సిటీకొత్వాల్ ఆనంద్ వున్నారు. ఆయన తోపాటు పలు జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు వున్నారు. ఇలా బదిలీ అయిన వారిలో ఆనంద్‌కు ఇప్పటి వరకు పోస్టింగ్ లభించ లేదు. ఇక పోలింగ్‌కు ఒక్క రోజు ముందు హైదరాబాద్ లోని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటే శ్వర్లు నాయక్‌తో పాటు చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ లను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం సంచలనం రే పింది.

### ఇన్‌ఛార్జి డిజిపిగా రవిగుప్తా బాధ్యతల స్వీకరణ

ఇదిలా వుండగా రాష్ట్ర ఇన్‌ఛార్జి డిజిపిగా విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా వున్న రవిగుప్తా ఆదివారంరాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ సస్పెండ్ చేయడం తెలిసిందే. ఆదివారం సాయంత్రం డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ సస్పెండ్ చేయడం సంచలన ం రేపగా ఆయన స్థానంలో సీనియర్లుగా వున్న వారి పేర్లను సూచించాలని ఎన్నికల సంఘం రాష్ట్ర సర్కారును కోరింది. ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కా రు 1990 బ్యాచ్‌కు చెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తా, 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌ల పేర్లను సూచిస్తూ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. వీరిలో అందరికంటే సీ నియర్‌గా వున్న రవిగుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం సూచించడంతో ఆ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఇంఛార్జి డిజిపి గా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే రవి గుప్తా డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ అధికారులు వు న్నారు. రాష్ట్ర సర్కారు కొత్త డిజిపిని ఎంపిక చేసే వరకు రవి గుప్తా ఇంఛార్జి డిజిపిగా వుంటారు.

# సిరిసిల్ల నియోజకవర్గంలో కెటిఆర్ విజయం

## వేములవాడలో కాంగ్రెస్ అభ్యర్థి ఆదిశ్రీనివాస్ గెలుపు


కెటిఆర్ - బిఆర్‌ఎస్


ఆది శ్రీనివాస్ - కాంగ్రెస్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఓట్ల లెక్కిం పులో ఒకటి బిఆర్‌ఎస్ గెలుచుకోగా మరొకటి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బిఆర్‌ఎస్ అభ్యర్థి కల్వ కుంట్ల తారకరామారావు, వేములవాడ నియో జకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీని వాస్ గెలుపొందారు. సిరిసిల్లలో కెటిఆర్ 29,687 ఓట్లతో విజయం సాధించగా, వేములవాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీని వాస్ 14,581 ఓట్ల తో గెలు పొందారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి చల్మెడ లక్ష్మి నర సింహారావుపై వి జయం సాధిం చారు. ఆది శ్రీనివాస్‌కు 71,451 ఓట్లు, బిఆర్‌ఎస్ లక్ష్మి నరసింహారావుకు 56,780, బిజెపి చెన్నమనేని వికాస్‌రావుకు 29,533 ఓట్లు వచ్చాయి.

సిరిసిల్లలో బిఆర్‌ఎస్ అభ్యర్థి కెటిఆర్ సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డిపై విజయం సాదించారు. బిఆర్‌ఎస్ అభ్యర్థి కెటిఆర్‌కు 89,244 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి 59,557, బిజెపి అభ్యర్థి రాణి రుద్రమకు 18,328 ఓట్లు, బిఎస్పీ పిట్టల భూమేష్‌కు 7585 ఓట్లు వచ్చాయి. సిరిసిల్లలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల్లో ప్రబావం చూపిస్తాడని అనుకున్నప్పటికి కేవలం ఆయనకు 2536 ఓట్లు వచ్చాయి.


సీతక్క - కాంగ్రెస్

# ములుగులో సీతక్క ఘన విజయం

## 33,700 భారీ మెజార్టీతో గెలుపు

**ములుగు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క ఘనవిజయం సాధించారు. ప్రతిపక్షం హోదాలో నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసిన దనసరి అనసూయ అలియాస్ సీతక్కను నియోజకవర్గ ప్రజలు 33,700 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారు. సీతక్క గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ములుగుతో పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌లో అన్ని రౌండ్లలో కలిపి మొత్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు 1,00,909 ఓట్లు రాగా, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతికి 68,327 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు, బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి కంటే 33,700 మెజార్టీ వచ్చింది.

# బిఎస్‌పి ఓటమి నిరుత్సాహపరిచింది

## రేవంత్‌రెడ్డికి అభినందనలు: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరుత్సాహ పరిచాయని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో పార్టీకి ఎదురైన ఒడిదుడుకులను చక్కదిద్దుకుని రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాల కోసం రాత్రింబవళ్లు శ్రమించిన బీఎస్పీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో బహుజనవాదాన్ని గడప గడపకు తీసుకొని వెళ్లి పేదలకు గొంతుకగా ఉండటమే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తెలంగాణలో చారిత్రక విజయం సాధించేందుకు కాంగ్రెసన పార్టీని ముందుండి నడిపించిన టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలుపుతూ సిర్పూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ హరీష్ బాబుగారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఈ విజయం అమరవీరులకు అంకితం

## టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ పదేళ్ల నియంత పాలనకు చరమగీతం పాడారని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ విజయం తెలంగాణ అమర వీరులకు అంకితమని పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన అనంతరం ఆయన గన్‌పార్క్ అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారనీ, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందనీ, ప్రజాబద్ధంగా పాలన సాగిస్తుందన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు.


పరిగి ఎమ్మెల్యేగా ధ్రువీకరణ పత్రం తీసుకుంటున్న రామ్మోహన్‌రెడ్డి

# పరిగిలో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి విజయం

**పరిగి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** పరిగిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి ఘనవిజయం సాధించారు.తమ సమీప బిఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిపై 22వేల 481 మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డికి 96వేల 284 ఓట్లు రాగా బీఆర్‌ఎస్ అభ్యర్థి మహేష్‌రెడ్డికి 73వేల 803 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటికి 16వేల 118 ఓట్లు వచ్చాయి.

# ఓరుగల్లులో కాంగ్రెస్ జోరు.. కారు బేజారు

## ఓటమిపాలైన రాజకీయ ఉద్దండులు

## కాంగ్రెస్‌కు పది స్థానాలు.. బిఆర్‌ఎస్‌కు రెండు

## తూర్పులో మూడో స్థానానికి పరిమితమైన బిఆర్‌ఎస్

## ఓటమిపాలైన పార్టీ ఫిరాయింపుదారుడు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగా మూడోసారి జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ఉద్యమాల ఖిల్లా, పోరుగల్లు అయినా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జోరుకొనసాగగా కారు బేజారైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 స్థానాలు ఉండగా పది నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా బిఆర్‌ఎస్ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది. చారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లులో అనూహ్య రీతిలో పూర్వ వైభవాన్ని హస్తం దక్కించుకొని హస్తగతమైంది. మంత్రి ఎర్రబెల్లితో సహా సీనియర్ ఎమ్మెల్యేలు, రాజకీయ ఉద్దండులు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి పాలైనారు. శ్రీమితి సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫేస్టోను ప్రజలు నమ్మి హామీలు నెరవేర్చని బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఓరుగల్లు ప్రజలు ఓటమిని చవిచూపించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఫలితాల సరళిని పరిశీలిస్తే మంత్రి ఎర్రబెల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి మంత్రి ఎర్రబెల్లిపై 47132 ఓట్లతో భారీ మెజార్టీ సాధించి అతిచిన్న వయస్సులో రాజకీయ ఉద్దండుడైన ఎర్రబెల్లిపై ఘన విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ రికార్డు సృష్టించింది. అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత నాలుగు పర్యాయాలు ఓటమి ఎరగని బీసీ నేతగా పేరున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ బిఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి 15337 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి కొండా సురేఖ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుపై 15043 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించగా బిఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ మూడో స్థానానికి పరిమితమయ్యాడు.. అదేవిధంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ దక్కించుకొని పరకాల బిఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై 7941 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు బిఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిపై 51975 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాలుమోపపోతున్నారు. అదేవిధంగా ములుగు నియోజకవర్గం దనసరి సీతక్క బిఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై 33700 మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ నాయకులు దొంతి మాధవరెడ్డి బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై 18889 ఓట్లతో విజయం సాధించారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్. నాగరాజు, బిఆర్‌ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్‌పై 20027 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. ఇతను విశ్రాంత ఐపీఎస్‌గా రిటైర్ అయి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరి సీనియర్ ఎమ్మెల్యే అయిన ఆరూరి రమేష్‌ను ఓడించి రికార్డు సృష్టించి నూతనంగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా మహబూబా బాద్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ 50171 ఓట్ల పైచిలుకుతో గెలుపొంది మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ ఉద్దండుడు ఓటమి ఎరుగని నేతగా పేరున్న డోర్నకల్ బిఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ 40438 ఓట్లతో గెలుపొంది కొత్తగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. కాగా జనగామాలో బిఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై 16418 ఓట్లతో విజయం సాధించారు. సీనియర్ రాజకీయ నేత మాజీ డిప్యూటి సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరపై 8233 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా ఈ ఎన్నికల ఫలితాల్లో ఓరుగల్లు హస్తగతం కాగా కాంగ్రెస్ జోరు కొనసాగి కారు పార్టీ బేజారైంది. కాగా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫేస్టోను ప్రజలు గులాభి పార్టీకి గుణపాఠం చెప్పారు. ఎందరో రాజకీయ ఉద్దండులుగా పేరొందిన వరుస విజయాలను నమోదు చేసిన నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. కాగా 2018లో భూపాలపల్లి నుండి కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ పిరాయించి బిఆర్‌ఎస్‌లో చేరిన వెంకట రమణా రెడ్డికి ఈ సారి భూపాలపల్లిజయశంకర్ జిల్లా ప్రజలు గట్టి గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించారు.

### కాంగ్రెస్ శ్రేణుల్లో కథనోత్సవం బిఆర్‌ఎస్‌లో నైరాశ్యం..

కాగా గత రెండు పర్యాయాలు ఓరుగల్లులో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ శ్రేణులుపది మంది బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఓటమి పాలవ్వడంతో ఊహించని పరిణామాలకు బిఆర్‌ఎస్ అభ్యర్థులు కంగుతిన్నారు. కాగా గెలుపొందిన పది నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల అనుచరులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# పిన్న వయసులో భారీ విజయాలు

## 30 యేళ్లలోపు వయసులోనే

## రోహిత్, యశస్విని, పర్ణిక జయకేతనం

## అతిఎక్కువ వయసున్న వ్యక్తిగా పోచారం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** నిండా 30 యేళ్లు లేవు...అయినా ఎన్నికల బరిలోకి దిగిన తొలిసారే ప్రత్యర్థులను మట్టి కరిపించారు. ఆది వారం వెల్లడైన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాజకీయాలతో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేకపోయినా తొలి ఎన్నికల్లోనే సత్తా చాటి విజయ దుందుభి మోగించారు. మెదక్‌లో మైనంపల్లి రోహిత్ రావు, పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి, నారాయణపేటలో చిట్టెం పర్ణికారెడ్డి జయకేతనం ఎగుర వేశారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన 26 ఏళ్ల యశస్వినిరెడ్డి సమీప బీఆర్‌ఎస్ ప్రత్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుపై ఘన విజయం సాధించారు. 2018లో బీటెక్ పూర్తి చేసిన ఆమె వివాహానంతరం అమెరికాకు వెళ్లిపోయారు. అక్కడ కొంతకాలం స్థిరాస్థి వ్యాపారం చేసి ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విదేశాల నుంచి తిరిగి వచ్చారు. అంతకు ముందు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించగా, ఆమె భారత పౌరసత్వం కోసం చేసిన దరఖాస్తు ముందుకు కదలకపోవడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఆమె స్థానంలో కోడలు యశస్విని రెడ్డికి అవకాశం దక్కింది. మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన 26 ఏళ్ల మైనంపల్లి రోహిత్ బీఆరెస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డిపై ఘన విజయం సాధించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడైన రోహిత్ రావు మేడ్చల్‌లోని మెడిసిటీ వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి రెండు గోల్డ్‌మెడల్స్ సైతం సాధించారు. హైదరా బాద్‌లో వైద్యుడిగా ఉంటూనే స్వచ్ఛంద సంస్థ పేరిట సేవలందించారు. మెదక్ నుంచి బీఆర్‌ఎస్ టికెట్ ఇప్పించాలని తండ్రి తీవ్రంగా ప్రయత్నించి చివరకు తండ్రీ కొడుకు లిద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. కోరుకున్న విధంగా హన్మంతరావు మల్కాజ్‌గిరి నుంచి రోహిత్ మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేయగా రోహిత్ 9 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. నారాయణపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన 30 ఏళ్ల చిట్టెం పర్ణికా రెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాజేందర్ రెడ్డిపై 7950 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ప్రస్తుతం వైద్య విద్యలో పీజీ రేడియాలజిస్ట్ చేస్తున్న పర్ణికా రెడ్డి తాత చిట్టెం నర్సి రెడ్డి మక్తల్ ఎమ్మెల్యేగా, తండ్రి వెంకటేశ్వర్ రెడ్డి పిసిసి సభ్యుడిగా పని చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ ఎన్నికల్లో పర్ణికకు అవకాశం ఇచ్చింది. పర్ణిక తల్లి లక్ష్మి పౌరసరఫరాల శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్నారు. బీజేపీ నేత, మాజీ మంత్రి డీకే అరుణ పర్ణికకు మేనత్త కావడం విశేషం. కాగా ఈసారి విజయం సాధించిన వారిలో ఎక్కువ వయ సున్న వ్యక్తిగా ప్రస్తుత స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి నిలిచారు.

# ఖమ్మంలో 10కి 9 స్థానాలు కాంగ్రెస్ కైవసం

## పాలేరు, ఇల్లందులో భారీ మెజారిటీ

## భద్రాచలంలో బిఆర్‌ఎస్ విజయం

**ప్రభాతవార్త, ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. 10కి 9 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. భద్రా చలం మినహా అన్ని స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 56 వేల మెజార్టీ రాగా, ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావుకు 50 వేల ఓట్ల మెజార్టీ సాధించారు. మధిరలో మల్లు భట్టి విక్రమార్కకు 33 వేల మెజార్టీ రాగా, ఇల్లందులో 57 వేల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య ఘన విజయం సాధించారు. అశ్వారావుపేటలో జారె ఆది నారాయణకు 28వేల ఓట్ల మెజార్టీ రాగా, పినపాకలో పాయం వెంకటే శ్వర్లుకు 34 వేల ఓట్ల మెజార్టీ వచ్చింది. వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ 33 వేల మెజార్టీ రాగా, కొత్తగూడెంలో కాంగ్రెస్ బలపరి చిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26 వేల మెజార్టీతో గెలుపొందారు.

గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కేవలం ఖమ్మం అసెంబ్లీ స్థానంలోనే బీఆర్‌ఎస్ విజయం సాధించగా, ప్రస్తుత ఎన్నికల్లోనూ భద్రాచలం మాత్రమే గెలచి గత ఫలితాలను పునరావృతం చేసుకున్నట్లయింది. కాగా ఉమ్మడి జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్‌కు విజయవకాశాలు ఉంటాయని అందరూ భావించి నప్పటికీ సిట్టింగ్‌లకే తిరిగి సీట్లు కేటాయించిన ఫలితంగా ఇంతటి ఘోర పరజయాన్ని మూట గట్టుకుంది. కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ భ్యర్థి వనమా వెంకటేశ్వరరావు మూడవ స్థానానికి పరిమితం కాగా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు సిపిఐ అభ్యర్థి కూనంనేనికి గట్టి పోటీ ఇచ్చారు.

ప్రధానంగా ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుల నడుమ పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉంటుందని అందరూ భావించినప్పటికీ ఊహించని విధంగా తుమ్మల 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం హస్తం హవాకు అద్దం పడుతుంది. అదలా ఉండగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొంది బీఆర్ ఎస్‌లో చేరిన రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు,బానోతు హరిప్రి య, కందాళ ఉపేందర్‌రెడ్డిను ఈ ఎన్నికల్లో ఓటమి చవిచూడటం సర్వత్రా చర్చానీయాంశం అయింది.

## రేవంత్‌రెడ్డికి సినీప్రముఖుల శుభాకాంక్షలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన దృష్ట్యా తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు టిపిసిసి చీఫ్ రేవంతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తెలంగాణలో వెలువడిన ఎన్నికల ఫలితాలపై దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, విజయశాంతి తదితరులు స్పందించారు. రామ్‌గోపాల్ వర్మ స్పందిస్తూ 'హేయ్ రాహుల్‌గాంధీజీ, సోనియా గాంధీజీ.. సుదీర్ఘ కాలంలో తొలిసారిగా నాకు కాంగ్రెస్ పార్టీపై విపరీతమైన గౌరవం కలుగుతుంది. ఎందుకంటే రేవంత్‌రెడ్డి తెలంగాణకు ముఖ్యమంత్రి కాబోతున్నారు కాబట్టి' అంటూ పోస్ట్ చేశారు. మరోవైపు రేవంత్‌రెడ్డితో దిగిన ఫొటోను ఈ సందర్భంగా పోస్ట్‌చేసి, తెలంగాణ సిఎం కింగ్ రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. అలాగే తెలంగాణకు మంచి రోజులు వచ్చాయని సినీనటి విజయశాంతి ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి అభినందనలు

### బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి ముందుండి నడిపించి అధికారంలోకి తీసుకువచ్చిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఓ ప్రకటనలో అభినందించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టగానే బిసిలకు మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను త్వరగా నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 20నుంచి 42 శాతంకు పెంచాలని, విద్యాఉద్యోగాల రిజర్వేషన్లను 25శాతం నుంచి 52శాతంకు పెంచాలన్నారు. అలాగే కులగణన చేపట్టి ప్రతికులానికి ఒకకార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించి ధర్నాలు, ర్యాలీలు, బహిరంగసభలకు అనుమతించాలని కృష్ణయ్య పేర్కొన్నారు.

## గజ్వేల్, కామారెడ్డి, హుజురాబాద్‌లో తప్పిన ఉపఎన్నిక

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్ల ఇచ్చిన తీర్పుతో ఉప ఎన్నిక తప్పింది. గజ్వేల్, కామారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గాలలో ఉప ఎన్నిక వస్తుందని అందరూ భావించారు. కానీ ఓటర్లు ఇచ్చిన విలక్షణ తీర్పుతో ఉప ఎన్నిక తప్పింది. ఈ మూడు నియోజకవర్గాలలో ముగ్గురు ప్రధాన పార్టీలకు సంబంధించి నేతలు పోటీకి దిగారు. దీంతో ఈ ప్రాంతాలలో మళ్లీ ఉప ఎన్నికలు వస్తాయని అందరూ భావించారు. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ఇక్కడ బరిలోకి దిగా హోరాహోరిగా ప్రచారం నిర్వహించారు. ఒక్కొక్క అభ్యర్థి రెండు ప్రాంతాలలో నిలవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఒక వ్యక్తి రెండు చోట్ల పోటీ చేసేందుకు వీలుంటుంది. ఒక వేళ గెలిస్తే ఆ రెండు చోట్ల ఎమ్మెల్యేగా కొనసాగడం కుదరదు. ఏదోక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. అప్పుడు ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు అవకాశం ఉంటుంది. కానీ ఓటర్లు ఇచ్చిన తీర్పుతో ఉప ఎన్నికలు రాలేదు.
గజ్వేల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సిఎం కెసిఆర్ ఈ సారి రెండు చోట్ల పోటీ చేశారు. గజ్వేల్‌తో పాటు కామారెడ్డిని ఎంచుకున్నారు. మరోవైపు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిసైతం తన నియోజకవర్గంతో పాటు కామారెడ్డిలో బరిలోకి దిగారు. బిజెపి తరుపున కాటపల్లి వెంకట రమణారెడ్డి సైతం పోటీచేశారు. చివరకు కాటపల్లి రమణారెడ్డి గెలుపొందారు. అదేవిధంగా మరోవైపు ఈటల రాజేందర్ రెండు చోట్ల పోటీచేశారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 8 చోట్ల కాంగ్రెస్, 5 చోట్ల బిఆర్ఎస్ గెలుపు




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 అసెబ్లీ స్థానాలకు గాను 8 స్థానాలు కాగ్రెస్ కైసం చేసుకోగా, 5 స్థానాలు బిఆర్ఎస్ కైవసం చేసుకోగా బిజెపి మాత్రం ఒక్క సీటు కూడ గెలుచుకోలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల కమీష్ నోటిఫికేష్ విడుదల చేసిన నాటినుండి అయా పార్టీల అభ్యర్థులు టికెట్లకై పోరాడి సాదించుకున్నారు. టికెట్లు పోందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటినుండి కాలుగు బట్ట కట్టకుండా ప్రచారాలు నిర్వహించారు. ఉదయం గ్రామాల బాట, సాయంత్రం పట్టణాలలో, రాత్రి వార్డులలో 10 గంటల వరకు హోరా హోరి ప్రచారాలు నిర్వహించి ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకున్నారు. కాగా ఈ గత నెల 30 పోలింగ్ నిర్వహించగా ఈనెల 3న కౌంటింగ్ నిర్వహించినారు. ఈ కౌంటింగ్ ఉదయం 8 నుండి ప్రారంభం అయింది. మోదట పోస్టల్ బ్యాలెట్ లెక్కించిన అనంతరం ఈవిఎం మిషన్ లలో ఉన్న ఓట్ల లెక్కించడం ప్రారంభించారు. జగిత్యాల నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మొదట 10 రౌడ్ల వరకు బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు మాకునూరి సంజయ్ కుమార్ పై అదిక్యంలో ఉన్నారు. 11 రౌండ్

### మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటమి

నుండి వైద్యులు సంజయ్ కుమార్, తాటిపర్తి జీవన్ రెడ్డిపై అధిక్యంలోన ఉండి 15,822 ఓట్ల మెజారిటో గెలుపోందారు. అలాగే కరీంనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ నువ్వ నేనా అన్నట్లు ప్రతి రౌండులో పోటా పోటిగా ఓట్లు రాగా చివరికి గంగుల కమలాకర్ 3163 ఓట్ల మెజారిటితో బండి సంజయ్ పై విజయం సాందించారు. అలాగూ సిరిసిల్లా నియోజవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కే తారకరామారావు కాంగ్రెసన అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిపై 29,687 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. అలాగే వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ చెల్మడ లక్ష్మినర్సింహ రావు పై 14,5,18 ఓట్ల మెజారితో గెలుపోందారు. అలాగే చొప్పదండి నియోజకవర్గం కాగ్రెస్ అభ్యర్థి మెడిపల్లి సత్యం బిఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌పై 37,439 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. మానకోండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ , బిఆర్ఎస్ అభ్యర్థి రసమాయి బాలకిషన్‌పై 32,365 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కోప్పుల ఈశ్వర్ పై 22, 039 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పోన్నం ప్రభాకర్, బిఆర్ఎస్ అభ్యర్థి ఓడితెల సతీష్ కుమార్ పై 19,344 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ చింతకుంట విజయ రామణావు, బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహార్ రెడ్డి పై 55,108 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. రామగుండం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ టాకుర్ మక్కన్ సింగ్, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ పై 56,739, ఓట్ల మెజారిటితో గెలుపోందారు. కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై 10,305 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. మంథని నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పై 30,475 ఓట్ల మెజారిటితో గెలుపోందారు. హుజురాబార్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి అభ్యర్థి ఈటల రాజెందర్ పై 17 వేల ఓట్ల మెజారిటితో గెలుపోందారు. కాగ గెలుపోందిన అభ్యర్థులకు ఆర్ఓ లు గెలిచిన ధృవపత్రాలు అందజెశారు. కాగా ఉమ్మడి జిల్లాలో 2018 ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో 13 నియోజక వర్గాలలో 12 బిఆర్ఎస్ గెలుపోందగా మంథని కాంగ్రెస్ గెలుపోందినది. కాగా మధ్యలో ఈ టెల రాజెందర్ బిజెపి లోకి రావడంతో బై ఎలక్షన్ లలో హుజురాబాద్ లో ఈ టెల రాజెందర్ బిజెపి తరుపున గెలుపోందిన విషయం తెలిసిందే. ఈ నెపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో సినియర్ నాయకులలో మంథని శ్రీధర్ బాబు మరోసారి గెలుపోందడంతో మంత్రి పదవి అతనికే వచ్చే అవకశాలు ఎక్కువగా ఉంటాయి, ఈ సెంబ్లీ ఎన్నికల పలితాలతో ఉమ్మడి జిల్లాలో కాగ్రెస్ కు ఎక్కువ సీట్లు రావడంతో పలువురు అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# నిరంకుశ పాలనపై ప్రజల గెలుపు

### సిపిఐని గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు
### పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరంకుశ పాలనపై ప్రజలు గెలిచారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ మిత్రపక్ష పార్టీ కాంగ్రెస్ విజయం సాధించేందుకు తీవ్రంగా శ్రమించాయన్నారు. శ్రమకు తగినట్టుగా ప్రజలు ఆశించిన స్థాయిలో తీర్పును ఇచ్చారని అన్నారు. కొత్తగూడెంలో తమ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయం సాధించడం ద్వారా తమ పార్టీకి ప్రాతినిధ్యం లభించిందన్నారు. తమ పార్టీకి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి గౌరవం కల్పించారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కొత్తగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తామని తెలిపారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెంలో గెలవడంతో హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధుమ్ భవన్‌లో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.



## అసెంబ్లీ ఎన్నికల్లో 10 మంది మహిళలు గెలుపు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ తరపున గెలిచిన మహిళలు
### 33 మంది మహిళలు పోటీ చేశారు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10 మంది మహిళలు విజయం సాధించారు. వారందరూ అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్ నుంచి ఉన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకర్గాలు ఉన్నాయి. పోటీలో ప్రధాన పార్టీల తరపున మహిళలు పోటీ చేశారు. మొత్తంగా వివిధ రాజకీయ పార్టీల తరపున 33 మంది మహిళలు పోటీ చేయగా.. వారిలో 10 మాత్రమే విజయం సాధించారు. మహేశ్వరం నుంచి బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పోటీ చేసి గెలుపొందారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నుంచి మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దనసరి అనసూయ(సీతక్క) కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా సురేఖ కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. కోదాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఉత్తమ్ పద్మావతి పోటీ చేసి విజయం సాధించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరపున లాస్య నందిత పోటీ చేసి విజయం సాధించారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కోవా లక్ష్మీ పోటీ చేసి గెలిచారు. నారాయణపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టెం పర్ణికా రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున మామిడాల యశస్వినిరెడ్డి పోటీచేసి విజయం సాధించారు. ఇక సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మట్టా రాగమయి పోటీ చేసి గెలుపొందారు.

### కాంగ్రెస్ నుంచి గెలిచి ఫిరాయించిన 12 మందిలో 10 మంది ఓటమి

**హైదరాబాద్, డిసెంబరు 3 , ప్రభాతవార్త:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్లేలకు ఈ ఎన్నికల్లో పరాభవం ఎదురైంది. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 21 సీట్లు రాగా అందులో 12 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి బిఆర్ఎస్‌కు జైకొట్టారు. వారిలో 12 మంది మళ్లీ ఈ ఎన్నికల్లో పోటీ చేయగా 10 మంది ఓటమి పాలయ్యారు. మహేశ్వరం నుంచి పోటిచేసిన పి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బినగర్ నుంచి పోటీ చేసిన సుధీర్‌రెడ్డి గెలుపొందారు. తాండురు నుంచి పోటి చేసిన రోహిత్‌రెడ్డి, ఎల్లారెడ్డి నుంచి పోటి చేసిన జాజుల సురేందర్, కొల్లాపూర్ నుంచి పోటి చేసిన బీరం హర్షవర్ధన్ రెడ్డి, నకిరేకల్ నుంచి పోటి చేసిన చిరుమర్తి లింగయ్య, భూపాలపల్లి నుంచి పోటి చేసిన గండ్ర వెంకటరమణారెడ్డి, పినపాక నుంచి పోటి చేసిన రేగా కాంతారావు, కొత్తగూడెం నుంచి పోటి చేసిన వనమా, ఇల్లందు నుంచి పోటీ చేసిన హరిప్రియానాయక్ ఓడిపోవడం విశేషం.

## కాంగ్రెస్ గెలుపును ఆహ్వానిస్తున్నాం

### ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పాత్ర నిర్వహిస్తాం: తమ్మినేని

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఆహ్వానిస్తున్నట్టు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో అప్రజాస్వామిక అవకాశవాద వైఖరిని ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించడాన్నిఈ ఫలితాలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ వ్యతిరేకతను వినియోగించుకుని కాంగ్రెస్ పార్టీ పూర్తి విజయం సాధించడాన్ని ఆహ్వానిస్తున్నామని తమ్మినేని అన్నారు. బీజేపీ సీట్లు, ఓట్లు పెరగడం మతోన్మాద ప్రమాదం రాష్ట్రంలో తగ్గలేదని ఫలితాలు సూచిస్తున్నాయన్నారు. లౌకిక శక్తులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## ఓటర్ల నాడి పట్టి ఎమ్మెల్యేలైన వైద్యులు

### అసెంబ్లీ ఎన్నికల్లో 15 మంది డాక్టర్ల జయకేతనం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** యాక్టర్లు డాక్టర్లవడం...డాక్టర్లు యాక్టర్లవడం మనం సహజంగా వింటుంటాం. కానీ, ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల నాడి పట్టే వైద్యులు ఓటర్ల నాడి పట్టి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. ఏకంగా 15 మంది వైద్యులు పలు పార్టీల నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచి జయ కేతనం ఎగుర వేశారు . వీరిలో ఎక్కువ శాతం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంఎస్ జనరల్ సర్జన్ డా.రామచందర్ నాయక్ డోర్నకల్, డా.వంశీకృష్ణ అచ్చంపేట, డా.మురళీ నాయక్ మహబూబాబాద్, డా.సత్యనారాయణ మానకొండూరు, డా.మైనంపల్లి రోహిత్ మెదక్, డా.పర్ణికారెడ్డి నారాయణపేట్, పీడియాట్రీషియన్ డా.సంజీవరెడ్డి నారాయణ్‌ఖేడ్, డా.వివేక్ వెంకటస్వామి చెన్నూర్, ఎంఎస్ ఆర్థో డా.భూపతి రెడ్డి నిజామాబాద్ రూరల్, పల్మనాలజిస్ట్ డా.రాగమయి సత్తుపల్లి అసెంబ్లీ, డా.కూచుకుంట్ల రాజేశ్ రెడ్డి నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల నుంచి విజయం సాధించారు. ఇక, ఎంఎస్ ఆర్థో డా.తెల్లం వెంకటరావు భద్రాచలం బీఆర్ఎస్, ఎంసిహెచ్ న్యూరో డా.కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల, డా.సంజయ్ జగిత్యాల, బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఇక బీజేపీ నుంచి డా.పాల్వాయి హరీష్ సిర్పూర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు, మునుపెన్నడూ లేని విధంగా ఈ అసెంబ్లీ ఎన్నికలలో 15 మంది వైద్యులను ప్రజలు ఎమ్మెల్యేలుగా ఆశీర్వదించారని డా.రాజీవ్‌నాయక్ ఆకాంక్షించారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో సంచలనం

### జెయింట్ కిల్లర్.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్
### ఇద్దరు సిఎం క్యాండిడేట్లను ఓడించిన వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 3 , ప్రభాతవార్త :** కాటిపల్లి వెంకటరమణారెడ్డి...ఈ పేరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమోగుతోంది. జెయింట్ కిల్లర్ అయ్యాడు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్ ఇచ్చారు. కామారెడ్డి నుంచి బిజెపి అభ్యర్థిగా పోటి చేసిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి రెండు జాతీయ పార్టీల అధ్యక్షులు అందులో ఒకరు సిఎం కాగా, మరొకరు కాబోయే సిఎంను ఓడించిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. కామారెడ్డి శాసనసభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె చంద్రశేఖరరావుతో పాటు, టిపిసిసి అధ్యక్షుడు, కాబోయే సిఎం అభ్యర్థి ఎ రేవంత్ రెడ్డిని ఓడించి ఇద్దరు నేతలను ఓడించిన నేతగా చరిత్రకెక్కారు. రాష్ట్రంలో అధికార పీఠాన్ని అధిరోహించాలనుకున్న బిజెపి కేవలం 8 నియోజకవర్గాలలోనే గెలుపొంది చతికిలపడగా, వెంకటరమణారెడ్డి గెలుపు ఆ పార్టీకి జోష్ నింపిందని చెప్పవచ్చు. వెంకటరమణారెడ్డి గెలుపు బిజెపి గెలుపుకంటె స్వశక్తితో గెలిచారని ఆ పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. తన రెండో ప్రయత్నంలోనే ఆయన ఎమ్మెల్యేగా గెలవగలిగారు. 2018 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటి చేసి ఓడిపోయారు. మూడో స్థానం దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటి చేసిన గంప గోవర్ధన్ గెలుపొందారు. గంప గోవర్ధన్‌కు (బిఆర్ఎస్ ) కు 68,167 (42.02 శాతం) ఓట్లు రాగా, రెండో స్థానంలో ఉన్న మహ్మద్ అలీ షబ్బీర్‌కు 63,610 (39.21 శాతం ) ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న వెంకటరమణా రెడ్డికి 15,439 (9.52 శాతం )ఓట్లు వచ్చాయి. ఓడిపోయినప్పటికి నిరాశ చెందక ప్రజల మధ్యే ఉన్నారు. సోంతంగా స్వచ్ఛంద సంస్థను స్థాపించి దాని ద్వారా కోట్లాదిరూపాయలు ఖర్చు పెట్టి సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నన పొందారు. అంతేగాక ఈ ఎన్నికలకు గానూ రూ. 100 కోట్లతో సొంతంగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు. అనేక కార్యక్రమాలను ప్రకటించారు. ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చుపెడతానని ప్రకటించడాన్ని నియోజకవర్గ ఓటర్లు నమ్మారు. వెంకటరమణారెడ్డి స్థానికుడు కావటమే గాక ప్రజల్లో ఉన్న నమ్మకమే వెంకటరమణారెడ్డి గెలుపుకు బాటలు వేసింది. చిన్న నాయకుడైనా సరే ప్రజల మధ్య ఉంటే ఎంతటి వారినైనా పక్కనబెట్టి గెలిపిస్తారని కామారెడ్డి ప్రజలు నిరూపించారు. నవంబర్ 30 న జరిగిన ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ఆదివారం జరిగింది. కామారెడ్డి నుంచి వెంకటరమణారెడ్డి విజయం సాధించారు. కామారెడ్డిలో 1,81,479 ఓట్లు పోల్ కాగా కె వెంకటరమణారెడ్డికి 65,037 ఓట్లు రాగా బిఆర్ఎస్ నుంచి పోటి చేసిన కేసిఆర్‌కు 59,359, కాంగ్రెస్ అభ్యర్థి ఎ రేవంత్ రెడ్డికి 54,269 ఓట్లు వచ్చాయి. 5,678 ఓట్ల ఆధిక్యతతో కేసిఆర్‌పై వెంకటరమణారెడ్డి విజయదుందుభి మోగించడం విశేషం.

## చివరి టి20లో ఆసీస్ ఓటమి

### 4-1 తేడాతోటీమిండియా సిరీస్ కైవసం

**బెంగళూరు, డిసెంబరు 3 :** ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగాజరిగిన చివరి టి20 మ్యాచ్‌లో కూడా టీమిండియా విజయం నమోదుచేసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన చివరి టి20లో అర్షదీప్‌సింగ్ సూపర్‌బౌలింగ్ భారత్‌కు విజయం తెచినచంది. చివరి ఓవర్‌లో ఆసీస్‌కు 10 పరుగులు అవసరం కాగా బౌలింగ్‌చేసిన అర్షదీప్‌సింగ్ కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో భారత్ ఆరుపరుగుల తేడాతో విజయం సాధించింది. దీనితో సిరీస్‌ను 4-1తేడాతో సొంతంచేసుకుంది. 16 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టపోయి 154 పరుగులుచేసింది. బెన్‌మెక్‌డెమోర్ట్ 36 బంతుల్లో 54పరుగులుచేసి ఐదు సిక్సర్లు బాదాడు. అర్థసెంచరీతోరాణించాడు. చివరిలో మాథ్యూవేడ్ పది బంతుల్లో 21 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీనితో ఆసీస్ ఓటమి ఖాయమైంది. ముకేష్‌కుమార్ మూడు వికెట్లుసాధించాడు. అర్షదీప్‌సింగ్, రవిబిష్ణోయ్‌లు చెరి రెండు వికెట్లు సాధించారు. లక్ష్యఛేదనలో ఆసీస్ ఆరంభంలోనే వికెట్లు నష్టపోయింది ఫిలిప్ నాలుగుపరుగులతోనే విఫలం కాగా వేగంగా ఆడిన ట్రావిస్‌హెడ్ 28 పరుగులే చేసాడు. ఈదశలోనే బెన్ జట్టును ఆదుకున్నాడు. టిమ్‌డూఏవిడ్ 17తో ధాటిగా షాట్స్ ఆడలేదు. అయితే చివరిలో వేడ్ మెరుపులు మెరిసాడు. దాంతో ఆసీస్ విజయం సాధిస్తుందనిపించింది. చివరిలో వేడ్ వికెట్‌తీసి కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చి ఆర్షదీప్‌సింగ్ భారత్‌ను గెలిపించాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 160 పరుగులు మాత్రమేచేసింది. శ్రేయస్ అయ్యర్ 37 బంతులత్లో 57 పరుగులుచేసాడు. అర్థసెంచరీతోరాణించాడు. అక్షర్‌పటేల్ 20 బంతుల్లో 31పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. ఇదనదరు మినహా మిగిలిన ప్లేయర్లు పెద్దగా పరుగులుచేయలేదు. ఆసీస్‌బౌలర్లలో వార్షుయిస్, జేసన్‌బ్రెహండార్ఫ్ చెరో రెండు వికెట్లు తీసారు.




## సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు షురూ

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలం గాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుం డటంతో సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సం ఘానికి నిర్వహించాల్సిన ఎన్నికలపై అధికారులు దృష్టి సారించారు. దీనికి సంబంధించి ఈ నెల 4న హైదరాబాద్‌లోని డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ యాజమాన్యంతో పాటు, 13 రిజిస్టర్డ్ కార్మిక సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇప్పటికే మేనేజ్‌మెంట్ రూపొందించిన ఓటర్ల జాబితా డ్రాఫ్ట్‌ను యూనియన్ల ప్రతినిధులకు అంద చేయనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి ఈ నెల 4వ తేదీన ఉదయం 11 గంటలకు జరగనున్న సమావేశానికి సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘాల నేతలు తప్పని సరిగా హాజరు కావాలని డిప్యూటీ లేబర్ కమిషనర్ డి శ్రీనివాసులు ఒక నోట్‌ను పంపించారు. కాగా సింగరేణి ఎన్నికలను జరిపే విషయమైన పలు యూనియన్లు గతంలోనే కోర్టును ఆశ్రయించాయి. అలాగే కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు కూడా ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారులు సింగరేణి ఎన్నికల నిర్వహణకు సిద్ధమయ్యారు. ఇందుకు గాను ఈ ఏడాది అక్టోబరు 28వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు లేబర్ కమిషనర్ నిర్ణయం తీసుకోవడం, ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది.

## 'కారు'కు నిరాశ.. ఆరుగురు మంత్రులకు షాక్

### కెటిఆర్, హరీశ్, మల్లారెడ్డికి తగ్గిన మెజారిటీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 3:** తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు అనూహ్య ఫలితాలు ఎదురయ్యాయి. అధికార పార్టీ బిఆర్ఎస్‌కు నిరాశ ఎదురైంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఒకచోట ఓటమి పాలవ్వగా... మంత్రులుగా వ్యవహరించిన వారూ ఓటమి పాలయ్యారు.హస్తం పార్టీ విజయం సాధించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు ఏడేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌కి ఇది తొలి ఓటమి కాగా... కాంగ్రెస్ పార్టీ(రాష్ట్రం ఆవిర్భావంత తర్వాత) తొలిసారి అధికారంలోకి రాబోతోంది. గత ఎన్నికల్లో 88 స్థానాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ ఈసారి 40 స్థానాలకే పరిమితమైంది. సీఎం కెసిఆర్ సహా,పలువురు మంత్రులకు ఈ క్రమంలో చేదు అనుభవం ఎదురైంది. పలువురు మంత్రులు గట్టెక్కినా మునుపటి మెజారిటీ హస్తం అందుకోలేకపోయారు. సిఎం కెసిఆర్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయనకు గజ్వేల్‌లో మరోసారి విజయం అందింది. కానీ కామారెడ్డిలో నిరాశ ఎదురైంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి వెంకట రమణారెడ్డి విజయం సాధించారు. కెసిఆర్‌కు రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన రేవంత్‌రెడ్డి మూడో స్థానంలో నిలిచారు. ఈసారి ఎన్నికల్లో ఆరుగురు మంత్రులకు షాక్ తగిలింది. ఇంద్రకరణ్‌రెడ్డి(నిర్మల్), కొప్పుల ఈశ్వర్(ధర్మపురి), ఎర్రబెల్లి దయాకర్‌రావు(పాలకుర్తి), నిరంజన్‌రెడ్డి(వనపర్తి), పువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం), శ్రీనివాస్‌గౌడ్(మహబూబ్‌నగర్) ఓటమి పాలయ్యారు.

### తగ్గిన మెజారిటీలు

గతసారి మంత్రులుగా పనిచేసిన వారిలో కెటిఆర్,హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,గంగుల కమలాకర్ గెలుపొందారు. తలసాని,సబితా ఇంద్రారెడ్డి మెజారిటీలు గతం కంటే మెరుగయ్యాయి. సబిత గత ఎన్నికల్లో దాదాపు 9వేల ఓట్లతో గెలుపొందగా... ఈసారి మెజారిటీ 26 వేలకు పెరిగింది. తలసాని గతంలో 30వేల మెజారిటీతో గెలుపొందగా... ఈసారి 41వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి పోటీ చేసిన మంత్రి హరీశ్‌రావు మరోసారి విజయం సాధించారు. గత ఎన్నికల్లో 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయన... ఈసారి 82వవేల మెజారిటీకి పరిమితమయ్యారు.

## 'గుంటూరు కారం' సెకండ్ సాంగ్‌పై థమన్ ట్వీట్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు 'గుంటూరు కారం' మూవీ తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది.. దీన్ని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్ లెవల్‌లో నిర్మిస్తోంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు.. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు.రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జగపతిబాబు , సునీల్, బ్రహ్మానందం, రఘుబాబు జయరామ్ వంటి వారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈచిత్రం నుంచి రిలీజ్‌అయిన ఫస్ట్‌సాంగ్ ధమ్ మసాలా.. అందరి నుంచి సూపర్‌గా రెస్పాన్స్‌ను అందుకుంది. తాజాగా యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ కూడ అందుకుంది.. ఈసందర్భంగా సంగీత సంస్థ ఆదిత్య మ్యూజిక్ పెట్టి ట్విట్టర్ పోస్ట్ రీ ట్వీట్ చేసిన థమన్,, నెక్ట్స్‌సాంగ్ స్వీట్ స్పైస్ మాదిరిగా ఇన్‌స్టెంట్‌గా మరింత అదిరిపోనుందని పోస్ట్‌చేశారు.. ప్రస్తుతం ఆయన ట్వీట్ వైరల్ అవుతోంది... త్వరలో గుంటూరు కారం నుంచి సెకండ్ సింగిల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మురుగన్ తదుపరి ప్రాజెక్టుపై అప్‌డేట్



కోలీవుడ్ స్టార్ దర్శకుల్లో మురుగదాస్ ఒకరు.. తెలుగు ఆడియెన్స్‌కు కూడ ఆయన బాగా సుపరిచితులు.. ఆయన సినిమాలకు తెలుగులో కూడ మంచి మార్కెట్ ఉందనే సంగతి తెలిసందే.. అయితే ఆయన తన తదుపరి ప్రాజక్టుకు మాత్రం తాను బాగా టైంతీసుకోవవటంతో ఆ ప్రాజెక్టు కోసం మూవీ లవర్స్ ఎంతో ఎదురుచూస్తున్నారు.. ఇపుడు మురుగదాస్ కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్‌తో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై మురుగదాస్ ఫైనల్‌గా ఓ అప్‌డేట్‌ఇవ్వటంతో ఫ్యాన్స్‌లో వైరల్‌గా మారింది.. ఈసినిమా నుంచి వచ్చే ఏడాది జనవరి నుంచి స్టార్ట్‌చేయనున్నట్టుగా మురుగదాస్ కన్ఫర్మ్ చేశారు. దీంతో ఈ అప్‌డేట్ విషయంలో ఆయన ఫ్యాన్స్ సహా శివకార్తికేయన్ అభిమానులు కూడ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

## 'హాయ్ నాన్న' బ్లాక్‌బస్టర్ అవుతుంది

నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న. వైరా ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. మృణాల్ ఠాగూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. మోహన్‌చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డితీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్,, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుందఇ.. యూనిట్ తాజాగా మ్యూజికల్ నైట్ ఈవెంట్ నిర్వహించింది. హీరో నాని కమ్మని.. ఈ ప్రేమలేఖనే ..పాటను పాడి అభిమానులను అలరించారు. నాని మాట్లాడుతూ, అందరూ ప్రాణం పెట్టి సొంత సినిమాలా



పనిచేశారు. వాందరికీ పేరపేరునా థాంక్స్ అన్నారు.. గురువారం విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి అద్భుతమైన కథలు పెద్దపెద్ద బ్లాక్ బస్టర్స్ కావాలన్నారు. ఇలాంటి మంచి కథలు రావాలని, నటులని, దర్శకులను మోటివేట్ చేయాలని, అది హాయ్ నాన్న చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.. డిసెంబర్ 7న థియేటర్‌లో కలిసి హాయ్ నాన్న ఎంజాయ్ చేద్దామన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు శౌర్యున్, ప్రియదర్శి, విరాజ్ అశ్విన్ మాట్లాడారు.

## అభిరామ్ దగ్గుబాటి పెళ్లి ముచ్చట్లు!

టాలీవుడ్ సీనియర్‌నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు చిన్నకుమారుడు, నటుడు రానా దగ్గుబాటి సోదరుడు అభిరామ్ దగ్గుబాటి.. ఈ డిసెంబర్‌లో ఇవాహం చేసుకోబోతున్నట్టు వార్త వైరల్ అవుతోంది.. కాగా తాజా సమాచారం ప్రకారం డిసెంబర్ 6న రాత్రి 8.50 గంటలకు శ్రీలంకలోని సుందరమైన ఫైవ్‌స్టార్ రిసార్ట్స్ అనంత కలుతారాలో ప్రత్యూష చపరాలతో అభిరామ్ వివాహం



గ్రాండ్‌గా జరగనుంది.. దాదాపు 200 మంది వారి సన్నిహితుల, కుటుంబ సభ్యులు, సెలబ్రిటీల ఈ వివాహ వేడుకకు హాజరుకానున్నారు.. అయితే వివాహవేడుకలో పాలొనగనేందుకు అతిథులు సోమవారం శ్రీలంకలో అడుగు పెట్టనున్నారని తెలిసింది. మూడు రోజుల వివాహ వేడుకలు సోమ వారం రాత్రి 8.30 గంటలకు గ్రాండ్ డిన్నర్ పార్టీతో ప్రారంభం కానున్నాయి.. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మెహందీ వేడుక, అనంతరం విందు ఏర్పాటు జరగనుంది. బుధవారం ఉదయం 10.30 గంటలకు పెళ్లికూతురు వేడుక జరిపి సాయంత్రం 7 గంటలకు వివాహ వేడుకలు ప్రారంభం అవుతాయని తెలిసింది.. రాత్రి 8.50 గంటలకు సుముహూర్తం, వివాహం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి దగ్గుబాటి ఫ్యామిలీ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించనుంది. దీనికి పలువురు సినీ, వ్యాపార, రాజకీయవర్గాలవారు, అభిమానులు హాజరుకానున్నారని దగ్గుబాటి కుటుంబ సన్నిహితుల సమాచారం.

## రోషన్ కనకాల 'బబుల్ గమ్' విశేషాలు

రవి కాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్‌కనకాల తొలి చిత్రం బబుల్ గమ్. ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రం నుంచి మూడో పాట జాను.. డిసెంబర్6న విడుదల చేయనున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌ఆ ఉంది.. జాను పాట మనసుని



కదిలించే మెలొడీగా ఉండబోతోంది.. మనసుని హత్తుకునే జెన్జీ ప్రేమకథతో ప్రేక్షకులను కట్టిపడేసేలా బబుల్‌గమ్‌ను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. సరికొత్త రొమాంటిక్ జర్నీతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.




లేటెస్ట్ ఫొటో షూట్: రష్మిక మందన్న

## 'విక్టరీ' వెంకటేష్‌తో 'నాచురల్' స్టార్

సీనియర్ స్టార్ హీరోల్లో 'విక్టరీ' వెంకటేష్ ఒకరు.. ప్రస్తుతం ఆయన యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ వచ్చే ఏడాది జనవరి 13న రిలీజ్ కానుంది.. మరోవైపు యువ నటుడు నాచురల్‌స్టార్‌నాని హీరోగా శౌర్యున్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం హాయ్‌నాన్న అనే సంగతి తెలిసిందే.. ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తు న్నారు. విషయం ఏంటంటే. ప్రస్తుతం హాయ్ నాన్న మూవీ ప్రమోషన్స్‌లో హీరో నాని బిజీగా పాల్గొంటున్నారు. అందులో భాగంగా వెంకటేష్‌తో కలిసి సరదాగా ఒక స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహిం చారు. ఈ ఇద్దరు హీరోలు కలిసి తమ తమ సినిమాల గురించిమాట్లాడారు.



సరదాగా ఇంటర్వ్యూ, తాలూకూ ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. పూర్తి ఇంటర్వ్యూ అతి త్వరలో రిలీజ్ కానుందని తెలిసింది..

## 'అధర్వ'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్: యూనిట్


క్రైమ్,సస్పెన్స్, థ్రిల్లర్ జానర్ సినిమాలోక్లూస్ టీం ప్రాధాన్యతను చూపిస్తూ తెరకెక్కినచిత్రం అధర్వ.. కార్తీక్‌రాజు, సిమ్రన్‌చౌదరి, ఐరాబు హీరోహీరోయిన్లుగా నటించారు.. మహేష్‌రెడ్డి తెరకెక్కించారు.. ఈ మూవీని నూతలపాటి నరసింహం,అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై సుభాష్ నూతలపాటి నిర్మించారు.. ఈచిత్రం డిసెంబర్ 1న



విడుదలై ప్రశంసలు అందుకుంది. సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరోకార్తీక్ రాజు మాట్లాడుతూ, అధర్వ చిత్రానికి ఫుల్ పాజిటివ్ రిపోర్టులు వచ్చాయన్నారు.. మొదటిరోజే ఇంత మంచి ఆదరణ రావటం ఆనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టాన్ని మర్చిపోయామని తెలిపారు. నిర్మాత సుభాష్ మాట్లాడుత,సినిమాకు ఇంత పెద్ద స్పందన వస్తుందని అనుకోలేదన్నారు. ఇంతపెద్ద విజయం అందిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో గగన్ విహారి,దర్శకుడు మహేష్ రెడ్డి, సిమ్రన్‌చౌదరి, కల్పికా గణేష్, విజయరామరాజు తదితరులు మాట్లాడారు.

## 'అఖండ'కు రెండేళ్లు పూర్తి

'నటసింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'అఖండ'.. ఈ మూవీలో బాలయ్య రైతుగా , అఘోరాగా రెండు పాత్రలో మెప్పించారు.. తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ఈయాక్షన్ ఎమోషనల్ ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్‌లో ప్రగ్యజైస్వాల్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. నెగెటివ్ పాత్రల్లో శ్రీకాంత్, నితిన్ మెహతా నటించారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందించారు.. ఈచిత్రానికి సంబంధించి బిజీఎం ప్రధాన హైలెట్‌గా నిలిచింది.. ఈ చిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా అద్భుతంగా బోయపాటి తెరకెక్కించారు.. ద్వారక క్రియేషన్స్ సంస్థ ప్రతిష్టాత్మకంగా



నిర్మించింది.. అఖండ మూవీ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకుని నిర్మాతలు, బయ్యర్లకు కాసుల వర్షం కురిపించింది.. ఈ మూవీ ఆదివారంతో సక్సెస్‌ఫుల్‌గా రెండేళ్లు పూర్తిచేసుకోవటంతో బాలయ్య అభిమానులు, ప్రేక్షకులు యూనిట్‌కు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ద్వారా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'గేమ్ ఛేంజర్' బ్యాలెన్స్ వర్క్



గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా మూవీ గేమ్ చేంజర్.. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తోంది.. ఈచిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ఇపుడు కొనసాగుతూ ఉండగా, ఈసినిమాఎపుడు కంప్లీట్ అవుతుందా? ఎపుడు రిలీజ్ అవుతుందా? అనేది ఎప్పటి నుంచో సస్పెన్స్‌గా ఆసక్తి రేపుతోంది. తాజాగా నిర్మాత దిల్‌రాజు ఫైనల్‌గా ఓ క్లారిటీ ఇవ్వటం ఫ్యాన్స్‌కి కాస్త ఊరట నిచ్చింది. సినిమా షూటింగ్ ప్రస్తుతం 80శాతం కంప్లీట్ అయ్యిందని ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో ఇంకా మిగిలిన 20శాతం కంప్లీట్ అయితే సినిమా పూర్తవుతుందనేది తెలిసిందే.. రిలీజ్ ఎపుడు అనేది షూట్ కంప్లీట్ అయిన తర్వాత వెల్లడిస్తామని దిల్‌రాజు ఒకింత కన్ఫర్మ్ చేసేశారు.

## రవితేజ 'ఈగిల్' ఆడియో హక్కులు

మాస్ మహారాజా రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కు తున్న తాజా థ్రిల్లింగ్ యాక్షన్ మూవీ ఈగిల్.. ఈ మూవీని పీపుల్స్‌మీడియా ఫ్యాక్టరీ సంస్థపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అనుపమ పరమశ్వరన్, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తునాననరు. ఈచిత్రానికి దవ్‌జంద్ సంగీతం అందిస్తునాననరు. ఇప్పటికే పోస్టర్లు, ఫస్ట్‌లుక్ టీజర్‌తో అందరినీ ఆకట్టుకున్న 'ఈగిల్' మూవీ ఆడియో రైట్స్‌ను ప్రముఖ మ్యూజిక్ సంస్థ ఐకాన్ మ్యూజిక్ భారీ ధరకు సొంతం





చేసుకుంది.. అతి త్వరలో ఈగల్ ఫస్ట్‌సాంగ్ రిలీజ్‌కానుంది.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం వచ్చేఏడాది  సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది..రవితేజ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్నారు. ఈ మూవీలో మధుబాల, అవసరాల శ్రీనివాస్,నవదీప్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

## 100 మిలియన్‌కు పైగా...వ్యూస్

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్‌తాజా చిత్రం 'సలార్'.. ఈచిత్రంపై తొలి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ అయిన థియేట్రికల్ ట్రైలర్ ఒక్కసారిగా వాటిని మరింతగా పెంచేసింది.. ఈమూవీలో దేవా అనే పవర్‌ఫుల్ రోల్‌లోప్రభాస్ నటిస్తున్నారు.. ఈమేరకు ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ట్రైలర్‌లో ప్రభాస్‌లుక్స్, డైలాగులు సూపర్‌గా ఉన్నాయి.. పృధ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, రామచంద్రరాజు , ప్రియారెడ్డి, ఈశ్వరరావు, వంటివారు ట్రైలర్‌లో కన్పించారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈమూవీ ట్రైలర్‌లోమాస్ యాక్షన్ సన్నివేశాలతో పాటు విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అదిరిపోయాయి... మొత్తంగా ఐదు భాషల ఆడియెన్స్



ముందుకు వచ్చిన సలార్ ట్రైలర్ ప్రస్తుతం 100 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.. సలార్ మూవీని హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

తీర్పు 2023

# తెలంగాణ ఎన్నికల్లో విజేతలు నియోజకవర్గం, మెజార్టీ

నల్గొండ జిల్లా / ఖమ్మం జిల్లా



- దేవర కొండ, ఎన్. బాలూనాయక్ కాంగ్రెస్ 29,1154
- నాగార్జునసాగర్ కె. జైవీర్‌రెడ్డి కాంగ్రెస్, 55,849,
- మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్. 48,782,
- నల్గొండ- కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ 54,332
- మునుగోడు, కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి కాంగ్రెస్ 40,509
- నకిరేకల్ వేముల వీరేశం కాంగ్రెస్ 68,839
- సూర్యాపేట జి.జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ 6,225
- హుజూర్‌నగర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ 44,888
- తుంగతుర్తి మందుల సమేల్ కాంగ్రెస్ 51,094
- భువనగిరి అనిల్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్ 26,200
- ఆలేరు బీర్ల ఐలయ్య కాంగ్రెస్ 44,853
- ఖమ్మం టి. నాగేశ్వరరావు కాంగ్రెస్ 50,130
- పాలేరు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్, 56,460
- మధిర భట్టి విక్రమార్క కాంగ్రెస్, 35,452

ఖమ్మం జిల్లా / నిజామాబాద్ జిల్లా



- వైరా మలోతు రాందాస్ కాంగ్రెస్ 33,069
- సత్తుపల్లి రాగమయి, కాంగ్రెస్ 19,559
- పినపాక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, 34,506
- కొత్తగూడెం సాంబశివరావు సిపిఐ, 26,541
- అశ్వారావుపేట ఆదినారాయణ కాంగ్రెస్, 28,905
- భద్రాచలం వెంకట్రావు, బిఆర్ఎస్ , 6577
- ఇల్లెందు కనకయ్య, కాంగ్రెస్ 55,617
- బాల్కొండ ప్రశాంత్‌రెడ్డి బిఆర్ఎస్ 4,533
- నిజామాబాద్ రూరల్ భూపతిరెడ్డి కాంగ్రెస్ 21,963
- నిజామాబాద్ అర్బన్ డి.సూర్యనారాయణ, బిజెపి 15,387
- బాన్సువాడ శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ 23,464
- బోధన్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ 3,062
- ఆర్మూరు రాకేష్‌రెడ్డి బిజెపి 29,669
- జుక్కల్ తోట లక్ష్మీకాంతరావు కాంగ్రెస్ 1157

నిజామాబాద్ జిల్లా / వరంగల్ జిల్లా



- ఎల్లారెడ్డి మదన్‌మోహన్ రావు, కాంగ్రెస్ 24,001
- కామారెడ్డి వెంకటరమణారెడ్డి బిజెపి 5,156
- వరంగల్ వెస్ట్ రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్15331
- వరంగల్ ఈస్ట్ , కొండా సురేఖ కాంగ్రెస్ 15,043
- వర్ధన్నపేట కె ఆర్ నాగరాజు కాంగ్రెస్ 19,458
- పరకాల, ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్ 7,941
- నర్సంపేట, మాధవరెడ్డి కాంగ్రెస్ 18,889
- మహబూబాబాద్ మురళీనాయక్ కాంగ్రెస్50,171
- డోర్నకల్ రాంచంద్రు నాయక్ కాంగ్రెస్ 53131
- భూపాలపల్లి సత్యనారాయణరావు కాంగ్రెస్ 59,699
- ములుగు అనసూయ (సీతక్క) కాంగ్రెస్ 33,700
- పాలకుర్తి యశస్విని కాంగ్రెస్ 47,132
- స్టేషన్‌ఘన్‌పూర్ కడియం శ్రీహరి, బిఆర్ఎస్ 7779
- జనగామ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బిఆర్ఎస్ 15,783

హైదరాబాద్ జిల్లా



- ఖైరతాబాద్ దానం నాగేందర్ బిఆర్ఎస్, 22,104
- అంబర్‌పేట కాలేరు వెంకటేశ్ బిఆర్ఎస్, 24,537
- మలక్‌పేట్ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ఎంఐఎం 26,093
- ముషీరాబాద్ ముఠా గోపాల్ బిఆర్ఎస్, 37,971
- జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ బిఆర్ఎస్16,337
- సనత్‌నగర్ తలసాని శ్రీనివాసయాదవ్ బిఆర్ఎస్, 41,827
- నాంపల్లి మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఎంఐఎం 2,540
- కార్వాన్ కౌసర్ మొహియుద్దీన్ ఎంఐఎం, 41,986
- గోషామహల్ రాజాసింగ్ బిజెపి, 21,312
- చార్మినార్ మీర్ జుల్ఫికర్ ఆలీ ఎంఐఎం, 49,002
- చాంద్రాయణగుట్ట అక్బరుద్దీన్ ఓవైసీ ఎంఐఎం, 81,467
- యాకుత్‌పుర జాఫర్ హుస్సేన్ మీరాజ్ ఎంఐఎం, 810
- బహదూర్‌పుర మహ్మద్ ముబీన్ ఎంఐఎం, 67,025
- సికింద్రాబాద్ టి.పద్మారావు గౌడ్ బిఆర్ఎస్, 45,240

హైదరాబాద్ జిల్లా / రంగారెడ్డి జిల్లా



- కంటోన్మెంట్ లాస్య నందిత బిఆర్ఎస్, 17,169
- మహేశ్వరం సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ 26,187
- షాద్‌నగర్ కే.శంకరయ్య కాంగ్రెస్ 7,128
- కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ 5,410
- ఇబ్రహీంపట్నం రంగారెడ్డి కాంగ్రెస్ 36,700
- ఎల్‌బినగర్ సుధీర్‌రెడ్డి బిఆర్ఎస్ 22,314
- చేవెళ్ల కాలె యాదయ్య బిఆర్ఎస్ 268
- శేరిలింగంపల్లి అరికెపూడి గాంధీ, బిఆర్ఎస్ 46,647
- రాజేంద్రనగర్ టి.ప్రకాశ్‌గౌడ్ బిఆర్ఎస్ 32,305
- ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్, 49,429
- కూకట్‌పల్లి, మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్, 77,387
- కుత్బుల్లాపూర్ వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ 85,576
- మల్కాజ్‌గిరి రాజశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్ 49,530
- మేడ్చల్ మల్లారెడ్డి బిఆర్ఎస్ 33,419

రంగారెడ్డి జిల్లా / కరీంనగర్ జిల్లా



- కొడంగల్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ 31,849
- తాండూరు బి.మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ 6,583
- పరిగి టి.రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ 24,013
- వికారాబాద్ ప్రసాద్‌కుమార్ కాంగ్రెస్ 12,893
- హుజురాబాద్ పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ 16,873
- మానకొండూరు సత్యనారాయణ కాంగ్రెస్ 32,365
- చొప్పదండి మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ 37,439
- కరీంనగర్ గంగుల కమలాకర్, బిఆర్ఎస్ 3163
- జగిత్యాల సంజయ్ కుమార్ బిఆర్ఎస్ 15822
- ధర్మపురి ఎ.లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్, 22,039
- కోరుట్ల సంజయ్ బిఆర్ఎస్ 10,305
- సిరిసిల్ల తారకరామారావు, బిఆర్ఎస్ 29,687
- వేములవాడ శ్రీనివాస్, కాంగ్రెస్, 14,518
- రామగుండం రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ 56,739

ఆదిలాబాద్ జిల్లా / మెదక్ జిల్లా



- మంథని దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్31,380
- పెద్దపల్లి విజయ రామారావు కాంగ్రెస్ 55,108
- బోథ్ అనిల్ జాదవ్ బిఆర్ఎస్ 22,800
- ఆదిలాబాద్ పాయల్ శంకర్ బిజెపి 6692
- ఆసీఫాబాద్ కోవ లక్ష్మి బిఆర్ఎస్ 22,798
- సిర్పూర్ హారీష్‌బాబు బిజెపి 3,088
- బెల్లంపల్లి గడ్డం వినోద్ కాంగ్రెస్ 36,878
- మంచిర్యాల కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కాంగ్రెస్ 66,116
- చెన్నూరు గడ్డం వివేక్ కాంగ్రెస్ 37,515
- ఖానాపూర్ వెడ్మ బొజ్జ కాంగ్రెస్4702
- నిర్మల్ మహేశ్వర్‌రెడ్డి బిజెపి 50,703
- ముథోల్ రామారావు పటేల్ బిజెపి23,999
- గజ్వేల్ కె. చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ 45,283
- సిద్దిపేట టి.హారీష్‌రావు, బిఆర్ఎస్, 82,308

మహబూబ్‌నగర్ జిల్లా



- నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ 8,855
- మెదక్ మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ 10,157
- పటాన్‌చెరు గూడెం మహిపాల్‌రెడ్డి బిఆర్ఎస్ 7,428
- నారాయణఖేడ్ పి.సంజీవరెడ్డి కాంగ్రెస్ 6,547
- సంగారెడ్డి చింతాప్రభాకర్ బిఆర్ఎస్ 8,217
- జహీరాబాద్ మాణిక్‌రావు బిఆర్ఎస్ 12,790
- ఆంథోల్ రాజనర్సింహా కాంగ్రెస్ 28,193
- దుబ్బాక కొత్తప్రభాకర్‌రెడ్డి. బిఆర్ఎస్, 53,513
- హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ , 19,344
- మక్తల్ కార్తిక శ్రీహరి కాంగ్రెస్, 17,525
- మహబూబ్‌నగర్ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ 16,992
- జడ్చర్ల అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ 14,630
- దేవరకద్ర మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ 541
- నారాయణపేట చిట్టెం పర్నికారెడ్డి కాంగ్రెస్ 7,950



- అచ్చంపేట వంశీకృష్ణ కాంగ్రెస్ 50,627
- కొల్లాపూర్ జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ , 28,981
- నాగర్ కర్నూల్ రాజేష్‌రెడ్డి కాంగ్రెస్ 5.004
- కల్వకుర్తి నారాయణరెడ్డి కాంగ్రెస్ 5.410
- వనపర్తి మేఘారెడ్డి కాంగ్రెస్ ,24,200
- గద్వాల బండ్ల కృష్ణమూహన్‌రెడ్డి బిఆర్ఎస్ 7.681
- అలంపూర్ విజయుడు బిఆర్ఎస్ 30,572

# ఒంటి చేత్తో పార్టీని గెలిపించిన రేవంత్

## కాంగ్రెస్‌లో చేరిన ఐదేళ్లలోనే కీలక బాధ్యతలు

### ఫోన్‌లో అభినందించిన ఖర్గే, రాహుల్

హైదరాబాద్, డిసెంబర్ 03 , ప్రభాతవార్త ః శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు నడిపించిన నేతగా టిపిసిసి చీఫ్ ఎ రేవంత్ రెడ్డి పేరు అధిష్టానం నుంచి అభినందనలు అందుకున్నారు. ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం తర్వాత రేవంత్ రెడ్డికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వం సిఎం అభ్యర్థిగా ఎవరిని కూడా ప్రకటించనప్పటికీ రేవంత్ రెడ్డికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సోమవారం ఉదయం 9.30 గంటలకు సిఎల్‌పి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సిఎం ఎవరో ప్రకటిస్తారు. తాజా సమాచారం ప్రకారం అధిష్టానం రేవంత్ రెడ్డి సిఎంగా ఉంటే బాగుంటుందని అనుకుంటున్నట్లు సమాచారం. పార్టీని ఒంటి చేత్తో నడిపించడంతో పాటు ప్రచారంలో అన్నీ తానై వ్యవహరించారని పార్టీ ఇప్పటికే గుర్తించింది. అంతేగాక ఎన్నికైన సభ్యుల్లో రేవంత్‌కే మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయి.

**జడ్‌పిటిసి నుంచి సిఎం వరకు..**

పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం. 1969 నవంబర్ 8 న నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు జన్మించారు. మహబూబ్‌నగర్ ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నుంచి బిఏ డిగ్రి పట్టా పొందారు. 24 వ ఏటనే కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్ రెడ్డి సోదరుని కుమార్తె గీతను వివాహం చేసుకున్నారు. వారికి నైమిష అనే కుమార్తె ఉన్నారు. 2006 లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత మిడ్జిల్ జడ్‌పిటిసిగా ఎన్నికయ్యారు. 2007లో స్వతంత్రంగా పోటి చేసి ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2009 లో టిడిపి నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 లో మరోమారు కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2017 లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. 2021 లో టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

# ట్రంప్‌పై కొనసాగనున్న దావాలు

**వాషింగ్టన్, డిసెంబర్ 3:** అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై 2021 జనవరి 6న జరిగిన దాడికి సంబంధించి తనపై దాఖలైన దావాలను కొట్టివేయాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అప్పీలును వాషింగ్టన్ డిసి ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తోసిపుచ్చింది. ఈ దావాలపై విచారణ కొనసాగాలని టాన్యా చట్కన్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ ముగ్గురు న్యాయమూర్తుల్లో ట్రంప్ గతంలో నియమించిన జడ్జి గ్రెగరీ కాట్సస్‌తో పాటు భారత సంతతికి చెందిన శ్రీనివాసన్ కూడా ఉన్నారు. దేశాధ్యక్షుడి హోదాలో తీసుకున్న నిర్ణయాలను, చేపట్టిన చర్యలను ఎవరూ సవాలు చేయకూడదని అమెరికా రాజ్యాంగానికి చేసిన ప్రథమ సవరణ నిర్దేశిస్తోంది. దాని ప్రకారం తనపై కేసులు కొట్టివేయాలని ట్రంప్ వాదిస్తున్నారు. దానికి అప్పీల్స్ కోర్టు నిరాకరించింది. కేసులపై విచారణ కొనసాగుతున్నా 2024 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయడానికి అడ్డేమీ లేదని తెలిపింది. అధ్యక్షుడి నిర్ణయాలన్నింటికీ రాజ్యాంగ రక్షణ ఉండదని స్పష్టీకరించింది. ట్రంప్ ప్రస్తుతం అధ్యక్షుడి హోదాలో కాకుండా అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న అభ్యర్థి హోదాలో ఉన్నారని న్యాయమూర్తి గుర్తుచేశారు. ట్రంప్ పూర్తిస్థాయి అప్పీల్స్ కోర్టుకు కాని, సుప్రీంకోర్టుకు కానీ వెళ్లే అవకాశముంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 76

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 76 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,179కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,437మంది కోలుకోగా 442 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,300కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలో పోలీసు ఉన్నతాధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళి అమలు చేయడంలో పోలీసులతో పాటు పౌర విభాగాల అధికారులు కచ్చితంగా వ్యవహరించాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం ఉల్లంఘనలు జరిగినా తేడా వచ్చినా ఎన్నికల కమిషన్ సంబంధిత అదికారులపై కఠిన చర్యలు తీసుకోవడం తెలిసిం దే. ఇందులో పౌర విభాగాల అధికారుల విషయం ఎలావున్నా భద్రతకు సంబంధించి 24 గంటు డ్యూటీలో వుండే పోలీసులపై వేటు పడడం అనేకసార్లు జరిగింది. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇటువంటివి జరిగాయి. ఇందులో చిన్నా చితకా అధికారుల సంగతి ఎలావున్నా పోలీసు శాఖకు బాస్‌గా వుండే డిజిపిని ఉన్న పళం గా బదిలీ చేయడం లేదా సస్పెండ్ చేయడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ ఎన్నికల సంఘం ఎన్నికల నియమావళిని అమలు చేయడంలో విఫలం అయిన ట్లు ఏమాత్రం తెలిసినా, ఉల్లంఘటనలు జరిగినట్లు తేలినా ఉపేక్షించదు. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే 2009లో ఉమ్మడి ఎపి హయాంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జ రుగుతున్న సమయంలో నాటి డిజిపి శ్యాంసుందర్ ప్రపసాద్ యాదవ్ అలియాస్ ఎస్ ఎస్‌పి యాదవ్ విధి నిర్వహణలో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారనే అభియోగాలపై ఎన్నికల సంఘం ఉన్న పళంగా విధుల నుంచి తప్పించింది. ఆయనకు ఎన్నికలు ముగిసే వరకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా ఆదేశా లు జారీ చేసింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం రేపింది. ఉమ్మడి ఎపిలో ఎన్నికల సమయంలో డిజిపి స్థాయి అధికారిపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించడం అ దే తొలిసారి. ఆ ఘటన తరువాత ఉమ్మడి ఎపితో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికలు జరిగినా ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాలేదు. కానీ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అంతా సాఫీగా సాగిపోయిన తరుణంలో ఆదివారం నాడు వెలువడిన ఫలితాలు కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌ను నింపాయి. సరిగ్గా ఈ సమయంలోనే ఫలితాలు ఇంకా పూర్తిగా అధికారికంగా వెలువడక ముందే డిజిపి అంజనీ కుమార్, పిసిసి చీఫ్ రే వంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇం టికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇదికాస్త వివాదం అవడం, దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఎవరో ఫిర్యాదు చేయడంతో ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ దీ నిపై విచారించి ఎన్నికల కోడ్ అమల్లో వున్న సమయంలో డిజిపి అంజనీ కుమార్, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని కలవడం నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ ఆయనను సస్పెండ్ చేశారు. ఉమ్మడి ఎపితో పాటు తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఎన్నికల సమయంలో డిజిపి స్థాయి అధికారిని ఎన్నికల సంఘం సస్పెండ్ చే యడం ఇదే తొలిసారి. డిజిపి అంజనీ కుమార్‌ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయనున్న కొత్త సర్కారు ప్రమాణ స్వీకారోత్సవ భద్ర తా ఏర్పాట్లను మరో ఉన్నతాధికారికి అప్పగించారు. కాగా ఎన్నికల సంఘం సస్పెండ్ చేసిన డిజిపి అంజనీ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే అధికారం కేంద్ర ఎన్నికల సం ఘానికి మాత్రమే వుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. 2009లో ఎస్ఎస్‌పి యాదవ్‌ను అ ప్పటి ఎన్నికల సంఘం కేవలం విధుల నుంచి తప్పించడంతో కొత్తగా ఏర్పాటైన వైఎస్ సర్కారు ఆయనను మళ్లి విధుల్లోకి తీసుకోవడంతో పాటు డిజిపిగా నియమించింది.

# కాంగ్రెస్ ప్రభంజనంపై బిఆర్ఎస్ తర్జనభర్జన

**హైదరాబాద్, డిసెంబర్ 3 , ప్రభాతవార్త ః** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం చోటు చేసుకోవడంపై బిఆర్ఎస్ తర్జన భర్జన చేస్తుంది. ఈసారి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేలా స్థానాలు సాధించలేకపోయింది. కేవలం 39 స్థానాలకే పరిమితమైంది. టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారిలో 80 మంది అభ్యర్థులు చిత్తుగా ఓడిపోయారు. కొందరు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందులో మంత్రులు కూడా ఉన్నారు. ఓడిపోయిన వారిలో వనపర్తి నుంచి పోటి చేసిన జి నిరంజన్ రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి పోటి చేసిన శ్రీనివాస్ గౌడ్, నిర్మల్ నుంచి బరిలో ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి, ఖమ్మం నుంచి పోటీ చేసిన పువ్వాడ అజయ్, ధర్మపురి నుంచి పోటి చేసిన కొప్పుల ఈశ్వర్, పాలకుర్తి నుంచి నిలిచిన ఎర్రబెల్లి దయాకరరావు ఉన్నారు. 2018 ఎన్నికల్లో 53 వేల ఓట్లతో గెలిచిన దయాకరరారు ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయారు. అదే విధంగా మంత్రి నిరంజన్ రెడ్డి గత ఎన్నికల్లో 51వేలతో గెలిచారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి టి మేఘారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.గతంలో 57 వేల ఓట్లతో గెలిచిన శ్రీనివాస్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. గెలిచిన మంత్రులలో కేటిఆర్, హారీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. గెలిచిన మంత్రులలో సబితాఇంద్రారెడ్డి గతంలో 9 వేల మెజారిటితో గెలువగా ఈ సారి 26 వేలకు పైగా ఓట్లతో గెలిచారు. అదే విధంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ గతంలో 30వేల మెజారిటితో గెల్వగా ఈ సారి 41 వేలకు పైగా మెజారిటీతో గెలిచారు.ఇతర మంత్రులకు మెజారిటీ బాగా తగ్గింది.



## గైక్వాడ్ నయా రికార్డ్!

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టి20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ రికార్డుసాధించాడు. ఈ సిరీస్‌లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న రుతురాజ్ గైక్వాడ్ ఐదో టి20లో ఒక రికార్డును బ్రేక్‌చేసాడు. 12 బాల్స్ ఆడి పది పరుగులుచేసిన రుతురాజ్ టి20ల్లో ద్వైపాక్షిక సిరీస్‌లో ఆస్ట్రేలియా మీద అత్యధిక పరుగులుసాధించిన తొలిప్లేయర్‌గా రికార్డు సాధించాడు. సిరీస్‌లో ఐదుమ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ గైక్వాడ్ మొత్తం 223 పరుగులుచేసాడు. కోహ్లీపేరిట ఉన్న రికార్డుకు రుతురాజ్ గైక్వాడ్ కేవలం ఎనిమిది పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టి20లకు సంబంధించయి ఒకద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులుసాధించిన ఇండియన్ బాటయటర్‌గా కోహ్లీ ఉన్నాడు. 2021లో ఇంగ్లండ్‌లోజరిగిన టి20 సిరీస్‌లో విరాట్‌కోహ్లీ 231 పరుగులుచేసాడు. ఆసీస్‌తో ఐదో టి20లో మరో 19 పరుగులుచేసుంటేరుతురాజ్ గైక్వాడ్ కోహ్లీ రికార్డును బ్రేక్‌చేసేవాడు. కానీ పదిపరుగులకే ఔట్ అయ్యాడు. ఈజాబితాలో 224 పరుగులతో కెఎల్‌రాహుల్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. చివరి టి20 మానయచ్‌లో టీమిండియా ఒకే మార్పుతో బరిలోకి దిగింది.మొదట బాటయటింగ్‌చేసిన టీమిండియా 160 పరుగులుచేసి ఆసీస్‌కు 161 టార్గెట్ విధించింది.

# వరల్డ్‌కప్ ఓటమికి పిచ్‌కూడా కారణమే

## బిసిసిఐకి వివరణ ఇచ్చుకున్న ద్రవిడ్, రోహిత్



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ బిసిసిఐకి వివరణ ఇచ్చారు. ఇందులోభాగంగా ద్రవిడ్ అహానమదాబాద్ పిచ్ తయారుచేసిన విదానం తమ విజయాలను దెబ్బతీసినట్లు తెలిపారు. ఫైనల్‌లో పరాజయంతో రోహిత్‌సేనతోపాటు కోట్లాది అభిమానుల హృదయాలు ముక్కలయ్యాయి.లీగ్‌దశలో తొమ్మిదికి తొమ్మిది గెలిచి సెమీస్‌లోనూ సత్తాచాటిన భారతజట్టు తుదిపోరులోమాత్రం అంచనాలు అందుకోలేకపోయింది. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో ఓడి టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచిపోయింది. సొంతగడ్డపై పుష్కర కాలం తర్వాత ట్రోఫీ గెలుస్తుందని ధీమాగా ఉన్న రోహిత్‌సేనకు షాకిచ్చిన ఆసీస్ ఆరోసారి విజేతగా నిలిచింది. ఈనేపథ్యంలో ఓటమిపై బిసిసిఐకి వివరణ ఇస్తూ ద్రావిడ్ పిచ్‌కూడా ఒక కారణమని తెలిపారు. బిసిసిఐ కార్యదర్శి జైషా, ఉపాధనయక్షుడు రాజీవ్‌శుక్లాత, కోశాదికారి రాజీవ్‌శేఖర్ తదితరులు పాల్గొన్న సమావేశంలో టీమిండియా వైఫల్యంపై ద్రవిడ్‌రోహిత్‌లు వివరణ ఇచ్చారు. మోడీ స్టేడియంలో తయారయిన స్లోట్రాక్ తమ అవకాశాలను దెబ్బకొట్టిందని ద్రవిడ్‌చెప్పాడు. టీమ్ మేనేజ్‌మెంగట్ ఊహించినట్లుగా పిచ్‌నుంచి సహాకారం లేదని, బంతి ఎకునకవగా టర్న్‌కాకపోవడం నష్టం తెచ్చిందన్నాడు. స్పిన్‌మాయాజాలంతో ఆసీస్‌ను తిప్పలు పెట్టాలన్న వ్యూహాలు ఫలించలేదన్నాడు. అందువల్లనే ఓటమికి కారణమని తెలిపారు.




## రిషబ్‌పంత్‌కు సిఎస్కే కెప్టెన్సీ?

**చెన్నై:** ఐపిఎల్ 2024 వేలానికి ముందు టీమిండియా మాజీ వికెట్‌కీపర్ దీప్‌దాస్‌గుప్తా సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్‌కెప్టెన్‌గా ఎవరూ అనుకోని పేరు చెప్పాడు. మహేంద్రసింగ్‌ధోని వారసుడు అయ్యే అవకాశం టీమిండియా స్టార్ కీపర్ బానయటర్ రిషబ్‌పంత్‌కు ఉందని అన్నాడు.కాదా వచ్చే ఐపిఎల్ ధోనికి చివరిసీజన్ అంటూ వార్తలు వస్తున్నాయి. 40 ఏళ్లవయసులో అనూహ్యారీతిలో చెన్నైకి ఐదోసారి ట్రోఫీ అందించిన ధోనీ రానున్న ఎడిషన్‌లో కూడా బరిలోకి దిగాడు. అయితే ఆతడు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ఉంటాడా లేదంటే గతంలోలాగా రవీంద్రజడేజాకు అప్పగించినట్లే ఈసారి కూడా వేరే వాళ్లకు పగ్గాలు ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఈ ఛాన్స్ రావచ్చన్న అంచనాలున్నాయి. అయితే దీప్‌దాస్ గుప్తా భిన్నంగా చెప్పాడు. ఐపిఎల్ 2025 నాటికి పంత్‌ను వాళ్ల జట్టులోకి తీసుకోవచ్చన్నాడు. ధోనీ పంత్‌లు అత్యంత సన్నిహిత మిత్రులు. ధోనీని పంత్ ఆరాధిస్తాడని, ఎంఎస్‌కు కూడా పంత్ అంటే ఇష్టమేనని ఇద్దరు గతంలో చాలాకాలం కలసి ఆడారని, ఇద్దరూ ఒకే ఆలోచనా విధానంతో ఉంటారన్నాడు. గెలవాలన్న ఏకైక దృక్పథంతో ఉంటారని అందుకే 2025 ఐపిఎల్‌నాటికి పంత్ సిఎస్కే కెప్టెన్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు.



## వార్నర్‌కు ఘనవీడ్కోలు ఎందుకు?

### ప్రశ్నిలు సంధించిన మిచెల్‌జాన్సన్

**న్యూఢిల్లీ:** ఆసీస్ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఘన వీడ్కోలు ఎందుకు అంటూ ఆజట్టు మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ ప్రశ్నించాడు. ఆతడేమీ హీరోకాదని ఘనవీడ్కోలుఏ పొందేందుకు అతడు అర్హుడు కాదన్నాడు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ అనంతరం సుదీర్ఘ ఫారానమట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు డేవిడ్ వార్నర్‌ప్రకటించాడు. పెర్త్‌వేదికగా తొలి టెస్ట్‌కు ఆసీస్ ఎంపికచేసిన 14 మంది జట్టులో వార్నర్‌కూడా ఉన్నాడు. ఈక్రమంలోనే వార్నర్‌నుదేనదశించి మిచెల్‌జానన్సన్ ఈ వ్యాఖ్యలుచేసాడు. బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించి ఆసీస్ పరువుతీసిన వార్నర్‌కు ఘనవీడ్కోలుఏ ఎందుకని అన్నాడబు. ఆతడికివీడ్కోలు పలికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధం అవుతోంది. టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా దారుణంగా విఫలం అవుతున్న ఆతడికిరిటైర్మెంట్ డేట్‌ననుప్రకటించే ఛాన్స్ ఎందుకు ఇచ్చారని అన్నాడు. ఆసీస్ చరిత్రలో పెదనద కుంభకోణంలోనిలిచిన ఆటగాడిని హీరోగా వీడ్కోలు చెప్పడానికి ఎందుకు సిద్ధం అవుతున్నారని జాన్సన్ ప్రశ్నలు కుమ్మరించాడు. కాగా పెర్త్ జట్టులో ప్యాట్‌కమిన్స్, సానకట్ బోఎలాండ్, అలెకన్స కానయరీ, కామెరూన్‌గ్రీన్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్,మిచెల్ మార్ష్, లాన్స్‌మోరిస్, స్టీవ్‌సినమత్, మిచెల్‌స్టార్క్, డేవిడ్ వార్నర్‌లు ఉన్నారు

## సెలక్షన్ ప్యానెల్‌నుంచి 24 గంటల్లోనే తొలగింపు

### సల్మాన్‌భట్‌పై విరుచుకుపడ్డ నెటిజన్లు

**కరాచి:** పాకిస్తాన్ క్రికెట్‌లో మార్పులు తీసుకురావాలన్న నిర్ణయాన్ని 24 గంటల్లోపే పిసిబి వెనకినకతీసుకుంది. మాజీ దిగ్గజం సల్మాన్‌భట్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్లు పాక్‌నయా చీఫ్‌సెలక్టర్ వాహబ్ రిజాయ్‌ప్రకటించిన కొన్ని గంటలకే ఉపసంహరించుకున్నాడు. బట్‌పై గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచానచయి. దీనితో ఆతనిపై కొంతకాలం నిషేధం కూడా పడింది. ఇలాంటిప్లేయర్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి ఎలా తీసుకుంటారని నెటిజన్లు నిప్పులు చెరిగారు.దీనితోబట్‌ను ప్యానెల్ నుంచి తొలగించినట్లు రియాజ్ చెప్పాడు. ఆతనిస్థానంలో ఆసద్‌షఫీఖ్‌ను తీసుకున్నట్లు వెల్లడించాడు. బట్‌ను ప్యానెల్‌లోకి తీసుకోవడం వెనుక ఎవరి ఒత్తిడి లేదని చెప్పినరియాజ్ నాపై ఏంఒత్తిడిలేదు. భారత్‌లోకూడా మహానమద్ అజారుద్దీన్, అజయ్‌జడేజా వంటివాళ్లకూడా పదవుల్లో ఉన్నాడు. అజహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగాపనిచేసాడు. జడేజా తాజాగా వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘన్‌కన్సలెనంట్‌గా ఉన్నాడని గుర్తుచేసాడు.



## మాలీగ్‌లో ఒక్కసారైనా కోహ్లీని ఆడిస్తా

### దక్షిణాఫ్రికాలీగ్ అంబాసిడర్ ఎబి డివిలియర్స్

**బెంగళూరు:** పొట్టిఫార్మాట్‌లోను, లీగ్‌ల్లోను మంచి ఫలితాలతో నిలిచే కోహ్లీ తమ లీగ్‌లలో కూడా ఆడాలని పలు దేశాలు కోరుకుంటాయి. కోహ్లీ మంచి మిత్రుడు దక్షిణాఫ్రికా లెజెండ్ ఎబిడివిలియర్స్‌కూడా ఇదేవిషయమై స్పందించాడు. తాజాగా ఆతడిని దక్షిణాఫ్రికా టి20 లీగ్ అంబాసిడర్‌గా నియమించారు. ఈ లీగ్‌లో కోహ్లీని ఆడించడంకోసం కచ్చితంగా ప్రయత్నిస్తానని చెప్పాడు. కచ్చితంగా కోహ్లీని ఆడించాలి, తన అంతర్జాతీయ కెరీర్ ఐపోగానే ఇక్కడకు ఎలాగైనా తీసుకువచ్చేందుకు కృషిచేస్తా. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఒక్కసీజన్ ఆడినా చాలు ఆఫీలింగ్ చాలా అద్భుతంగా ఉంటుందని డివిలియర్స్ అన్నాడు. వీళ్లిద్దరూ కూడా ఐపిఎల్‌లో చాలాకాలం ఆర్సీబీకి ఆడారు. ఐపిఎల్‌లో అత్యధిక భాగస్వామ్యం తెచ్చిన జోడీగా వీరిద్దరూ ఉన్నారు. 2016లో గుజరాత్ లయన్స్‌పై ఏకంగా 229 పరుగులు సాధించారు. అంతేకాకుండా డివిలియర్స్ మాట్లాడుతూ ఆర్సీబీతోనే నా మనసంతా ఉంటుందని, అక్కడ కోచింగ్ పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఆ టీమ్‌తో నేను చాలాకాలం ఆడానని, బెంగళూరు ఫానయన్స్‌తో నాకు చాలా మంచి బంధం ఉందని, ఇంతకాలం వాళ్లు అందించిన ప్రేమాభిమానాలుమరిచిపోలేనని,ఏ గ్యారంటీ ఇవ్వలేనని, ఆర్సీబీ కలర్స్‌లో మళ్లీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని డివిలియర్స్ చెప్పాడు.

# ఎఫ్‌డిల ఉపసంహారణలో నష్టాలు తెలిస్తే షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కష్టపడి సంపాదించిన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం అందరూ ఎఫ్‌డిలను మంచి ఎంపికగా చూస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో అందరినీ వేధించే ఒకే సమస్య ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే అవసరం వచ్చినప్పుడు సొమ్ము చేతిలో ఉండదని చాలా మంది భావిస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లలో




వచ్చే కొన్ని లాభాలు చాలా మందికి తెలియదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉపయోగించుకుని వ్యక్తిగత రుణాన్ని పొందవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను వేగంగా ప్రాసెస్ చేయడం వల్ల అత్యవసర సమయాల్లో చాలా బాగా ఉపయోగపడుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయడం అనేది ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. ముఖ్యంగా అనుబంధిత జరిమానాలు కాకుండా, వ్యక్తిగత రుణాలు తక్షణఎమే ఆమోదిస్తారు. ఈ తక్షణచర్య అత్యవసరమైన వైద్య ఖర్చులు లేదా ఆకస్మిక ఆర్థిక అవసరాలు వంటి అత్యవసర ఆర్థిక పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ సమయ సున్నితత్వం కీలకం. ముఖ్యంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నంచేయడం అనేది ప్రస్తుత పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది. ఇది జరిమానాలు, వడ్డీ నష్టానికి దారితీయవచ్చు. దీనికి విరుద్ధంగా వ్యక్తిగతరుణాలు నిర్దిష్ట అవసరాల కోసం తీసుకున్న నిధులను ఉపయోగించుకుంటూ వ్యక్తులు తమ పెట్టుబడులను కొనసాగించేలా చేస్తాయి. వ్యక్తిగత రుణాలకు సంబంధించిన అసురక్షిత స్వభావం వాటిని వేరుచేస్తుంది. పొదుపు భద్రతలేకుండా డిపాజిట్‌ను ఆర్థిక వనరుగా మార్చే స్థిర డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే వ్యక్తిగత రుణాలకు తాకట్టు అవసరం లేదు. వారి ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో అనుబంధించబడిన ప్రయోజనాలను ప్రమాదంలో పడకుండా ఉండాలనుకునే వ్యక్తులకు ఈఅంశం ప్రత్యేకంగా ప్రయోజనకంగా ఉంటుంది. వ్యక్తిగత రుణాలు పొందడం వల్ల విలువైన ద్రవ్య ఆస్తులు తాకట్టు పెట్టే అవకాశం ఉండదు. అలాగే అరువు తీసుకున్న నిధులను, ఆస్తులను ప్రమాదంలో పడకుండా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఫండ్‌లకు త్వరితగతిన యాక్సెస్, ఆర్థిక సౌలభ్యం అవసరమయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వ్యక్తిగత రుణం మరింత సరైన ఎంపికగా ఉంటుంది. కానీ ప్రతి వ్యక్తికి సంబంధించిన పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అత్యవసర వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. వ్యక్తిగత రుణాలకు సంబంధించిషరతులు, వడ్డీరేట్లు, అదనపు ఖర్చులను సరిపోల్చడం, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను రద్దు చేయడం ద్వారా విద్యావంతులైన ఎంపిక చేయడం సాధ్యపడుతుంది. ప్రత్యామ్నాయ ఎంపికలు వ్యక్తికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులకు సరిగ్గా సరిపోతుందని నిర్ధారించుకోవడానికి ప్రస్తుత ఆర్థికబాధ్యతలు, క్రెడిట్ యోగ్యత, దీర్ఘకాలిక ఆర్థిక ఆకాంక్షలతో సహా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యక్తిగత రుణం తీసుకోవాలా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయాలా అనే దానిపై అత్యవసర నిర్ణయాలు తీసుకునేటప్పుడు అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని ప్రభుత్వ ఇన్సూరెన్స్ దిగ్గజం పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా అనేక ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది. ఇందులో భాగంగా కొత్తగా జీవన్ ఉత్సవ్ పేరుతో మరో

## ఎల్ఐసి నుంచి 'జీవన్ ఉత్సవ్'


పథకాన్ని ప్రవేశపెట్టింది. జీవన్ ఉత్సవ్ అనేది కొత్త నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ మనీ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్. ఇది పెట్టుబడిదారులకు 10 శాతం హామీతో ఆదాయ ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీ కింద కనీస హామీ మొత్తం రూ.5 లక్షలుగా ఉంది. 5-16 యేళ్ల వరకు ప్రీమియం చెల్లించేందుకు వీలు ఉంటుంది. దీనికి కొనుగోలు చేసేందుకు కనీస వయస్సు 8యేళ్లు ఉండగా, గరిష్ట వయస్సు 65 యేళ్లని ఎల్ఐసి ప్రకటించింది. రెగ్యులర్ ఇన్‌కమ్ కింద పాలసీ 11వ యేడాది పాలసీ బేసిక్ సమ్ అస్యూర్డ్ కింద పాలసీ పూనేగా నేరుగా 10శాతం పెట్టుబడిదారులకు చెల్లించబడుతుంది. ఒకవేళ 10 యేళ్ల కాలాన్ని పెట్టుబడి కోసం ఎంచుకున్నట్లయితే పాలసీ 13వ యేటా ఈ మొత్తం చెల్లించబడుతుంది. అలాగే ఫ్లెక్సీ ఇన్‌కమ్ ప్లాన్ కింద నమోదైతే, పాలసీ ముగింపు




సమయంలో 10శాతం బేసిక్ సమ్ అస్యూర్డ్ మొత్తాన్ని పాలసీదారులు పొందుతారు. మీరు ఈ చెల్లింపులను వాయిదా వేయడానికి, సేకరించిన బ్యాలెన్స్‌పై వడ్డీని పొందేందుకు సౌలభ్యాన్ని కలిగి ఉంటారు. ఎల్ఐసి వాయిదాపడిన ప్రయోజనాలపై యేడాదికి 5.5శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. మీరు పాలసీ సంవత్సరంలో ఒకసారి వడ్డీతో సహా సేకరించిన ప్రయోజనాలలో 75శాతం వరకు ఉపసంహరించుకోవాలని రాతపూర్వక అభ్యర్థన చేయవచ్చు. మిగిలిన మొత్తం సంవత్సరానికి 5.5శాతం వడ్డీని పొందుతూనే ఉంటుంది. అలాగే మరణం విషయంలో పాలసీదారులపై ఆధారపడిన వ్యక్తులు పాలసీ డాక్యుమెంట్‌లలో పేర్కొన్న డెత్ బెనిఫిట్‌ను అందుకుంటారు. ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో ప్రతి వెయ్యి ప్రాథమిక హామీ మొత్తంపై రూ.40 చొప్పున ఎల్ఐసి గ్యారంటీ జోడింపులను క్రెడిట్ చేస్తుంది.

## రిక్రూట్‌మెంట్‌లో రూటు మార్చిన టెక్ కంపెనీలు

**ముంబై, డిసెంబరు 3:** చాలా కాలంగా దేశంలోని ఐటి రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రంగంలో వస్తున్న యువత సంఖ్యకు వాస్తవంగా ఉన్న ఉద్యోగ అవకాశాలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. పైగా కంపెనీలు నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేసి నెలలు గడుస్తోంది. దేశంలోని అనేక టెక్ కంపెనీలు ప్రస్తుతం ఆదాయాలు తగ్గడంతో ఖర్చులను తగ్గించడాన్ని టార్గెట్ చేసుకున్నాయి. ఈ క్రమంలో ఐటి రంగం పూర్తి సమయం ఉద్యోగులకు బదులుగా ఎక్కువ మంది అప్రెంటీస్‌లను నియమించుకునే దిశగా కదులుతున్నట్లు అప్రెంటిస్‌ల సంఖ్య వార్షికంగా 250 శాతానికి పైగా పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. ఐటి/ఐటిఇఎస్ పరిశ్రమల్లోని దాదాపు 79శాతం మంది యజమానులు రాబోయే నెలల్లో అప్రెంటిస్‌లను తీసుకోవడంలో పెరుగుదలను అంచనా వేస్తున్నారు. ప్రతిభావంతులైన పూల్‌ను సృష్టించడానికి, సిబ్బంది విధేయతను పెంపొందించడంలో భాగంగా అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్‌కు టెక్ కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. గత సంవత్సరకాలంలో ఈ ట్రెండ్




మెట్రో, టైర్-2 నగరాల్లో ఈ నియామకాలు గణనీయంగా పెరిగాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో సైతం ఇదే జోరు కొనసాగుతోంది. ఈ కంపెనీలు అప్రెంటిస్ పూర్తైన వారిలో 75శాతం మందిని పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చాయి. 2023లో కోయంబత్తూర్, హైదరాబాద్, పుణె వంటి నగరాలు అప్రెంటిస్ నియామకానికి మార్గం సుగమం చేశాయి. టైర్-2 నగరంగా ఉన్న కోయంబత్తూర్ అంతటా అప్రెంటిస్‌షిప్ అడాప్షన్ పెరగడం చాలా ప్రోత్సాహకరంగా ఉంది. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, అహ్మదాబాద్ వంటి ఇతర మెట్రోలు అప్రెంటీస్ నియామకంలో గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. రాష్ట్రాపరంగా, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్ చార్ట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అప్రెంటిస్‌లుగా ఉన్న 9 లక్షల మందికిపైగా యువత 23-26 యేళ్ల మధ్య వయస్కులే. వీరికి కంపెనీలు రూ.11 నుంచి రూ.75 వేల వరకు చెల్లిస్తున్నాయి.

## వాణిజ్యం

## చిల్డ్రన్ ఫండ్స్‌తో లాభాలెక్కువే!

**ముంబై, డిసెంబరు 3:** ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును భద్రపరచడం కోసం తగిన ఆర్థిక ఉత్పత్తుల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే ఆర్థికంగా ప్రత్యేకంగా వారిని లక్ష్యంగా చేసుకునే మ్యూచువల్ ఫండ్‌ల గురించి ఎవరూ పట్టించుకోరు. మ్యూచువల్ ఫండ్స్‌లోని ఓ ప్రత్యేక వర్గం పిల్లల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పరిష్కార ఆధారిత పథకాల కింద వర్గీకరించారు. చిల్డ్రన్ ఫండ్‌లు ఎక్కువగా హైబ్రిడ్ ఫండ్స్‌గా నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ ఫండ్ మేనేజర్ ఈక్విటీలో ఎక్కువ భాగాన్ని ఉంచుతారు. అలాగే ఈక్విటీ-సంబంధిత సెక్యూరిటీలు మిగిలిన రుణ పెట్టుబడులు పెడతారు. అయితే లాక్-ఇన్ పీరియడ్ మధ్యలో ఏదైనా ఆర్థిక ఒత్తిడి ఎదురైనప్పుడు ఫండ్‌ను రీడీమ్ చేయకుండా తల్లిదండ్రులను నిరుత్సాహపరుస్తుంది. మార్కెట్ అస్థిరత సంభవించినప్పుడు ఎమోషనల్ కోషెంట్ పెట్టుబడిదారులను రీడీమ్ చేయకుండా నిరోధిస్తుంది. ఈ నిధులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా వీక్షించేలా వారిని ప్రోత్సహిస్తుంది. చిల్డ్రన్ ఫండ్‌కి కనీసం ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. పిల్లవాడుపెరిగే వరకూ దీనికి కొంత సమయం వరకు పొడిగించవచ్చు. ఇది ఐదు సంవత్సరాల నుంచి ప్రారంభమయ్యే ఫ్లెక్సిబుల్ లాక్-ఇన్ పీరియడ్‌కు వెళ్లడం ద్వారా సమర్పణను అనుకూలీకరించే అవకాశాన్ని తల్లిదండ్రులకు అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి, మ్యూచువల్ ఫండ్‌ను మునుపటి తేదీలో రీడీమ్ చేయలేము. కొంతవరకు ఇది మార్కెట్‌అస్థిరత నుంచి రక్షిస్తుంది. డెట్,ఈక్విటీ రెండింటికీ నిధుల కేటాయింపు సమతుల్య మిశ్రమాన్ని అందిస్తుంది. తగ్గిననష్టాలతోపాటు అధిక రాబడి సంభావ్యతనుఅందిస్తుంది. అలాగే రిటర్న్ ప్రకారం వెళితే కేటగిరీకి చెందిన కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు ఐదేళ్ల వ్యవధిలో వార్షిక ప్రాతిపదికన 16.66శాతం వరకు వార్షికరాబడిని అందించాయి. చైల్డ్ ఫండ్‌ల పనితీరు ఒకటి మినహా, ఇతర డైవర్సిఫైడ్‌ఫండ్‌లకు అనుగుణంగా లేదు. బెంచ్‌మార్క్‌లు, విభిన్నమైన సహచరులకు సంబంధించి అవి తక్కువ పనితీరు కనబరిచాయి. పెట్టుబడిదారులు ఉద్వేగభరితంగా లేకుంటే, వారి పెట్టుబడి చర్యలతో సహనం కలిగి ఉంటే వారు ప్యూర్ ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించాలి. అక్కడ ఏదైనా ప్రతికూలత ఎదురైనప్పుడు వారెంట్ ఉంటే బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. మొత్తం రిస్క్‌లను నిర్వహించడానికి తల్లిదండ్రుల స్థాయిలో ఆస్తి కేటాయింపును గుర్తుంచుకోవాలి.

## భరోసా ఇస్తున్న 'పిఎల్ఐ'

**ముంబై, డిసెంబరు 3:** బీమా అనేది ప్రస్తుత రోజుల్లో అందరికీ తప్పనిసరైంది. భారతదేశంలో బీమా అంటే అందరికీ గుర్తొచ్చేది ఎల్ఐసి. అయితే పోస్టాఫీసు పథకాల్లో కూడా జీవితబీమాపథకాల్లో కూడా జీవిత జీమా సౌకర్యం ఉంది. ఇది పురాతన జీవిత బీమా పథకం అయినప్పటికీ చాలా మందికి దీని గురించి తెలియదు. ఈ పథకాన్ని పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ఐ) అంటారు. ఇది బ్రిటిష్ కాలంలో 1884 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. ఈ పథకం కింద ఆరు పథకాలు అమలుచేయబడతాయి. వాటిలో ఒకటి హూల్ లైఫ్ అస్సూరెన్స్-సురక్ష. ఈ పథకంలో రూ.50లక్షల వరకు హామీ ఇవ్వబడింది. 19 యేళ్ల నుంచి 55సంవత్సరం మధ్య వయస్సు గల ఎవరైనా హూల్‌లైఫ్ అస్యూరెన్స్-సురక్షా పాలసీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకం కింద పాలసీదారు బోనస్‌తో పాటు కనిష్టంగా రూ.20వేలు, గరిష్టంగా రూ.50 లక్షల హామీ మొత్తాన్ని పొందుతారు. ఒకవేళ పాలసీదారు మరణిస్తే, ఆ మొత్తం అతని వారసుడికి లేదా నామినీకి చేరుతుంది. నాలుగు సంవత్సరాల పాటు పాలసీని నిరంతరాయంగా అమలు చేసిన తర్వాత, పాలసీదారు దానిపై రుణం తీసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. మీరు ఎక్కువ కాలం పాలసీని అమలు చేయలేకపోతే 3 సంవత్సరాల తర్వాత మీరు దానిని సరెండర్ చేయవచ్చు. ఐదు సంవత్సరాల లోపు



సరెండర్ చేస్తే దానిపై బోనస్ ప్రయోజనం పొందలేరు. 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేసినప్పుడు, హామీ ఇవ్వబడిన మొత్తంపై దామాషా బోనస్ చెల్లించబడుతుంది. పిఎల్ఐ పాలసీదారునికి పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో చెల్లించిన ప్రీమాయం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపుగా పొందవచ్చు. ఈ ప్లాన్‌లో ప్రీమియం చెల్లింపు కోసం మీకు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక ఎంపిక ఇస్తారు. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఎంపికను ఎంచుకోవచ్చు. మీరు ఈ పాలసీని 59 సంవత్సరాల వయస్సు వరకు ఎండోమెంట్‌అష్యూరెన్స్‌పాలసీగా మార్చవచ్చు. అయితే మార్పిడి తేదీ చెల్లింపు చివరి తేదీ లేదా మెచ్యూరిటీ తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు ఉండకూడదు. మీరు దేశంలోని ఏ ప్రాంతానికైనా పాలసీని బదిలీ చేసుకోవచ్చు. గతంలో ప్రభుత్వ,సెమీ-ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ పాలసీ ప్రయోజనాన్ని పొందేవారు. కానీ 2017తర్వాత వైద్యులు, ఇంజినీర్లు, లాయర్లు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌లు, చార్టర్డ అకౌంటెంట్‌లు, ఆర్కిటెక్ట్‌లు, బ్యాంకర్లు, ఉద్యోగులు మొదలైన వారు కూడా అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. పిఎల్ఐ కింద అమలవుతున్న బీమా పాలసీలు. మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటే పోస్టల్ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేయవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.